




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:04 సంచిక :365 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 29 -ఆగస్టు - 2025


## వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే



8 సీఎం వెంట మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్

8 భారీ నష్టం జరగడం వల్ల రేవంత్ రెడ్డి ప్రజల్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు

8 కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి

8 వాగులు వంకలు పొంగి పొర్లడంతో వేలాది ఎకరాలలో పంట నీట మునిగింది

గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు తడిసి ముద్దయ్యాయి. జలాశయాన్ని నిండి గేట్లు ఎత్తివేస్తున్నారు. భారీ వర్షాల వల్ల పలు జిల్లాలో వరదలు రావడంతో, ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో వరద పరిస్థితిని పరిశీలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గురువారం సాయంత్రం ఏరియల్ సర్వే నిర్వహించాడు. పెద్దపల్లి, కామారెడ్డి, మెదక్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను ఏరియల్ పరిశీలించిన సీఎం. భారీ నష్టం జరగడం వల్ల రేవంత్ రెడ్డి ప్రజల్ని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. వాగులు వంకలు పొంగి పొర్లడంతో వేలాది ఎకరాలలో పంట నీట మునిగింది. దీంతోపాటు కామారెడ్డి పట్టణం జలదిగ్బంధంలోకి వెళ్లిపోయింది.

- మిగతా 2 లో

## సిరిసిల్లలో వరద బీభత్సం హెలికాప్టర్లతో ఐదుగురిని కాపాడిన ఆర్మీ



రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరదల్లో చిక్కుకున్న ఐదుగురి రక్షణ

రంగంలోకి దిగిన రెండు సైనిక హెలికాప్టర్లు

కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవతో

వేగవంతమైన సహాయక చర్యలు

రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్‌కు బండి సంజయ్ విజ్ఞప్తి

రెస్క్యూకు ముందు డ్రోన్లతో బాధితులకు

ఆహారం అందించిన అధికారులు

అత్యవసర సేవల కోసం సిరిసిల్లలోనే

రెండు హెలికాప్టర్ల మకాం

తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరద నీటిలో చిక్కుకున్న ఐదుగురిని సైనిక హెలికాప్టర్లు గురువారం రక్షించాయి. గంభీరావుపేట మండలంలోని ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద బుధవారం నుంచి వరద ఉధృతిలో చిక్కుకున్న వీరిని రక్షించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.పశువులను మేపేందుకు వెళ్లిన ఈ ఐదుగురు గ్రామస్థులు, అకస్మాత్తుగా పెరిగిన వరద ప్రవాహానికి చిక్కుకుపోయారు. - మిగతా 2 లో



## కూలిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉంది

- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఎల్లంపల్లి జలాశయంను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడితో కలిసి పరిశీలన
- అధికారులను అడిగి వరద పరిస్థితులను తెలుసుకున్న సీఎం
- గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌లతో కలిసి ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు
- శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టే మనకు ప్రాణవాయివు అని, గోదావరి జలాల విషయంలో ఇది చాలా కీలకమన్నారు సీఎం రేవంత్ రెడ్డి

గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌లతో కలిసి ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టే మనకు ప్రాణవాయివు అని, గోదావరి జలాల విషయంలో ఇది చాలా కీలకమన్నారు. చాలా వ్యూహాత్మక ప్రాంతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించారని వివరించారు. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుల మధ్య చాలా తేడా ఉందన్న రేవంత్ రెడ్డి ఇంజినీరింగ్ నిపుణులు సూచించిన చోటనే ఎల్లంపల్లిని నిర్మించారని, నిపుణులు కట్టిన ప్రాజెక్టు కనుకే దశాబ్దాల పాటు నిలబడిందన్నారు. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనలతో ముందుకు వెళ్తామని రేవంత్ రెడ్డి చెప్పారు.ఒకరు

## ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు'

- ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు
- రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు
- ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థ, రైతుల నుంచి ఉల్లి కొనుగోలుపై సీఎం చంద్రబాబు సమీక్ష
- రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని నిర్ణయం
- అమరావతిలోని సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు
- రైతుల వద్ద క్వింటాకు రూ. 1200 చొప్పున ఉల్లిని కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు
- వచ్చే 10 రోజుల్లో 5000 మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వస్తుందని అధికారులు సీఎంకు వివరించారు



ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు ఇవ్వాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సహా అన్ని వివరాలను ఫ్యామిలీ కార్డులో పొందుపరుస్తూ ఫ్యామిలీ కార్డ్ జారీ చేయాలని అన్నారు. అమరావతిలోని సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఏయే కుటుంబానికి ఏమేం అవసరాలున్నాయోననే అంశాన్ని క్షేత్ర స్థాయి నుంచి సమాచారం తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.ప్రభుత్వ సంక్షేమం అవసరమైన వారికి వెంటనే అందేలా - మిగతా 2 లో

## తక్షణమే అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయండి




హెూం మంత్రి అనిత

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఏపీలో విస్తారంగా వర్షాలు

పరిస్థితిపై హెూంమంత్రి అనిత సమీక్ష

సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్

బృందాలను సిద్ధం చేయాలని సూచన

లోతట్టు ప్రాంతాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు

ప్రమాదకరంగా ఉన్న హెూర్డింగులను, రహదారులపై కూలిన చెట్లను వెంటనే

తొలగించాలని మంత్రి ఆదేశించారు

## ప్రకాశం బ్యారేజ్‌కు మొదటి ప్రమాద హెచ్చరిక




ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా

కృష్ణా నదిలో వరద ప్రవాహం తీవ్రమవుతోం

విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్‌కు

మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలు కూడా

అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు

కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ఇళ్లను

గుర్తించామని,ఇంటికి వచ్చి సమాచారం ఇచ్చిన

వెంటనే పునరావాస కేంద్రాలకు

వెళ్లడం మంచిదని సూచించారు

## ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలకు రాహుల్ క్షమాపణలు చెప్పాల్సిందే

8 బీజేపీ డిమాండ్

8 ఓటర్ అధికార్ యాత్రలో ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి

8 రాహుల్ అసభ్యపదజాలం వాడినట్లు ఆరోపించిన బీజేపీ

8 వ్యక్తిగత కోపం, ద్వేషంతో ప్రధాని మోదీ తల్లిపై ఇలాంటి భాష వాడటం ఈ నేతల నీచమైన మనస్తత్వం, తీవ్ర నిరాశకు నిదర్శనం

8 బిహార్ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. దీనికి తమ ఓటు శక్తితో సమాధానం చెబుతారు' అని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు



బిహార్‌లో ఓటర్ అధికార్ యాత్ర సందర్భంగా ఇండియా కూటమి నేతలు చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. యాత్ర సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన తల్లిని లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పదజాలం వాడినట్లు బీజేపీ ఆరోపించింది. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తోంది.రాహుల్ గాంధీ చేపట్టిన ఈ యాత్ర అవమానం, ద్వేషం, అసభ్యత అన్ని పరిమితులను దాటిందని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దివంగత తల్లిపై అసభ్య పదజాలం వాడటం అత్యంత సిగ్గుచేటు, ఖండించదగినది. ఈ మాటలు రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్, అలాగే మొత్తం ఇండియా కూటమికి ప్రధాని మోదీపై ఉన్న ద్వేషానికి నిదర్శనం. బిహార్‌లో పాటు దేశవ్యాప్తంగా తల్లిని దేవతలతో సమానంగా భావించే ప్రతి భారతీయుడిని అవమానించడమే అవుతుంది. వ్యక్తిగత కోపం, ద్వేషంతో ప్రధాని మోదీ తల్లిపై ఇలాంటి భాష వాడటం ఈ నేతల నీచమైన మనస్తత్వం, - మిగతా 2 లో

## రేవంత్ రూపంలో ఉన్న వినాయక విగ్రహాన్ని తొలగించాలని రాజాసింగ్ డిమాండ్



హైదరాబాద్ అఘాపురాలో సీఎం

రేవంత్ రూపంలో గణేశ్ విగ్రహం

రేవంత్ రెడ్డి దేవుడు కాదన్న రాజాసింగ్

హిందూ సమాజం మనోభావాలను

దెబ్బతీస్తాయని వ్యాఖ్య

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపంలో ఏర్పాటు చేసిన ఓ గణనాథుడి విగ్రహం వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలో నెలకొల్పిన ఈ విగ్రహంపై స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది హిందూ మనోభావాలను కించపరచడమేనని ఆరోపిస్తూ, విగ్రహాన్ని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.వివరాల్లోకి వెళితే, వినాయక చవితి

- మిగతా 2 లో

## చైనా పర్యటనకు ప్రధాని మోదీ



8 జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం

8 ఏడేళ్ల తర్వాత తొలిసారిగా చైనాకు ప్రధాని నరేంద్ర మోదీ

8 గల్వాన్ లోయ ఘర్షణల అనంతరం ఇదే మొదటి పర్యటన

8 ఎస్సీఓ సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేక భేటీ

8 ఆదివారం టియాంజిన్‌లో ఇరు దేశాధినేతల ద్వైపాక్షిక చర్చలు

భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఈ కీలక భేటీ ఆదివారం జరగనుంది.జపాన్ లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని - మిగతా 2 లో

# సంపాదకీయం

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నదెవరు




దేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితిని అంచనా వేయడానికి 1978%-%80లో నాటి ప్రభుత్వం మండల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ సిఫారసులను వ్యతిరేకిస్తూ అడ్వానీ కమండల్ రథయాత్ర చేపట్టారు. ఈ యాత్ర వెనుక ఉన్నదెవరో బీసీలకు తెలియదనుకోవడం బీజేపీ భ్రమ. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన రెండు (1.విద్యా, ఉద్యోగాలలో, 2. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు) బీసీ బిల్లులకు అసెంబ్లీలో బీజేపీ మద్దతు ఇచ్చింది. కానీ పార్లమెంటులో మాత్రం మద్దతు ఇవ్వకుండా, 9వ షెడ్యూల్‌ను సవరించడానికి అవకాశం లేదంటూ ద్వంద్వ నాటకాలు ఆడుతోంది. ఇది అమిత్ షా ఆడిస్తున్న డ్రామా. నిజంగా బీసీలపై బీజేపీ సానుకూలంగా ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో 9వ షెడ్యూల్‌ను సవరించే అవకాశం ఆ పార్టీయే తీసుకోవాలి. అది కుదరనప్పుడు బీజేపీ నియమించిన గవర్నర్ చేత బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్సును తీసుకురావాలి. ఇప్పటికే ఈ అంశమై రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఒక విప్లవ జ్యోతిని రగిలించారు.బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే ఉద్దేశం బీసీ అని చెప్పుకుంటున్న ప్రధానికి, బీజేపీకి లేదు. మండల్ కమిషన్ సిఫారసుల అమలు గురించి చెబుతూ 7, ఆగస్టు 1990లో నాటి ప్రధాని వీపీ సింగ్ పార్లమెంట్‌లో ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. ఇది అగ్రకులాలకు, బీజేపీకి మింగుడుపడలేదు. ఈ వ్యతిరేకతతో మూడు నెలల్లోనే వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ పడగొట్టింది. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీలందర్నీ కాంగ్రెస్ ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేసింది. కానీ దాన్ని విచ్ఛిన్నం చేసేందుకు 'హిందూ బీసీలు, మైనార్టీ బీసీలు వేరు వేరు' అంటూ కులాన్ని, మతాన్ని బీజేపీ వేరు చేసి చూపిస్తున్నది. బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లలో మాత్రమే కులాలు, మతాలు వేరు కనిపిస్తున్నాయా? ముస్లింలు మనుషులు కారా! మరి హిందూ మతంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ వారికి, క్రిస్టియన్ మతంలో చేరిన అవే కులాలకు రిజర్వేషన్లు ఇస్తున్నప్పుడు, ముస్లింలలో ఉన్న పేదలకు రిజర్వేషన్లు ఇస్తే తప్పేంటి?రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఎన్నోసార్లు దాన్ని సవరించారు. ప్రతి ప్రభుత్వమూ ఓట్ల కోసం ఈ విధానాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంది. 50 శాతం పరిమితి దాటి 60 శాతం రిజర్వేషన్లు దేశంలో అమలవుతాయని 2019లో ఈడబ్ల్యుఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన బీజేపీ ప్రభుత్వానికి, సుప్రీంకోర్టుకు తెలియదనుకోవాలా? ఓబీసీలకు ఒక న్యాయం, అగ్రకులాలకు ఒక న్యాయం ఉంటుందా? ఇదెక్కడి ప్రజాస్వామ్య తీర్పు? ప్రధాని మోదీ మాత్రం తన కులాన్ని ఓసీ నుంచి బీసీగా మార్చుకోవచ్చు కానీ, అసలైన హిందూ ఓబీసీలకు మాత్రం విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో రిజర్వేషన్లు ఇవ్వరా?! బీసీ, ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బీజేపీ చిత్తశుద్ధితో సహకరించాలి. లేదంటే మున్ముందు ఆ పార్టీకి రాష్ట్రంలో రాజకీయ మనుగడే ప్రశ్నార్థకమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

## పరిస్థితులకనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాలి



**మొదటిపేజీ తరువాయి –** మారుతున్నాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ ఇవ్వాల్సి ఉందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తమ తీరు మార్చుకోవాల్సి ఉందని సూచించారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకు వచ్చిందని, నెక్ట్స్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని వెల్లడించారు. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని, తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు.

**కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి :** అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోందని తెలిపారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అన్నారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందని స్పష్టం చేశారు. ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వెల్లడించారు.

**పేదల కోసమే ఆలోచిస్తా :** పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలనూ చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నానని అన్నారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానని గుర్తు చేశారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పని చేయాలని తెలిపారు.

కాగా ఖరీఫ్ సీజన్‌లో రూ. 1,80,540 కోట్ల రుణ లక్ష్యానికిగానూ జూన్ నాటికి రూ. 94,666 కోట్ల మేర బ్యాంకులు రుణాలను ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ. 985 కోట్ల రుణాల్ని మంజూరు చేశాయి. ఎంఎస్ఎంఈ రంగానికి రూ. 49,831 కోట్లు, విద్యారంగానికి రూ. 252 కోట్లు, హౌసింగ్?కు రూ. 1,146 కోట్ల రుణాలు మంజూరు చేశాయి. పునరుద్పాదక ఇంధన రంగానికి రూ. 125 కోట్ల మేర రుణ మంజూరు చేశారు. స్వయం సహాయ సంఘాలకు రూ. 5,937 కోట్లు, ముద్రా రుణాల కింద రూ. 3189 కోట్లు బ్యాంకులు మంజూరు చేశాయి.

## రాజస్థాన్‌లో బయటపడ్డ 201 మిలియన్ ఏళ్లనాటి జీవి అస్థిపంజరం!

**మొదటిపేజీ తరువాయి –**
రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లాలో అరుదైన ఆవిష్కరణ వెలుగుచూసింది. 201 మిలియన్ సంవత్సరాల క్రితం జీవించిన ఒక ప్రాచీన జీవి అస్థిపంజరం బయటపడింది. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం ఇది డైనోసార్ల కంటే పురాతనమైన 'ఫైటోసార్' అనే సరీసృపానికి చెందినది. దాదాపు పూర్తి అస్థిపంజరం లభించడం, భారతదేశంలోని జురాసిక్ కాలం నాటి శిలల్లో ఈ జాతి శిలాజం దొరకడం ఇదే తొలిసారి కావడంతో ఈ ఆవిష్కరణకు ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది. ఫతేగఢ్ సబ్‌డివిజన్ పరిధిలోని మేఘా గ్రామంలో ఉన్న ఒక చెరువు సమీపంలో గ్రామస్థులకు ఈ శిలాజం కనిపించింది. వారు ఆగస్టు 21న అధికారులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సీనియర్ భూగర్భ శాస్త్రవేత్త డాక్టర్ నారాయణ్ దాస్ ఇని?యా ఆ ప్రాంతాన్ని పరిశీలించి, అది జురాసిక్ కాలం నాటి శిలాజమేనని ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం జోధ్‌పూర్‌లోని జేఎన్‌వీయూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ వి.ఎస్. పరిహార్ నేతృత్వంలోని బృందం దీనిపై లోతైన అధ్యయనం ప్రారంభించింది. ఈ శిలాజం గురించి డాక్టర్ పరిహార్ మాట్లాడుతూ, "ఇది ఫైటోసార్ జాతికి చెందినది. మొసలి ఆకారంలో ఉండే ఈ సరీసృపాలు డైనోసార్ల కన్నా ముందు, అంటే లేట్ ట్రయాసిక్, ఎర్లీ జురాసిక్ కాలంలో జీవించాయి. దీని పొడవు సుమారు 1.5 నుంచి 2 మీటర్లు ఉంటుంది" అని వివరించారు. ఈ జీవి వెన్నెముకను పరిశీలించినప్పుడు, ఆధునిక మొసళ్లతో బలమైన పోలికలు ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ప్రస్తుతం ఈ శిలాజం లభించిన ప్రదేశం చుట్టూ కంచె వేసి రక్షణ కల్పిస్తున్నారు. ఈ ఆవిష్కరణపై జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) పూర్తిస్థాయిలో తవ్వకాలు చేపట్టి, సమగ్ర అధ్యయనం చేయనుంది. "దాదాపు పూర్తి అస్థిపంజరం లభించడం చాలా కీలకమైన విషయం. ఇక్కడ మరింత లోతుగా తవ్వకాలు జరిపితే ఇతర జీవుల శిలాజాలు కూడా బయటపడే అవకాశం ఉంది" అని డాక్టర్ ఇని?యా అభిప్రాయపడ్డారు. జైసల్మేర్ ప్రాంతం ప్రాచీన జీవుల శిలాజాలకు పెట్టింది పేరు. గతంలో థాయియాత్ సమీపంలో డైనోసార్ల పాదముద్రలు, ఆకల్ గ్రామంలో 180 మిలియన్ సంవత్సరాల నాటి చెట్ల శిలాజాలు లభించాయి. వాటిని ఇప్పుడు 'వుడ్ ఫాసిల్ పార్క్'లో భద్రపరిచారు. ఈ ప్రాంతంలో దొరికిన చారిత్రక అవశేషాల కారణంగా జేఠ్వాయ్ కొండ, థాయియాత్, లాఠీ అనే మూడు ప్రదేశాలను 'డైనోసార్ల గ్రామాలు' అని పిలుస్తారు. ఒకప్పుడు ఇక్కడ జరిగిన మైనింగ్ వల్ల కొన్ని శిలాజాలు ధ్వంసమైనా, ప్రభుత్వం ప్రస్తుతం తవ్వకాలను నిలిపివేసి

## ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక ఇన్వెస్టర్లు అయోమయం అవ్వాలి

**మొదటిపేజీ తరువాయి –** రూపొందించేందుకు అన్ని రాష్ట్రాలు పోటీపడాలని కోరారు. గుజరాత్‌లో రెండో రోజు పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, స్వదేశీ మనకు లైఫ్ మంత్రమని అన్నారు. డబ్బులు ఎవరు పెట్టినా సరే పని మాత్రం భారతీయులతోనే జరగడమే స్వదేశీ మంత్రమని అన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి 500శాతానికి పెరిగిందని మోదీ అభినందించారు. ముఖ్యంగా మొబైల్ ఉత్పత్తి 2,700శాతం, రక్షణ రంగ ఉత్పత్తులు 200 శాతానికి పెరిగాయని గుర్తు చేశారు. మేకిన్ ఇండియాకు ఇదో గొప్పరోజని, ఇక్కడ తయారైన వాహనాలు వందలాది దేశాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు."భారత్‌కు అద్భుతమైన ప్రజాస్వామ్య శక్తి ఉంది. ఇంకా మనకు భౌగోళిక పరిస్థితి అదనపు ప్రయోజనం. ముఖ్యంగా భారీ సంఖ్యలో నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ భారత్ సొంతం. ఫలితంగా పరస్పరం ప్రయోజనాలు కలుగుతాయి. జపాన్?కు చెందిన సుజుకీ సంస్థ భారత్?లో తయారీ చేస్తుంది. ఇక్కడ తయారీ చేసిన కార్లను జపాన్?కు తిరిగి ఎగుమతి చేస్తున్నాం. ఇది కేవలం భారత్?-జపాన్? మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచానికి భారత్?పై ఉన్న నమ్మకాన్ని ప్రదర్శిస్తోంది. మారుతీ సుజుకీ లాంటి సంస్థలు మేకిన్? ఇండియాకు ప్రచారకర్తలు. ఇక్కడ రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలు మేడిన్? ఇండియా అని రాసి అనేక దేశాలకు ఎగుమతి అవుతాయి.""గణేశ్ ఉత్సవ్ సందర్భంగా మేక్ ఇన్ ఇండియాలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇవాళ్టి నుంచి దేశీయంగా రూపొందించిన విద్యుత్ వాహనాలు 100 దేశాలకు ఎగుమతి అవుతాయి. విద్యుత్ వాహనాల్లో బ్యాటరీ తయారీ ముఖ్యమైన అంశమని మనందరికీ తెలుసు. కొన్నేళ్ల క్రితం వరకు బ్యాటరీలను దిగుమతి చేసుకున్నాం. విద్యుత్ వాహనాల తయారీని బలోపేతం చేయడానికి భారత్‌లోని బ్యాటరీలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే 2017లో టీడీఎస్‌జీ బ్యాటరీ యూనిట్‌కు శంకుస్థాపన చేశాం. భారత్‌కు ప్రజాస్వామ్య శక్తితో పాటు జనాభా అనుకూలత ఉంది. అధిక సంఖ్యలో నైపుణ్యంతో కూడిన మానవవనరులు అందుబాటులో ఉన్నారు. భారత్‌లో పెట్టుబడి పెడితే భాగసామ్యం అయిన ప్రతిఒక్కరికీ లాభదాయకమే" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతకుముందు మారుతి సుజుకీ సంస్థకు చెందిన తొలి ఎలక్ట్రిక్ వాహనం ఈ-విటారాను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. సుజుకీ, తోషిబా, డెన్సో సంస్థలు సంయుక్తంగా నిర్మించిన లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం హన్సల్‌పూర్‌లో ఉన్న మారుతి సుజుకీ కార్ల తయారీ యూనిట్‌లో మోదీ కలియతిరిగారు. ఈ-విటారాకు సంబంధించిన విశేషాలతో పాటు ప్లాంట్‌లో ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతికతను కంపెనీ ప్రతినిధులు మోదీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్‌తో పాటు మంత్రులు పాల్గొన్నారు. దేశీయంగా రూపొందించిన ఈ-విటారాను జపాన్ సహా 100కుపైగా దేశాలకు ఎగుమతి చేస్తామని మారుతి సుజుకీ కంపెనీ తెలిపింది. ఐరోపాలో జరిగిన ప్రదర్శనలో మారుతి సుజుకీ సంస్థ తొలిసారి ఈ-విటారాను ప్రపంచానికి పరిచయం చేసింది.

## వైద్య రంగంలో కీలక ముందడుగు

**మొదటిపేజీ తరువాయి –** వైద్య రంగంలో రోగ నిర్ధారణను వేగవంతం చేసే దిశగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), మద్రాస్ పరిశోధకులు ఒక కీలక ముందడుగు వేశారు. బ్యాక్టీరియాపై యాంటీబయాటిక్స్ పనిచేస్తున్నాయో లేదో (యాంటీబయాటిక్ నిరోధకత) కేవలం 3 గంటల్లోనే గుర్తించగల ఒక వినూత్నమైన, చౌకైన పరికరాన్ని అభివృద్ధి చేశారు. ఈ ఆవిష్కరణ ద్వారా సరైన సమయంలో రోగులకు సరైన చికిత్స అందించడం సులభతరం కానుంది.ప్రస్తుతం ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో యాంటీబయాటిక్ నిరోధకత (ఏఎంఆర్) ఒకటి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సైతం దీనిని ప్రపంచంలోని టాప్ 10 ఆరోగ్య ముప్పులలో ఒకటిగా పేర్కొంది. సాధారణంగా, ఒక ఇన్ఫెక్షన్‌కు ఏ యాంటీబయాటిక్ సరైనదో తెలుసుకోవడానికి చేసే యాంటీబయాటిక్ ససెప్టబిలిటీ టెస్టింగ్ (ఏఎస్‌టీ)కి 48 నుంచి 72 గంటల సమయం పడుతుంది. ఈ జాప్యం వల్ల వైద్యులు కొన్నిసార్లు విస్తృత శ్రేణి యాంటీబయాటిక్స్‌ను వాడాల్సి వస్తుంది. ఇది ఏఎంఆర్ సమస్యను మరింత పెంచుతోంది.దీనిని అధిగమించేందుకే ఐఐటీ మద్రాస్ బృందం ఒక పరికరాన్ని రూపొందించింది. 'ఎలక్ట్రోకెమికల్ ఇంపిడెన్స్ స్పెక్ట్రోస్కోపీ' అనే సాంకేతికత ఆధారంగా ఈ పరికరం పనిచేస్తుంది. ఖరీదైన లోహాలకు బదులుగా, స్క్రీన్-ప్రింటెడ్ కార్బన్ ఎలక్ట్రోడ్‌లతో కూడిన మైక్రోఫ్లూయిడిక్ చిప్‌పై ఇది పనిచేస్తుందని ఐఐటీ మద్రాస్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎస్. పుష్పవనం తెలిపారు. ఈ విధానం వల్ల పరికరం తయారీ ఖర్చు గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రత్యేక నైపుణ్యం లేని సిబ్బంది కూడా దీనిని సులభంగా ఉపయోగించవచ్చని ఆయన వివరించారు. ఈ పరికరం వేగంగా ఫలితాలు ఇవ్వడంతో పాటు, తక్కువ ఖర్చుతో కూడుకున్నది కావడంతో చిన్న క్లినిక్‌లు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో సైతం వినియోగించడానికి అనువుగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగులకు ఇది ఎంతో మేలు చేస్తుందని, సరైన సమయంలో సరైన యాంటీబయాటిక్స్‌ను సూచించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని వారు పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలు ప్రతిష్ఠాత్మక 'నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.ప్రస్తుతం ఐఐటీఎం ఇన్‌స్టిట్యూట్ హాస్పిటల్‌తో కలిసి క్లినికల్ వాలిడేషన్ చేస్తున్నామని, ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత తమ స్టార్టప్ 'కాపాన్ అనలిటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్'

## మహీంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం

**మొదటిపేజీ తరువాయి –**
మహీంద్ర యూనివర్సిటీలో దాడులు నిర్వహించి విద్యార్థులు మహ్మద్ అషార్ జావీద్ ఖాన్, నేవీల్ టాంగ్ బ్రామ్‌తో పాటు జీడిమెట్లకి చెందిన అంబటి గణేశ్, శివకుమార్‌లను ఈగల్ టీమ్ అరెస్టు చేసింది. నిందితుల ఫోన్లు పరిశీలించగా దాదాపు 50 మంది డ్రగ్స్ కొనుగోలుదారుల సమాచారం లభించిందని పోలీసులు చెప్పారు. యూనివర్సిటీ హాస్టల్ పరిసరాల్లో సేకరించిన సమాచారం మేరకు ఇద్దరు విద్యార్థులు డ్రగ్స్ అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు.ఏటీఎం ద్వారా పేమెంట్ : ఇటీవల పోలీసులు ఓ డ్రగ్ రాకెట్‌ను పట్టుకున్నారు. రాజేశ్ ఎంటర్ ప్రైజెస్ నుంచి మల్నాడు యజమాని సూర్యకు డ్రగ్స్ పార్సిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ డ్రగ్స్ కేసులో డెలివరీ బాయ్స్‌ను ఈగల్ టీమ్ విచారించింది. దినేశ్ పేరుతో మరో రెండు డ్రగ్ పార్శిళ్లను పోలీసులు గుర్తించారు. వర్సిటీలో ఉండే దినేశ్‌కు రెండుసార్లు పార్శిళ్లు వచ్చినట్లు గుర్తించగా, నైజీరియా వాసి నిక్‌కు భాస్కర్ అనే వ్యక్తి డబ్బులు పంపినట్లు గుర్తించారు. ఆ డబ్బును ఏటీఎం డిపాజిట్ మెషీన్ ద్వారా నిక్‌కు విద్యార్థులు పంపిస్తున్నారు. లావాదేవీలను పరిశీలించి వర్సిటీలో సుమారు 50 మంది డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించారు.

**మల్నాడు రెస్టారెంట్ అడ్డాగా దందా :**
ఇప్పటికే కొంపల్లిలోని మల్నాడు డ్రగ్స్ కేసులో ఇద్దరిని అరెస్టు చేయగా, ఏ4 హర్షతో పాటు మరొక నిందితుడిని ఈగల్ టీమ్ అరెస్టు చేసింది. ప్రధాన నిందితుడు సూర్యతో కలిసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు అతడిని గుర్తించారు. ఇటీవలే డ్రగ్స్ విక్రయిస్తూ మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పట్టుబడ్డాడు. నగరంలోని పలు పబ్బుల్లో డ్రగ్స్ పార్టీలను హర్ష, సూర్య నిర్వహిస్తూ వస్తున్నారు. మలుగులోని ఫాంహౌస్‌లోనూ తరచూ డ్రగ్స్ పార్టీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పుడు మరో నలుగురిని అరెస్టు చేశారు.డ్రగ్స్ కేసుల్లో పోలీసుల పుత్రులు! : కొంపల్లిలోని మల్నాడు డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ దర్యాప్తు కొనసాగుతోంది. ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ వేణుగోపాల్ కుమారుడు రాహుల్ తేజ వ్యవహారంపై అధికారులు ఆరా తీస్తున్నారు. రాహుల్ తేజకి మల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసులో అరెస్టు అయిన సూర్యతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు ఉన్నాయి. నిజామాబాద్‌లో గతేడాది నమోదైన డ్రగ్స్ కేసులో కీలక సూత్రధారిగా ఉన్న రాహుల్ తేజ్ పరారీలో ఉన్నాడు. రాహుల్?, సూర్య, హర్ష కలిసి డ్రగ్స్ బిజినెస్ చేస్తున్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇప్పటికే అరెస్టయిన మోహన్ సైబరాబాద్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ

## ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి –** తెలిపారు. అంతేకాక, ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లు వంటివి వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు.మరోవైపు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో వర్షపాతం పెరుగుతుండటంతో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో ఆయన ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జలవనరుల శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులతో కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. వర్షాల దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

## అత్యాచారం కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు



**మొదటిపేజీ తరువాయి –** నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దళిత మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 50 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. జిల్లాలోని తిప్పర్తికి చెందిన మహమ్మద్ ఖయ్యూంపై నమోదైన ఫోక్సో కేసు విచారణ పూర్తి కాగా, జడ్జి రోజా రమణి నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో మహమ్మద్ ఖయ్యూంపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగాయి. అత్యాచార కేసులో 20 ఏళ్లు, పోక్సో కేసులో 20 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీ కేసులో పదేళ్లు, సెక్షన్ 506 కేసులో మరో ఏడాది శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించారు. బాలికలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు కఠిన శిక్షలు అవసరమని, ఈ తీర్పు సమాజానికి హెచ్చరికగా నిలవాలని జడ్జి రోజా రమణి ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## పోలీస్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ కీలక ఆదేశాలు

**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి రేవంత్ విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడలా వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినా యకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని శుభవార్త చెప్పారు.

### ఈ నెల 30 నుంచి

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు!

**మొదటిపేజీ తరువాయి –** ఉపసభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై చర్చ :** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను త్వరలో తెలంగాణ శాసన సభలో ప్రవేశపెడతామని ఆగస్టు 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆరోజు కేబినెట్ భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, అసెంబ్లీలో చర్చించిన తరువాతే రిపోర్టుపై తుది నిర్ణయం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాసన సభలో చర్చ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలని నిర్ణయిస్తామన్న సీఎం జస్టిస్ ఘోష్ కమిషన్ సూచనల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో చర్చల సారాంశం ప్రకారం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్న ఆయన జస్టిస్ ఘోష్? కమిషన్? నివేదికలోని సలహాలు, సూచనలను ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని కుండబద్దలు కొట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను శాసన సభలో పెట్టి చర్చించిన తరువాత చర్యలు మొదలుపెడతారా లేదంటే చర్యలు ప్రారంభించి దానికి సంబంధించి అసెంబ్లీలో చర్చిస్తారా అని ఆగస్టు 22న హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణలో ఇదే కీలకమని, దీనిపై ఈ స్పష్టత లేకుండా తామేమీ చెప్ప జాలమని స్పష్టం చేసింది.

**యూరియా కొరతపై చర్చ :** రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై అధికార, ప్రతిపక్ష నాయకులు వాదోపవాదనలో చేసుకుంటున్నారు. యూరియా కోసం రైతులు పడే కష్టాల గురించి అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉంది. ఇటీవల కురిసిన జోరు వర్షాలకు సాగుపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అంతకుముందే నాటేసుకున్న రైతులు ఎరువు కోసం దుకాణాల వద్ద ఎదురుచూస్తున్నారు. అరకొరగా వస్తున్న యూరియా పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

**వర్షాలపై చర్చ :**
రాష్ట్రంలో కురిసిన, కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు సైతం నష్టాల పాలయ్యారు. వర్షాకాలంలో ప్రభుత్వం చేపట్టాల్సిన సహాయక చర్యలపై చర్చించే అవకాశం ఉంది.

**మాగంటి గోపీనాథ్‌కు సంతాపం :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూన్ 8న మృతి చెందారు. గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, ఆ రోజు ఉదయం 5.45 గంటలకు తుది శ్వాస విడిచారు. ఈ మేరకు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# భారీ వర్షాలపై ఎంపీ అర్వింద్ ఆరా

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించండి

కలెక్టర్ సీపీలకు ఫోన్ లో మాట్లాడిన ఎంపి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి ఆరా తీశారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్,సీపీ లతో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. సిరికొండ, ధర్పల్లి, ఇందల్ వాయి మండలాల్లో వర్ష ప్రభావం తీవ్రంగా ఉన్నదని, చాలా గ్రామాలు నీట మునిగిపోయిన విషయాలను ఆయన కలెక్టర్, సీపీ దృష్టికి తీసుకెళ్లారు. వినాయక చవితి పండుగ సెలవు దినమైనప్పటికీ, అధికారులు బాధ్యతతో పనిచేశారని, రానున్న రెండు రోజులు జిల్లాకు రెడ్ అలెర్ట్ ఉన్నందున ఇదే స్ఫూర్తితో బాధ్యతలు నిర్వహించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద బాధితులను సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించి, కనీస సౌకర్యాలు అందించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే అధికారులు ఆస్తి,పంట నష్టం పై నివేదిక అందజేసి, నష్టపరిహారంపై ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని కోరారు. నష్టపరిహారంపై తాను కూడా ముఖ్యమంత్రి కి లేఖ రాస్తానని, విపత్తు నిర్వహణపై హోం శాఖకి సైతం నివేదిస్తానన్నారు. మరోవైపు ప్రజలకు కూడా ఎంపీ అర్వింద్ కీలక సూచనలు చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ప్రయాణాలు చేయకుండా అధికారులకు సహకరించాలన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు 39 గేట్లు ఎత్తినందున పరివాహక ప్రాంత ప్రజలు, పశువుల కాపరులు గోదావరి పరిసర ప్రాంతాలకి వెళ్లకుండా ఉండాలని కోరారు. వినాయక చవితి దృష్ట్యా, మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# భారీ వర్షాలతో రోడ్లపై ఏరులై పారిన వరదనీరు....కోతకు గురైన రహదారులు...



**అక్షరవిజేత మామడ:** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో మండలంలోని కిషన్ రావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని శాంతినగర్ తండాలోని రహదారి కోతకు గురికావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి వెళ్లాలంటే నీలాయిపేట నుంచి తిరిగి రావాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. కొరిటికల్ లింగంపల్లి గ్రామాల వరద నీరు రోడ్డు పై ఉధృతంగా ప్రవహిస్తుడం తో ఇరుగ్రామల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.భారీ వర్షం మూలాన పొన్కల్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతం. తాండ్ర గ్రామంలో వరద నీటి ప్రవాహానికి పలు పంటలు దెబ్బతిన్నాయి. ఆయా గ్రామాల్లోని వాగులు, చెరువులు వరద నీటికి నిండిపోవడంతో కళకళలాడుతున్నాయి. ఇలాగే భారీ వర్షాలు కురిస్తే చెరువులు తెగిపోయే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున అటువైపు ఎవరు వెళ్లవద్దని హెచ్చరించారు. అధికారులు స్పందించి కోతకు గురైన రోడ్డును మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఓటర్ లిస్ట్ సరి చూసుకోండి

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి నియోజకవర్గం లో నూతనంగా రూపొందించి గ్రామపంచాయతీలలో నేడు ప్రదర్శించిన ఓటర్ లిస్టులో ఏవైనా పొరపాట్లు ఉంటే చూసి వెంటనే సరి చేసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారులిబి పేరులో ఏమైనా పొరపాటున ఇంటి పేరులోఏమైనా పొరపాటున ఆధార్ కార్డులో ఏదైనా పొరపాటు ఉన్న.ఇంటి అడ్రస్ లో ఏదైనా పొరపాటు ఉన్నా స్థానికంగా ఉండే "బూత్ లెవెల్ అధికారి (BLO)" సంప్రదించి సరి చేసుకోగలరు.అలాగే ఓటు హక్కు కలిగి ఉండి ఓటర్ లిస్టులో పేరు కనబడకపోయినా గ్రామము పేరు తప్పు పడిన.ఒక ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యుల పేర్లు వేరే వేరే వార్డులలో నమోదైన సవరించుకోవడానికిలిబి గ్రామ పంచాయతీ కార్యదర్శులు సంప్రదించగలరు.కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునేవారులిబి మీ సేవలో అప్లై చేసుకొని సంబంధిత మండల ఎమ్మార్వో కు ఇవ్వగలరు.మండలాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఈ ఓటర్ లిస్ట్ పై దృష్టి సారించి తప్పు ఒప్పులను వెంటనే సవరించుకోగలరులిబి

# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** పలు ఆరోగ్య సమస్యలతో హైదరాబాదులోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పలువురిని గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు తన వ్యక్తిగత వాహన చోదకుడు సంపత్ రెడ్డి తల్లి నీ గత కొంతకాలంగా మెదడుకు సంబంధించిన సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటుంది ఇందుకు సంబంధించి హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారుబాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు వెల్టూరు కృష్ణారెడ్డి పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి తన కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే గురువారం బాధితుల్ని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వర్గాలకు ఎమ్మెల్యే సూచించారుకార్యక్రమంలో వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి , మణిగిల్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారులిబి

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇల్లు

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

మూలమాడ గ్రామంలో 15 ఇండ్ల మంజూరు,15 ఇండ్లకు ప్రొస్టింగ్స్ అందజేత

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిన్నారం యాదయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇల్లు వస్తుందని మూలమడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిన్నారం యాదయ్య అన్నారు. గురువారం మూలామడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిన్నారం యాదయ్య మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూలామడ గ్రామానికి 15 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 15 మందికి ప్రొసిడింగ్స్ అందజేశామని అన్నారు. గ్రామంలో 6ఇండ్ల బేస్మెంట్ లెవెల్ వచ్చాయని,3 ఇల్లుకు లెంటల్ లెవెల్ వచ్చిందని వారికి బేస్పేట్ లెవెల్ వచ్చిందని అన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు జిన్నారం యాదయ్య,బంటారం రాజేందర్ రెడ్డి,ముష్టి శ్రీనివాస్ యాదవ్,ఆలం పల్లి భారతమ్మ,వడ్ల రాములమ్మ సహకారంతో గ్రామంలో జోరుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని ఆయన అన్నారు.

# మొదటి రోజు ఘనంగా పూజలు




**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వినాయకుని ప్రతిష్టించారు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు యువకులు వివిధ రకాల గణపతి మంటపాలను ఆకర్షణ గా డెకరేషన్ చేశారు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు సమర్పించారు అనంతరం ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో యువకులు భక్తులందరూ పాల్గొన్నారు

# అంజనీ పుత్ర ఆధ్వర్యంలో ఘనంగా అన్న దాన కార్యక్రమం...

అన్నదాతా సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వచనాలు



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** మంచిర్యాల లో వినాయక నవ రాత్రోత్సవాల్లో మొదటి రోజు న అన్న దానం 2000 వేల మందికి పైగా ఘనంగా నిర్వహించారు. ప్రజలు అన్నదాతా సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్న దానం గొప్పదని. సామాజిక కార్యక్రమాలలో అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అంజనీ పుత్ర అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. దాదాపు వినాయక ప్రతిమ ప్రతిష్ఠించిన ప్రతిచోటా అన్నదానం తప్పనిసరయింది. జనాభా సంఖ్యకు అనుగుణంగా భారీగానే అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లుసూరినేనీ కిషన్, కాసర్ల సదాందం, డైరెక్టర్ లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**విందు భోజనాలు...**

నోరూరించే హల్వా, జిలేబీ, ఒకవైపు.. చింతపండుతో చేసిన పులిహోర మరోవైపు. ఔరా అనిపించేలా వంకాయ మసాలా ఇంకో స్పెషల్. ఇక వెజ్ బిర్యానీ, పాలకూర పప్పు, మిక్స్డ్ వెజిటేబుల్ కర్రీ, సాంబార్, పెరుగు, టమాట, దోసకాయ చట్నీలు, పాపడాలు.. ఇదీ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాల్లో కనిపిస్తున్న మెనూ. వంటల విషయంలో అంజనీ పుత్ర సంస్థ ఎక్కడా తగ్గడంలేదు. అందుకు తగ్గట్టు భారీగా ఏర్పాట్లు చేసారు. చిన్న చిన్న గల్లీల్లో 1500 నుంచి 2000 మందికి భోజనాలు వడ్డించేందుకు ఏర్పాట్లు చేసారు... భక్తులకు కడుపునిండా వడ్డించేందుకు ఘనంగా ఏర్పాటు చేసి వడ్డించారు.. జిల్లా వ్యాప్తంగా అంజనీ పుత్ర గణపతి మండపం గురించి ప్రత్యేకంగా చర్చించుకునేలా వసతులు కల్పిస్తున్నాయి.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నదానం

గ్రామ ప్రజలకు స్వామివారి కటాక్షం ఎప్పుడూ ఉండాలి

బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు నామాల సారయ్య గౌడ్

గణేష్ ని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

విగ్రహ దాత మర్రిపెద్ది తిరుపతి రెడ్డి



**అక్షర విజేత జనగామ ప్రతినిధి :** జనగామ జిల్లా పెద్దపాడు గ్రామంలో బస్టాండ్ కూడలి వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి శ్రీ తేజ సీడ్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ కె శ్రీనివాసరెడ్డి మరియు వెంకటేశ్వర ఫర్టిలైజర్ జనగామ మార్కెటింగ్ డైరెక్టర్ మరిపెద్ది సరిత తిరుపతిరెడ్డి, సంయుక్తంగా విగ్రహాన్ని అందచేయడం జరిగింది, కార్యక్రమంలో భాగంగా విగ్రహ దాత సరిత తిరుపతి రెడ్డి కుమార్తె అక్షయ జన్మదినం పురస్కరించుకొని సరిత తిరుపతి రెడ్డి, నామాల మంజుల సారయ్య, గౌడ్ గురువారం రోజున గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు మోకు లక్ష్మీ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో అన్నదాత తిరుపతి రెడ్డి, సారయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వామివారి వారి ఆశీస్సులతో పాడి పంటలు పండి రైతులు సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మచ్చ సిద్దులు, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్, యాదవ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సరికొండ సురేందర్ రెడ్డి, తరిగొప్పుల మాజీ సర్పంచ్ సునీత సుధాకర్ రెడ్డి నామాల రాములు నామాల యాదగిరి, నామాల అశోక్,నామాల రవి అలియాస్ రాజు, పెద్ద పహాడ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మరియు గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో 3, 4వ వార్డులలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ప్రజల సమస్యపై ఇబ్రహీంపట్నం 3, 4 వార్డు లలో సిపిఎం పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశ మాట్లాడుతు 4వ వార్డులో కొంద్రు ఇబ్రహీం ఇంటి నుండి కొంద్రు బిక్షపతి ఇంటి వరకు సిసి రోడ్డు, డ్రైనేజీ వేయాలి, నాగిళ్ల అంజమ్మ ఇంటి నుండి కొంద్రు సంతోష్ ఇంటి వరకు సిసి రోడ్డు వేయాలి, 3వ వార్డులో సాలే నరసింహా ఇంటి నుండి నాల్కె భారతమ్మ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలి, బండి నరసింహారావు ఇంటి దగ్గర 10 సంవత్సరాలుగా డ్రైనేజీ లీకై అయ్యి రోడ్డు మీద మురికి కాలువల పారుతూ ప్రజలకు ఇబ్బంద కలిగి చేసేలా మురికివాసన ఏర్పడుతుంది. ఈ సమస్యలతో ప్రజలకు అనేక రోగాలు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి బండి నర్సింగరావు ఇంటి నుండి అనుమండ్ల యాదగిరి ఇంటి వరకు డ్రైనేజీ పైప్ లైన్ పెద్దగా నిర్మాణం చేయాలి, అంబేద్కర్ కాలనీ 3వార్డులో ఫంక్షన్ హల్ పూర్తిగా నిర్మాణం ఆగిపోవడం జరిగింది. వెంటనే ఆ యొక్క నిర్మాణాన్ని తగిన నిధులుని కేటాయించి పూర్తిచేయాలని, 4వ వార్డ్ బాబు జగ్జీవన్ రావ్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం నిలిపి వేశారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిటీ సభ్యులు యెలామోని స్వప్న, సిపిఎం నాయకులు మల్లెల దశరథ, డొంకి నరసింహ, మల్లెల నరసింహ, కొంద్రు సుధాకర్, రెడ్డి మల్ల యాదయ్య, బొడ్డు బిక్షపతి శాస్త్రి యాదయ్య బొడ్డు మహేష్ చింతపట్ల ప్రమోద్,దాసు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ స్కాండల్‌పై ఏబీవీపీ ఆందోళనలు వీసీ అరెస్ట్ డిమాండ్



**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ బహదూర్ పల్లి మహీంద్రా యూనివర్సిటీ లో యాధ్ఛేచ్ఛగా డ్రగ్స్ అమ్మకాల పై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆందోళన కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ దుండిగల్ బహదూర్ పల్లి లో మహీంద్రా యూనివర్సిటీ లాంటి ప్రతిష్టాత్మక యూనివర్సిటీలో 47 గ్రాముల ఓజి కుష్ గంజాయి దొరకడం సిగ్గుచేటుగా భావిస్తున్నాం. పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా పేరుకు పెద్ద పెద్ద యూనివర్సిటీలే తప్పితే వాటిలో విద్యార్థులపై ఎలాంటి నిఘా లేకుండా యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరును చూస్తే అర్థమవుతుంది పెద్దపెద్ద యూనివర్సిటీలు కేవలం ఫీజుల వసులుధందాకే పరిమితం అవుతున్నాయని. క్యాంపస్ బయట నుంచి వచ్చి రాష్ట్ర ప్రభుత్వ యొక్క డ్రగ్ క్యాచింగ్ అథారిటీ అయినటువంటి ఈగల్ టీం గుర్తించే వరకు మహీంద్రా యూనివర్సిటీ యాజమాన్యానికి,సెక్యూరిటీ సిబ్బందికి సోయిలేకపోవడం ఆలోచించాల్సిన విషయం అని అన్నారు. యూనివర్సిటీలో చదువుతున్నటువంటి మనీపూర్ కి చెందిన సోహెల్ అనే విద్యార్థి ఇక్కడ డ్రగ్ పెడ్లర్ గా మారి ఢిల్లీ నుంచి గంజాయిని కొరియర్ రూపంలో దిగుమతి చేసుకుంటు ఇక్కడి విద్యార్థులకు విక్రయిస్తున్నాడు.ఇది కేవలం విద్యార్థుల వారకే పరిమితం అయిందా లేక యాజమాన్యాలు కూడా పాల్పంచుకుంటున్నాయా తెలియట్లేదు కావున వెనువెంటనే యూనివర్సిటీ విసి డాక్టర్ యాజుల మేడూరి తో సహా ఫ్యాకల్టీ టీచింగ్ నాన్ టీచింగ్ అందరికీ రక్త పరీక్షలు నిర్వహించి యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని యూనివర్సిటీని సీజ్ చేసే యూనివర్సిటీ సెక్యూరిటీ సిబ్బంది పై కూడా చర్యలు తీసుకోవాలి అలాగే యూనివర్సిటీ సెక్యూరిటీ హెడ్ నీ కూడా అదుపులోకి తీసుకొని విచారించాలి ఎందుకంటే వారి హస్తం లేనిదే డ్రగ్స్ లోపలికి ఎలా వెళ్లాయని ప్రశ్నించారు. అదే విధంగా ఈ ఘటనలో హస్తం ఉన్న ప్రతి ఒక్కరిని వారు ఎవ్వరైనా సరే వెనువెంటనే అదుపులోకి తీసుకొని క్షుప్తంగా విచారించి ఈ వ్యవహారం వెనకున్న డొంకణంతా కూడా బైటకి తీసి బాధ్యులపై కటిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వినర్ మృతుంజయ, శ్రీనాథ్,భారత్,వివేక్,పార్థు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రవల్లిలో పురోగమిస్తున్న ఇండ్ల నిర్మాణాలు

13 ఇండ్లు మంజూరు, 13 మందికి ప్రొసీడింగ్ ఆర్డర్లు వచ్చినవి

11 మంది లబ్దిదారులు ముగ్గు వేసుకున్నారు, 9 మంది బేస్మిట్ నిర్మాణాలు పూర్తి

ఆరుగురు బేస్మిట్ నిర్మాణాలు పూర్తి, ఇందులో ఒకరికి బిల్లు కూడా వచ్చింది

పంచాయతీ కార్యదర్శి భూతరాజు క్రిష్ణయ్య, పులుమద్ది పెంటయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎర్రవల్లి పంచాయతీ కార్యదర్శి భూతరాజు కృష్ణయ్య ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులుమద్ది పెంటయ్య అన్నారు. ప్రతి లబ్ధిదారుడు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలో గల ఎర్రవల్లి గ్రామ కార్యదర్శి భూతరాజు కృష్ణయ్య, పులుమద్ది పెంటయ్య అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. ఎర్రవల్లి గ్రామానికి 13 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు 13 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్లు కూడా వచ్చాయని తెలిపారు ప్రొసిడింగ్ ఆర్డర్లు వచ్చిన వారిలో 11 మంది లబ్ధిదారులు ముగ్గు వేసుకున్నారు అని తెలిపారు 9 మంది బేస్మెంట్ నిర్మాణాలు పూర్తి చేసిన వారిలో ఆరుగురు లబ్ధిదారులు ప్లింత్ భీముల నిర్మాణం కూడా పూర్తి చేశారని తెలిపారు. ఏర్పుల ఐశ్వర్య రాజు ప్లింత్ బీములు నిర్మాణం పూర్తి చేసి బిల్లు కూడా తీసుకున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కమిటీ సభ్యులు పట్లోళ్ల సత్యనారాయణరెడ్డి, పులుమద్ది పెంటయ్య, ఎరుకలి రాములు, కొంపల్లి భారతమ్మ, సయ్యద్ రబ్బాని. ఐల గంగోత్రి సురేష్ ప్లింత్ భీముల నిర్మాణం పూర్తి చేసుకున్నారని తెలిపారు. త్వరలో ఎన్నికల కోడ్ రానున్నదని అందరూ లబ్ధిదారులు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని వారు సూచించారు.

# మా ఊరి సంత భవనం ధ్వంసం చేయడం సరి కాదు

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి








**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరైన విధానం కాదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వారసంత దగ్గర గత ప్రభుత్వం నిర్మించిన మా ఊరు సంత భవనం పబ్లిక్ టాయిలెట్స్ సుమారు 25 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టినారు. నేడు ఎలాంటి అనుమతులు లేకుండా గుత్తేదార్ జెసిబి సహాయంతో వాటిని ధ్వంసం చేయగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని జెసిబి ఆపివేయడం జరిగింది . ఎలాంటిఅనుమతులు లేకుండా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన గుత్తేదారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే గత ప్రభుత్వ గుర్తులను చెరిపేసే దురుద్దేశంతో వీటిని ధ్వంసం చేయడం సరైన విధానం కాదని, స్థానిక మండల వాసిగా అభివృద్ధికి మా పూర్తి సహకారం ఉంటుందని కానీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కట్ల ప్రశాంతి శంకరయ్య, పల్లెబోయిన సదయ్య, మాజీ ఎంపిటిసి మంద అశోక్ రెడ్డి, నాయకులు ఎల్లబోయిన భద్రయ్య, మామిండ్ల సాంబయ్య, ఇమ్రాన్, సింహాచలం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి







అనుదీప్ దురిశెట్టి.

వరద, వర్షం ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు.

అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెం. 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు.

రామకృష్ణాపురం చెరువు వరద ప్రవాహాన్ని దంసలాపురం ప్రధాన రహదారి వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అక్షర విజేత ఖమ్మం:-** భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చింతకాని మండలం రామకృష్ణాపురం చెరువు అలుగు పారి, ఉధృతితో ప్రవహిస్తున్న ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారి లోని ధంసలాపురం వద్ద గురువారం వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మట్లాడుతూ అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అధికారులు పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ పని చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో వర్షం, వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్థానికంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు అలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు.వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, కార్పోరేటర్ మేడరపు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలనేపథ్యంలోప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**అక్షరవిజేత, ఏర్గట్ల:** భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలోమండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ మల్లయ్య, ఎస్సై పడాల రాజేశ్వర్, ఎంపీవో శివచరణ్ అన్నారు.రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలఅధికారులు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ తడపాకల్ గోదావరి నది ప్రవాహన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాబోవు రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కు వరద నీరు ఎక్కువగా వస్తున్నందున మొత్తం గేట్లు ఎత్తివేయడం జరిగిందని, దీనితో గోదావరినది ఉధృతంగా ప్రవహిస్తున్నదని అన్నారు. మండలంలోని తడ్ పాకల్ గుమ్మిర్యాల్, దోంచంద గ్రామాలు గోదావరి నది ఒడ్డున ఉన్నాయని, ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుండి వస్తున్న వరద నీరు వల్ల గోదావరి నది నిండు కుండలా ప్రవహిస్తుతుండడం, దీనికి తోడు పెద్దవాగు కూడా ప్రవహించి గోదావరి నదిలో కలుస్తున్నదని, గోదావరి వరద ప్రవాహం ఇంకా ఎక్కువగాఉన్నదని గోదావరినది, పెద్దవాగు శివారులోని గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అన్నారు.ప్రజలు, పశువుల కాపర్లు, గొర్ల కాపర్లు,మత్స్యకారులు ఎవరు కూడా గోదావరి నదిలోకి వెళ్ళకూడదని, ఒకవేళ ప్రజలు వెళ్లినట్టు అయితే ప్రాణాలకు ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. అంతేకాకుండా మండలంలోని ప్రజలు ,చుట్టుపక్కల మండలాల ప్రజలు శుక్రవారం గోదావరి నది ప్రవాహం వద్దకు మొక్కులు తీర్చుకొనుటకు వచ్చే వారు రావొద్దని భక్తులకు విజ్ఞప్తి చేసారు. ఇంకో రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున గ్రామాలలో ప్రజలు పాత మట్టిగోడల ఇండ్లలో నివాసం ఉండొద్దని అన్నారు. గోదావరి అవతల ఉన్న పొలాలకు చెందిన రైతులు కూడా వారి పొలాల వద్దకు వెళ్లకూడదు అని అన్నారు. మండలంలోని ప్రజలు వ్యవసాయ పొలాల కాడికి వెళ్లేటప్పుడు కరెంటు తీగలు తెగిపడి ఉంటాయని జాగ్రత్తగా గమనించుకుంటూ వెళ్లలని సూచించారు. కరెంటు స్తంభాలు తడిసి ఉంటాయి కావున ప్రజలు కాని చిన్న పిల్లలు ఎవరు కూడా కరెంటు స్తంభాలు ముట్టుకోవద్దని అన్నారు.వర్షాల వలన ఎవరికైనా ఏదైనా ఇబ్బంది కలిగిన వెంటనే ఎమ్మార్వో మల్లయ్య, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పడాల రాజేశ్వర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవోశివ చరణ్, మండల రెవెన్యూ అధికారి సదానంద్, రవి,గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు తెలపాలని అన్నారు.

# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం

బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ స్థూపం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నివాళులు.

నున్నా నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, సి.వై.పుల్లయ్య





**అక్షర విజేత ఖమ్మం:** బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. 2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరులకు వారి 25వ, వర్ధంతి సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన రామకృష్ణ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సి.వై.పుల్లయ్య మాట్లాడుతూ, ఆనాడు చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టి.తో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు. 25 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. మోడీ ఆర్డినెన్స్ తెచ్చి స్మార్ట్ మీటర్లు దేశంలో, రాష్ట్రంలో ఏర్పాటుచేసి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూర్చాలని చూస్తున్నారని, దానిని ప్రజలంతా తిప్పికొడుతూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్, జిల్లా నాయకులు జానీమియా, శింగు నర్సింహారావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటి సభ్యులు నందిపాటి మనోహర్, బండారు రమేష్, ఎం.ఎ.జబ్బార్, ఎస్.కె.వి.ఎ.మీరా, దొంగల తిరుపతిరావు, ఎస్.నవీన్‌రెడ్డి, పిన్నింటి రమ్య, కార్పొరేటర్లు యర్రా గోపి, బి.జి.క్లెమెంట్, సిపిఎం 1టౌన్, 2టౌన్, 3 టౌన్ కార్యదర్శులు ఎస్.కె.నాగుల్‌మీరా, బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు పోటు కళావతి, మేకల శ్రీనివాస్, సిహెచ్.సీతామహాలక్ష్మి, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, వజినేపల్లి శ్రీనివాస్, సత్తెనపల్లి శ్రీనివాస్, చిన్న, సత్తెనపల్లి రాము, సిపిఐ (ఎం.ఎల్.) మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆవుల అశోక్, రామయ్య, ర%ఖు%క్ష్నీ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచనల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి






కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సీ.పీ సాయి చైతన్య తో కలిసి వరద ఉద్ధృతిపై సమీక్ష

ముంపు ప్రాంతాలలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రానున్న 48 గంటల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఉదయం నుండి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో నెలకొని ఉన్న పరిస్థితులను సమీక్షించారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాల వల్ల ఎక్కడెక్కడ చెరువులు, కుంటలు, వాగులు తెగిపోయాయి, ముంపునకు గురైన నివాస ప్రాంతాలు, దెబ్బతిన్న రోడ్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, కొట్టుకుపోయిన ట్రాన్స్ఫార్మర్లు తదితర వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, క్షేత్రస్థాయి అధికారులకు తక్షణ సహాయక చర్యలపై దిశా నిర్దేశం చేశారు. వరద ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్న గ్రామాలు, తండాల ప్రజలను హుటాహుటిన పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరద ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నందున అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలను కూడా మైకుల ద్వారా అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన గ్రామాలలో తక్షణమే విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. రానున్న 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు అన్ని నివాస ప్రాంతాలలో టాంటాం, మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాల వద్దకు ప్రజలు ఎవరూ వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చేపల వేట, ఈత కోసం చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలోకి దిగకుండా కట్టడి చేయాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు, పికెటింగ్ లను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా జేసీబీలు, ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్లను, ఎంపీడీఓలు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు వరద పరిస్థితిపై సమాచారం తెలియజేస్తూ అప్రమత్తం చేయాలన్నారు. తెగిన విద్యుత్ వైర్ ల సమీపంలోకి ప్రజలు వెళ్ళకుండా చూడాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని తక్షణమే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిని కలిసిన జమాతే ఇస్లామీ హింద్ బృందం



అక్షర విజేత ఖమ్మం:- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ముజాహిద్ ను జమాతే ఇస్లామీ హింద్ బృందం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలన్నీ అట్టడుగున ఉన్న పేదలందరికీ అందేటట్లు చూడాలని కోరారు. అంతేగాక మైనారిటీ గురుకుల విద్యాలయాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి 100% అడ్మిషన్స్ పూర్తి అయ్యేటట్లు చూడా లన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయటంలో జమాతే ఇస్లామీ హింద్ పూర్తి సహకారం అందిస్తుందన్నారు ఈ బృందంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా , ఉపాధ్యక్షులు అబ్దుల్ సమీ మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ఐట రీజినల్ సెక్రెటరీ మొహమ్మద్ ముజీబ్ మరియు ఏజాస్ పాల్గొన్నారు..

# దుండిగల్ తండా రహదారి గుంతల మాయం

రోడ్డు సమస్యతో ఇబ్బందులు మా తండాకు రోడ్డు వేయాలని ప్రజల విజ్ఞప్తి







**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ తండా ప్రధాన రహదారి ప్రజలకు ముప్పుగా మారింది. నిరంతరం రాద్దిగా ఉండే రోడ్డు కాజిపల్లి ఇండస్ట్రీకి వెళ్లే రహదారి ఎక్కడ చూసినా గుంతలు, పగుళ్లు, వర్షం పడితే నీళ్లతో నిండిపోతూ ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నా, సంబంధిత అధికారులు ఇండస్ట్రీ యాజమాన్యలు మాత్రం పట్టించుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది.తండాకు వెళ్లే ప్రధాన రహదారి పాడైపోవడంతో ప్రతిరోజూ వర్షాలు పడితే బురద మయంగా మారి ప్రజలు రాకపోకలు సాగించడం కష్టంగా మారింది.ముఖ్యంగా ఇండస్ట్రీ కి వెళ్లే బస్సులు వల్లే గుంతలు పడ్డాయి అని ఆరోపిస్తున్నారు స్కూల్‌కి వెళ్లే చిన్నారులు, రోగులు, వృద్ధులు రోడ్డు లేకా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విద్యార్థులు, ఉద్యోగులు, ఈ మార్గంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ఈ రహదారి ప్రాణాపాయంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు సవారీదారులు పడిపోతూ గాయపడిన ఘటనలు ఇప్పటికే చోటుచేసుకున్నాయి.”ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదు.ఇప్పటికే వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది” అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తండా ప్రజలు పలుమార్లు దుండిగల్ మున్సిపల్ అధికారులను కలిసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.“మాకు కూడా పక్కా రోడ్డు హక్కే, ప్రభుత్వమే ముందుకొచ్చి రోడ్డు వేయాలి” అని డిమాండ్ చేశారు.ప్రజలు తక్షణమే రహదారి పనులు ప్రారంభించి మా తండాకు రోడ్డు వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# 15 రోజులుగా జలదిగ్బంధంలోనే ఏడుపాయల ఆలయం

భారీ వరద నీటితో పొంగి పొర్లుతున్న వనదుర్గా ప్రాజెక్ట్







**అక్షరవిజేత, పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి ఆలయం గత 15 రోజులుగా జలదిగ్బంధంలోనే ఉంది. ఈనెల ఆగస్టు 14న ఎం బాగా రెడ్డి సింగూర్ ప్రాజెక్ట్ నుండి నీటిని భారీగా వదలడంతో వనదుర్గాదేవి ఆలయం చుట్టూ నీరు చేరి జగదిగ్బంధంలో చిక్కుకుంది. భారీ వరద నీటితో వనదుర్గ ఘనపూర్ ప్రాజెక్ట్ ఉధృతితో పొంగిపొర్లుతుంది. దీంతో వనదుర్గాదేవి ప్రధాన ఆలయాన్ని మూసి వేశారు. గత 15 రోజులుగా ఆలయం ముందు నుండి గంగమ్మ ఉరకలేస్తూ ఉధృతితో ప్రవహిస్తుంది. ఆలయ రాజగోపురంలోనే వనదుర్గాదేవి అమ్మవారు పూజలు అందుకుంటుంది. ఆలయ అధికారులు అర్చకులచే భక్తులకు రాజగోపురంలోనే వనదుర్గాదేవి అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. మంజీర ఉధృతి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పోలీసులు, రెవిన్యూ, దేవాదాయ ధర్మాదాయ, శాఖల అధికారులు పరిశీలిస్తున్నారు.

# మహావిష్ణువు అవతారాలతో వినాయకుని ఆశీర్వదించే అపురూప రూపం

శేరిగూడ శ్రీ మణికంఠ యూత్ అసోసియేషన్ నెలకొల్పిన గణపతి మండపం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** గణేష్ నవరాత్రి ఉత్సవాలు అక్షింతలతో శ్రీమహావిష్ణు ఆశీర్వదించే గణనాథుడు రూపాన్ని ప్రదర్శించిన దృశ్యం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడలో 15వ వార్డులో శ్రీ మణికంఠ యూత్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో శ్రీమహావిష్ణు దశావతారలతో అద్భుతంగా వినాయకుని మండపం అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కాకి జ్ఞానేశ్వర్ గౌడ్, బతోజు శ్రీకాంత్ చారి, కాసోజు ప్రశాంత్ చారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ ను కమ్మేసిన ఎస్పీఎం విషవాయువులు





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిది :** కాగజ్ నగర్ పట్టణంలో గురువారం వేకువజామున సిర్పూర్ పేపర్ మిల్లు నుండి వెలువడిన విషవాయువులు పొగరూపంలో పట్టణాన్ని కమ్మేశాయి. దీనితో ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, అనారోగ్యాలకు గురవుతున్నారు. ఎస్పీఎం యాజమాన్యం పట్టణ ప్రజల ప్రాణాలతో ఆటలాడుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణ అధికారులు, ఎస్పీఎం యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** గ్రామ పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని గ్రామ పంచాయతీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ గ్రామ పంచాయతీ ఎదుట ఆయన మాట్లాడారు. రేపు అసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. కావున జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. తాసిల్దార్








**అక్షర విజేత ఎర్రుపాలెం:** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా బారి నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో వాతావరణ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎర్రుపాలెం తాసిల్దార్ మన్నే ఉషా శారద ఎస్సై ఎం రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించడంతో ఆయ జిల్లా అధికారులు,యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.అందులో భాగంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు తక్కెలపాడు మధ్యలో ఉప్పు వాగు పొంగిపొర్లుతున్న దృష్ట్యా అ దిశగా ప్రజలు ప్రయాణించవద్దని ఆ గ్రామ కార్యదర్శులు రోడ్డుకి అడ్డంగా ట్రాక్టర్లు పెట్టడం జరిగిందని ఆమె తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ వ్యవసాయ పనుల మీద గాని ,చేపలు వేటకు గాని,పశువులు,గొర్రెలను మేత కొరకు విడవద్దని ఆయన హెచ్చరించారు. పురాతన ఇళ్లల్లో నివసించేవారు తక్షణ చర్యల్లో భాగంగా ఆయా ఇండ్ల నుంచి ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. వరద ముప్పువాటిల్లె పరివాహక ప్రాంత గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని మీడియా ద్వారా తెలిపారు. ఎడతెరిపి లేని వానల కారణంగా అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయి కాబట్టి కాచి చల్లార్చిన నీళ్లు తాగాలని సూచించారు.ఈ రెండు రోజులు ఎవరు కూడా బయటకు రావద్దని ఇరువురు అధికారులు సంయుక్తంగా మండల ప్రజలకి విజ్ఞప్తి చేశారు

## రైతులకు తప్పని యూరియా తిప్పలు

ఉప్పరిగూడ సహకార సంఘం వద్ద రైతుల తోపులాట.

సరిపడా యూరియా లేకపోవడంతో నిరాశ చెందిన రైతులు.

ఎరువుల గోదాంను రీజనల్ విజిలెన్స్ అధికారులు తనిఖీ.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న ఎరువుల గోదాంను రీజనల్ విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీ చేశారు. ఉదయం సొసైటీ వద్దకు యూరియా లోడ్ రావడంతో రైతులు గంటల తరబడి లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ పనులు ముమ్మరమైన నేపథ్యంలో రైతులు సొసైటీ వద్దకు వచ్చారు. ముందుగా ఒక ఆధార్ కార్డుపై రైతులకు 3 బస్తాల యూరియా ఇవ్వగా, ఆ తర్వాత స్టాక్ తక్కువగా ఉండడంతో మిగతా రైతులకు 2 బస్తాలు, ఆ తర్వాత మిగిలిన రైతులకు స్టాక్ అయిపోయిందని చెప్పడంతో చేసేదేమీ లేక రైతులు వెనక్కి తిరిగి వెళ్లిపోయారు. ఆధార్ కార్డ్ తెచ్చిన వారిలో ఎవరికి పడితేవారికి ఇవ్వడం వల్ల దళారులు సైతం తీసుకెళ్లి బయట 300 నుండి 400 వరకు అమ్ముకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాబట్టి ఆధార్ కార్డుతో పాటు భూమి పాస్ బుక్ తప్పనిసరి చేయాలని, లేదంటే అసలైన రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతులకు సరిపడే యూరియాను అందుబాటులో ఉంచి, రైతులకు అందజేయాలని కోరారు. ఈ తనిఖీల్లో ఏడీ సుజాత, మండల వ్యవసాయ అధికారి విద్యాధరి, రైతులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్, సీపీ









సహాయక చర్యల పర్యవేక్షణ

యుద్ధ ప్రాతిపదికన సదుపాయాల పునరుద్ధరణ

అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధితులకు భరోసా

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం సందర్శించారు. వరద నీటి ఉద్ధృతి వల్ల ముత్యాల చెరువు తెగిపోవడంతో ధర్పల్లి మండలం వాడి గ్రామంతో పాటు నడిమి తండా, బీరప్ప తండాలు ముంపునకు గురయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే సహాయక చర్యలకు ఆదేశించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీతో కలిసి వాడి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో వరద తాకిడికి గురైన ప్రాంతాలలో ఎమ్మెల్యేతో కలిసి పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించారు. నీట మునిగిన పంట పొలాలు, తెగిపోయిన రోడ్లు, కూలిన విద్యుత్ స్తంభాలను పరిశీలించి వరద ఉద్ధృతి తీవ్రతను అంచనా వేశారు. ఇళ్లలోకి వచ్చి చేరిన వరద జలాలతో వాటిల్లిన నష్టం గురించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత కుటుంబాలకు ఆశ్రయం కల్పించిన ఒన్నాజిపేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ముంపు బాధితులకు కల్పించిన సదుపాయాలను పరిశీలించారు. ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే, కలెక్టర్ భరోసా కల్పించారు. వారం రోజులకు సరిపడా ఆహార పదార్థాలు, రక్షిత మంచి నీరు అందుబాటులో ఉంచామని అన్నారు. కాగా, విద్యుత్, తాగునీటి వసతి వంటి సదుపాయాల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున మళ్లీ వరద వచ్చినా సమర్ధవంతంగా ఎదుర్కొనేలా, ప్రజలకు సహాయక చర్యలు అందించేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని ఎస్.డీ.ఆర్.ఎఫ్. బృందాలకు, పోలీసులకు సూచించారు. కాగా, వాడి గ్రామాన్ని సందర్శించడానికి ముందు, రామడుగు, లోలం గ్రామాల వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద నీటిని కలెక్టర్, సీపీ లు పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఈ మార్గాల మీదుగా రాకపోకలను నిలిపి వేయించారు. వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

# ప్రకృతి విపత్తుకు లొంగని విద్యుత్ యోధుడు

## ఏడిఈ మోహన్ బాబు





**అక్షర విజేత మెదక్ :** మెదక్ జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న విపరీత వర్షాలు విద్యుత్ సరఫరా వ్యవస్థను పూర్తిగా దెబ్బతిశాయి పట్టడానికి కీలకమైన 33/11,కేవి ప్రధాన సబ్ స్టేషన్ పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో పట్టణంలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది అనూహ్య పరిస్థితి కారణంగా అత్యవసర సేవలు ప్రభుత్వ కార్యాలయలు నీటి సరఫరా కేంద్రాలు, వైద్య సదుపాయాలు అన్ని తీవ్ర సమస్యలను ఎదుర్కొన్నాయి ఈ పరిస్థితిని సభ్యసించిన జిల్లా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని నిర్ణయించారు ఏడిఈ మోహన్ బాబు సమన్వయంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సమీపంలోని మరో సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా మార్గాన్ని అమలు చేయడానికి కృషి చేశారు సాంకేతిక సమస్యలు కురుస్తున్న వర్షం సబ్ స్టేషన్ లోకి పెరుగుతున్న నీటిమట్టం వంటి అడ్డంకులు ఉన్నప్పటికీ ముందు ప్రతిపాదికన పనులు చేపట్టి తక్షణ చర్యలు తీసుకున్నారు విద్యుత్ శాఖ సిబ్బందిని సమన్వయం చేస్తూ ప్రతి దశలో పరిస్థితిని పరివేక్షించారు ఏడీఈ మోహన్ బాబు అత్యవసరంగా అవసరమైన పరికరాలు తరలింపజేశారు సాంకేతిక సిబ్బందికి సమయనుసారంగా సూచనలు ఇస్తూ సబ్ స్టేషన్ కు సంబంధించి అన్ని కేబుల్ మార్గాలను పరిశీలించి ప్రమాద రహితంగా విద్యుత్ సరఫరా ప్రారంభించే చర్యలను చేపట్టారు ఈ క్రమంలో అవసరమైన రక్షణ చర్యలు పాటిస్తూ సురక్షితంగా సరఫరా మార్గాలను పునర్దించడం సాధించారు అదే సమయంలో నీటిలో మరిగిన ప్రధాన సబ్ స్టేషన్ పునర్దించేందుకు కూడా చర్యలు ప్రారంభించారు నీరు తగిన వెంటనే పరికరాలు సాంకేతి పరీక్షలు నిర్వహించి మరమ్మత్తులు చేపట్టాలని ప్రత్యేక బృందాన్ని నియమించారు ఈ కార్యక్రమంలో ఎడిఈ మోహన్ బాబు తీసుకున్న సమయానుకుల నిర్ణయాలు విపత్కార వాతావరణంలోను చూపిన సమన్వయ నైపుణ్యం మరియు సాంకేతిక పరిజ్ఞానం కారణంగా మెదక్ పట్టణంలో విద్యుత్ సరఫరా పునర్దించబడింది విపత్తు సమయములో అవసరమైన సిబ్బంది వాహనాలు పరికరాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవడం అన్ని విభాగాల సహకారంతో సమయానికి పనులు పూర్తి చేయడం ఆయన కృషికి నిదర్శనం

## రోడ్డుపై టిఫిన్ సెంటర్-రాకపోకలు ఇబ్బందులు

ఫుట్ పాత్ నే తన సోంత వ్యాపారం కోసం వాడుకుంటున్నా

పట్టించుకోని ఆయా శాఖల అధికారులు

చర్యలు తీసుకోవాలంటున్న స్థానిక ప్రజలు





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్, సర్కిల్ పరిధి శివరాంపల్లి పిల్లర్ నంబర్ 274 సర్వీస్ రోడ్డుపై ఓ వ్యాపారి టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేసాడు. దింతో అక్కడకు వచ్చే వినియోగదారులు రోడ్డుకు అడ్డంగా తమ వాహనాలు నిలుపుతున్నారు. నిత్యం వేలాది వాహనాలు విద్యార్థులు ఈ దారిగుండానే రాకపోకలు సాగిస్తూ ఉంటారు.ఉదయం వేలల్లో విద్యార్థులను పాఠశాలలకు తీసుకువెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు.ఫుట్ పాత్ నే తన సోంత వ్యాపారం కోసం వాడుకుంటున్నా ఆయా శాఖల అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదని పలువురు ప్రజలు అంటున్నారు.గతంలో మైలార్దేవపల్లి దుర్గానగర్ నుండి ఉడంగడ్డ వరకు తూతూ మంత్రంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న డబ్బాలను తొలగించిన జీహెచ్ఎంసీ అధికారులు, శివరాంపల్లి వద్ద ఫుట్ పాత్ లను ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. ఆకర్ష్ రోప్ ను అటకేక్కించారా.? అని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా శివరాంపల్లి వద్ద ఫుట్పాత్లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న వాటిని తొలగించి రాకపోకలు సజావుగా సాగించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**అక్షర విజేత కృష్ణ :** నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని మండలాల విద్యాధికారులు మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది అని ఇందులో భాగంగా అధికారులకు ఈ విద్యా సంవత్సరంలో భాగంగా పదవ తరగతిలో 100%ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టాలని సూచించింది గత సంవత్సరం పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించుటలో అమలుపరచిన ప్రణాళికను కృష్ణ మండల విద్యాధికారి నిజాముద్దీన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను చేసి వివరించడం జరిగింది. కృష్ణా మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలియజేయడం జరిగింది అని అదేవిధంగా కృష్ణ మండలంలోని కున్సీ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని చూసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులను అభినందించి, జిల్లాలో అన్ని పాఠశాలలో ఈ విధంగానే ఆదర్శంగా తీసుకుని అమలు చేయాలని సూచించడం జరిగింది అని వారు తెలిపారు

## వన మహోత్సవం లో భాగంగా ఎల్లమ్మ చెరువు కట్టపై ఈత మొక్కలు నాటిన గౌడ కులస్తులు



**అక్షర విజేత: హుస్నాబాద్ :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన గౌడ సంఘం నాయకులతో కలిసి ఈత మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్.ఐ రూప రెడ్డి , హుస్నాబాద్ గీత పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్ , డైరెక్టర్ పెరమండ్ల నర్సాగౌడ్, మాజీ ఎల్లమ్మ గుడి చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ గౌడ సంఘం అధ్యక్షులు పూదరి రవీందర్ గౌడ్ ,డైరెక్టర్లు పూదరి చంద్రమౌళి గౌడ్ , పచ్చిమట్ల అంజయ్య గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,గౌడ సంఘం నాయకులు కాంగ్రెస్ నాయకులు పూదరి శ్రీనివాస్ గౌడ్, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, బండి కుమార్ గౌడ్, బైరి రవి గౌడ్ , గౌడ సంఘం నాయకులు ఎక్సైజ్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి లాప్‌టాప్ పంపిణీ



**అక్షర విజేత ఖమ్మం:** సామాజిక సేవలో భాగంగా చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినికి గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బిటెక్ రెండో సంవత్సరం చదువుతున్న కుమారి ఉప్పు వాసంతి కి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేసి, వారి చదువును ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. చేతన ఫౌండేషన్ ఈ దిశలో చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ప్రతినిధులు దొడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ నిర్వహించిన బిజెపి నాయకులు





**అక్షర విజేత,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని భూలక్ష్మి వద్ద బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిచి దారి వెంట ఉన్నపిచ్చిమొక్కలనుతొలగించడం జరిగింది.అలాగే నిన్నకురిసిన భారీ వర్షానికి గణపురం మండల కేంద్రంలోని గుడివాడ ప్రాంతాల్లో చాలా ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరుకోవడం జరిగింది. ఇది కేవలం ఊర కాలువనుశుభ్రంచేయకుండా చెత్తాచెదారం పిచ్చి మొక్కలు పేరుకోవడం వల్ల వచ్చిన వరద కాలువలు శుభ్రంగా లే పోవడంతో చెత్త పేరుకుపోయి వరద నీరు ఇళ్లలోకి చేరడం జరిగింది. అది తెలుసుకున్న బిజెపి పార్టీ బృందం ఆ ప్రాంతాన్ని సందర్శించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో ఫోన్లో మాట్లాడి సమస్యను మళ్ళీ పునరావృతం కాకుండా త్వరితగతిన పరిష్కరించాలని కోరడం జరిగింది .లేనిపక్షంలో నిరసన కార్యక్రమం చేస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చెలుమల్ల ప్రవీణ్ కుమార్, బిజెపి మండల ఉపాధ్యక్షులు మధాసు మొగిలి, డాకురి కృష్ణ రెడ్డి,బిజెపి జిల్లా నాయకులు,దుగ్గుషెట్టి.పూర్ణ చందర్ , మండల మహిళా నాయకురాలు బొల్లం అరుణ,బిజెపి మండల నాయకులు మంథల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో భారీ వర్షాలు పడుతున్న ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది

## బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి.

**అక్షర విజేత గజ్వేల్ :** రాష్ట్రంలో భారీ వర్షాలు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందిఅని గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డిఅన్నారు.గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో భారీ వర్షాలు పడుతున్న ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది భారీ వర్షాలకు రైతులకు నష్టం జరుగుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.వర్షాల కారణంగా పంట నష్టం వాటిల్లిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి. భారీ వర్షాలు కురిసి చెరువులు , కుంటలు మత్తడి దుంకి, చెరువులకు గండ్లు పడుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు.వర్షాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూనందున బి అర్ ఎస్ పార్టీ రంగం లో దిగడం జరుగుతుంది. కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వ సమర్థ విధానాల వలన రైతులకు సకాలంలో అందకపోవడం వలన , యూరియా వేయకపోవడం వలన,భారీ వర్షాల వలన చెరువులకు గండ్లు పడటం వలన వరి పంటలు మరియు పత్తి , మొక్కజొన్న పంట నష్టం వేల ఎకరాలలో జరిగింది. వెంటనే ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 25వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్ సి. రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, వైస్ఎంపీపీల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, బి ఆర్ సీనియర్ నాయకులు ఖాజా విరాసత్ అలీరాష్ట్ర యూత్ వింగ్ నాయకుడు జుబేర్ భాష, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, పంగ మల్లేశం, వర్గల్ ఎంపీపీ లతా రమేష్ గౌడ్, కొండపాక మండల పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, జిల్లా యువజన అధ్యక్షుడు దేవ గనిక నాగరాజు, కౌన్సిలర్లు మరికంటి కనకయ్య, బొగ్గుల చందు, మామిడి శ్రీధర్, సీనియర్ నాయకులు నర్సింగరావు అహ్మద్ తదితరులున్నారు.



# ప్రజల సమస్యలను పట్టించుకోని రూరల్ ఎం పి ఓ విద్యుత్ శాఖ అధికారులు

## ప్రాణాలు పోతున్న నిర్లక్ష్యాన్ని వహిస్తున్న కరెంటు అధికారులు

## పదుల సంఖ్యలో ప్రజావాణిలో దరఖాస్తు పెట్టిన పట్టించుకోని విద్యుత్ అధికారులు

## రూరల్ మండలంలో ఇప్పటికీ నలుగురు ప్రాణాలు బలికొన్న విద్యుత్ వైర్లు మంత్రి ఆదేశాల్ని తుంగలో తొక్కిన కరెంటు అధికారులు.

## అసలే వర్షాకాలం ఆపై ఇంటి నిండా నీళ్లు మమ్మల్ని పట్టించుకోండి మీకు దండం పెడతా ప్రజల ఆవేదనలు

## కరెంటు స్తంభాలకు పేరుకుపోయిన చెత్తను తొలగించమని, నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని ప్రజలు.

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రజావాణి లో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మీరు పదేపదే పేపర్ లనూ , వార్తలలో అధికారులకు సూచనలు ఇస్తున్నారు కానీ ఖమ్మం రూరల్ మండలం ఎమ్మార్వో ఆఫీసులో వచ్చిన సమస్యలను ఎమ్మార్వో పదేపదే ఆదేశాలు జారీ చేసిన విద్యుత్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు వివరాల్లోకెళ్తే పోలిశెట్టి గూడెం గ్రామపచాయతీలో గ్రామస్థాయి నాయకుడు మాజీ సర్పంచ్ ప్రభుత్వం భూమిని కబ్జా చేసిండు అని గ్రామంలోని ఇల్లు ,ఇళ్ల స్థలాలకు పంచాయితీ రోడ్స్ కి రైతుబంధు పొందుతున్నాడని ఫిర్యాదు చేయగా వాటిని ప్రభుత్వ స్థలంగా నిరూపించగా ప్రభుత్వం స్వాధీన పరుచుకొని, అతని పేరు మీద ఉన్న సర్వే నెంబరు రద్దు పరచడం జరిగింది,అది మనసులో పెట్టుకొని తన ఇంటి ముందు నుండి వేసిన సిసి రోడ్డు పక్కన స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా విద్యుత్ స్తంభాలు వెళ్ళనియకుండా తన అనుచరులతో అడ్డుకుంటున్నాడు. ఈ విషయంపై సెక్రటరీకి ఫిర్యాదు చేయగా తను మాజీ సర్పంచ్ కాబట్టి ఆలోచించాల్సి వస్తుంది. సెక్రటరీ పట్టించుకోవట్లేదని, అని స్పెషల్ ఆఫీసర్ ఎంపీ ఓ కి ఫిర్యాదు చేయగా చూస్తాను చేస్తానని కాలయాపన చేస్తున్నారు, విద్యుత్ డిపార్ట్మెంట్ వారు గ్రామపంచాయతీ ఆఫీసర్సలు సహకరిస్తే అడ్డుకునే వ్యక్తులపై చర్యలు తీసుకుంటే ఈ విద్యుత్ లైన్ వేస్తామని వారు చెప్తున్నారు. ఇ డిపార్ట్మెంట్ మీద ఆ డిపార్ట్మెంట్ ఆ డిపార్ట్మెంట్ చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని, ప్రజావాణిలో దరఖాస్తుగా ఎమ్మార్వో గారి ఆదేశాలు జారీ చేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు,సామాన్య ల పరిస్థితి మీరే అర్థం చేసుకోవాలి, జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే పనులవతాయా అని, బెదిరింపులకు పాల్పడుతూ, ప్రజావాణి పై నమ్మకం పోయేలా వ్యాఖ్యానిస్తున్నారు. మండల స్థాయి అధికారులు చెప్పిన పట్టించుకోవట్లేదు కావున జిల్లా అధికారల వద్దకు సమస్యను తీసుకురావడం జరిగింది .కావున మాయందు దయ ఉంచి సంబంధించిన డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ మా సమస్యకు పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.



# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నాం







## పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉంది..ప్రజలు ఆందోళన చెందవద్దు

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడించారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని భరోసా కల్పించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి తలెత్తినా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేశామని అన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది అందరూ తమతమ కార్య స్థానాల్లోనే అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, అవసరమైన చోట ప్రజలకు సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో చెరువులు, వాగులు తెగిపోయి రోడ్లు దెబ్బతిన్నాయని కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా సిరికొండ, ధర్పల్లి, భీంగల్, ఇందల్వాయి మండలాల్లోని కొండాపూర్, తూంపల్లి, గడ్కోల్, ముషీర్ నగర్, హొన్నాజీపేట్, వాడి, నడిమితండా, బెజ్జోరా, సిర్నాపల్లి గ్రామాలు వరద తాకిడికి గురయ్యాయని అన్నారు. పై ప్రాంతాలలో మూడు చెరువులు తెగిపోగా, సుమారు 12,413 ఎకరాలలో ఇసుక మేటలు వేయడం, నీట మునగడం వల్ల పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. వరద నీటి ప్రవాహం తగ్గిన మీదట పూర్తి స్థాయిలో నష్టాన్ని అంచనా వేస్తామన్నారు. 13 చోట్ల పంచాయతీరాజ్ రోడ్లు దెబ్బతిన్నాయని, 29 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లకు నష్టం జరిగిందని అన్నారు. వర్షానికి ఒక నివాస గృహం పూర్తిగా కూలిపోయిందని, మరో ఆరు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. 60 కరెంటు స్తంభాలు, మరో 60 కండక్టర్లు పడిపోయాయని, కొన్ని చోట్ల వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లు నీట మునిగాయని కలెక్టర్ వెల్లడించారు. వరద ప్రవాహం వల్ల ఎనిమిది గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోగా, తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ధర్పల్లి మండలం వాడి గ్రామంలో ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాన్ని పంపడంతో పాటు, రూరల్ శాసన సభ్యులు భూపతి రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి తాను స్వయంగా గ్రామాన్ని సందర్శించి ముంపు పరిస్థితిని పర్యవేక్షించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం చందూర్, ధర్పల్లి, డిచ్పల్లి, నిజామాబాద్ రూరల్, జక్రాన్పల్లి మండలాల్లో 7 పునరావాస కేంద్రాలను నెలకొల్పి, అవసరమైన ఆహార పదార్థాలు, తాగునీరు, ఇతర సదుపాయాలు కల్పించామని, 164 కుటుంబాలకు చెందిన 358 మంది ఈ శిబిరాలలో ఆశ్రయం పొందుతున్నారని అన్నారు. జిల్లలో ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించలేదని, వరద నీటిలో చిక్కుకుపోయిన 17 మందిని సురక్షితంగా కాపాడడం జరిగిందని తెలిపారు. కప్పలవాగు ఉధృతంగా ప్రవహించడంతో భీంగల్ ఎక్సైజ్ కార్యాలయంలో చిక్కుకున్న ఇద్దరిని అగ్నిమాపక శాఖ బృందం రెస్క్యూ చేసిందని అన్నారు. బెజ్జోర వద్ద ఆటోలో వెళ్తున్న ఆరుగురిని జేసీబీ సహాయంతో కాపాడడం జరిగిందని, ఇందల్వాయి మండల దోన్కల్ లో ఫాంహౌస్ లో చిక్కుకుపోయిన వ్యక్తిని, ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద 8 మందిని కాపాడడం జరిగిందని వివరించారు. కామారెడ్డి %-% రామాయంపేట మధ్య హైదరాబాద్ కు వెళ్ళే మార్గంలో వరద నీటి ప్రవాహం వల్ల వాహనాలు ముందుకు వెళ్ళే పరిస్థితి లేక ట్రాఫిక్ స్తంభించిపోవడాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడ్, ముప్కాల్, బాల్కొండ ప్రాంతాల వద్ద జాతీయ రహదారిపై వాహనాలు నిలిపి నిరీక్షిస్తున్న లారీల డ్రైవర్లకు 600 వరకు ఫుడ్ ప్యాకెట్లను ఉచితంగా అందజేశామని కలెక్టర్ తెలిపారు. కాగా, మరో 48 గంటల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, వాగులు, కుంటల వద్దకు వెళ్లవద్దని హితవు పలికారు. ముఖ్యంగా చేపలు పట్టే వారు, ఈత సరదా కోసం పిల్లలు, యువత చెరువులు, వాగులోకి దిగకూడదని సూచించారు.

# కోర్ట్ చౌరస్తాలో వర్షం నీటిని తొలగించిన ట్రాఫిక్ పోలీసులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని కోర్ట్ చౌరస్తా లో వర్షం నీరు రోడ్డు పై నిలిచి వాహన దారులకు అసౌకర్యం కలుగడంతో ట్రాఫిక్ పోలీసులు మున్సిపల్ సిబ్బందితో కలిసి నీటిని క్లియర్ చేశారు. గురువారం ట్రాఫిక్ సిఐ ప్రసాద్, ఆర్ఐ?వినోద్, సిబ్బంది కోర్టులో చౌరస్తాలో నీరు నిలిచిపోవడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తడంతో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవిబాబుకి తెలియజేసి ట్రాఫిక్ క్రేన్ సహాయంతో ఆ ప్రాంతంలో మ్యాన్ హోల్ ఓపెన్ చేసి వర్షం నీరు వెళ్లి రోడ్డు క్లియర్ కావడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పాయి. దీంతో రోడ్డుపైన వర్షం నీటిని తొలగించిన ట్రాఫిక్ సిబ్బందిని, మున్సిపల్ సిబ్బందిని నగర ప్రజలు అభినందించారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఎంపీడీవోకు వినతి పత్రాలు అందజేత

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి

## ములుగు మండల బిజెపి అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్.



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో గురువారం మండల బిజెపి అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి ,మండల కేంద్రంలో ఎమ్మార్వో ,ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా కాలేదని, 2000 పింఛన్ నుండి 4000 పెంపుకు ఇంకా ఆమోదం లభించలేదని, వికలాంగుల పింఛన్లు పెంచలేదని, మహిళలకు 2500 గృహలక్ష్మి పథకం అమలు కాలేదని,ఉచిత బస్సు మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, 500 గ్యాస్ అనేది పూర్తిగా అమలు కావడంలేదని,అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు పడి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రైతులకు సకాలంలో యూరియా అందక గోసపడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిపాలనపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట భాగ్యలక్ష్మి, బిజెపి జిల్లా నాయకులు రమేష్ యాదవ్, నాయకులు ఆనంద్ నక్క హరికృష్ణ, శ్రీకాంత్, కృష్ణ యాదవ్, జగన్, ఆర్విన్,ప్రవీణ్ గౌడ్, స్వామి, దినేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షం కారణంగా కూలిన ఇల్లు





**అక్షర విజేత గజ్వేల్:** గత రెండు రోజులుగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా మర్కూక్ మండలం చేబర్తి గ్రామంలోని బూడిద మాణిక్యం ఇంటి పై కప్పు కూలి ఇల్లు ధ్వంసం అయింది. భారీ వర్షానికి ఇల్లు కూలినప్పుడు ఇంట్లో ఎవరు లేకపోవడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని కుటుంబీకులు తెలియజేశారు. గ్రామస్తులు అధికారులకు సమాచారం అందజేయగా ఆర్ఐ అధికారి, గ్రామ సెక్రెటరీ ఫోన్ ద్వారా కుటుంబీకుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పై అధికారులకు సమాచారం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ ఐ అధికారి, గ్రామ సెక్రెటరీ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో నివసించ రాదని ఇలాంటి ఇండ్లు ఇంకా ఎక్కడైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మండల ప్రజలను కోరారు.

# ఎమ్మెల్యే బాలు నాయక్ కు వినతిపత్రం అందజేత

## కొండమల్లెపల్లి మండల కేంద్రంలో గ్రంధాలయం ఏర్పాటు చేయాలి

## తెలంగాణ జాగృతినియోజకవర్గ కన్వీనర్ కర్ణకంటి రజనీకాంత్



**అక్షరవిజేత. దేవరకొండ :** కొండమల్లెపల్లి మండలం 26 గ్రామలతో కూడి ఉంది. ఈ మండలంలో వందలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు కానీ వీరు వేలాది రూపాయలు కోచింగ్ సెంటర్లకు ఫీజులు చెల్లించలేక సరియైన పుస్తకాలు అందుబాటులో లేక ఎంత ప్రయత్నించినా ఉద్యోగాలు సాధించటం లో వెనుకంజ పడుతున్నారు. కొండమల్లెపల్లి మండల కేంద్రం గుడిపల్లి, పి.ఏ. పల్లి.,గుర్రంపోడు,నాంపల్లి, పెద్దవుర, హాలియ మండలాలకు ప్రధాన కూడలిగా ఉండి వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్ కి వెళ్లి ఉద్యోగాల ప్రయత్నాల కోసం కష్టాలు పడుతున్నారు. కావున కొండమల్లెపల్లి మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేసి సరియైన పుస్తకాలు అందుబాటులో ఉంచటం వల్ల ఏంతో మంది నిరుద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది. కావున కొండమల్లెపల్లి మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు చేసి వేలాది మంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ వీలైనంత త్వరగా కొండమల్లెపల్లి లో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరారు

# సెల్యూట్ కామారెడ్డి పోలీస్






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారీ వర్షాలలో ప్రాణాలకు తెగిస్తున్నారు పోలిసన్నలు. కామారెడ్డి జిల్లాలో రెండు రోజులుగా కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలకు అధికార యంత్రాంగం ప్రాణనష్టం, ఆస్తి నష్టం నివారణ చర్యలకు ఉపక్రమించింది. అందుకు గాను ఎస్డీఆర్ఎఫ్ టీంలను రంగంలోకి దించింది. పోలీస్ శాఖ సైతం 48 గంటలుగా వర్షానికి ఎదురొడ్డి జాతీయ రహదారులు కొట్టుకుపోయిన, వాగులు, వంకలు పొంగిపోర్లుతున్న, లోతట్టు ప్రాంతాల లో ప్రజలు చిక్కుకున్న యూనిఫాం సర్వీస్, సేవా కార్యక్రమాలు ఎత్తుకుంది. శాంతిభద్రతలకే కాకుండా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు విపత్తులోను స్పంధించిన తీరును కామారెడ్డి పోలిసులను శహబాష్ అని మెచ్చుకోకుండా ఉండలేరు. కామారెడ్డి పోలీస్ బాస్ రాజేష్ చంద్ర స్వయంగా రంగంలోకి దిగడంతో పోలీస్, కానిస్టేబుల్ వరకు స్టేషన్ లను వదిలి కార్యక్షేత్రం లోకి దిగింది. కామారెడ్డి జిల్లాలో వినాయక చవితి నాడు కుండపోత వర్షం అతలకుతలం చేయడంతో కామారెడ్డి పట్టణంలో హౌజింగ్ బోర్డు, బతుకమ్మ కుంట, జి ఆర్ కాలనీ నీట మునిగాయి. వారిని సురక్షిత ప్రాంతానికి చేర్చుటకు భారీ వర్షం లెక్క చేయకుండా రిస్క్యూ ఆపరేషన్ చేసింది. బుధవారం రాత్రి సైతం కామారెడ్డి పట్టణ శివారులోని ఉగ్రవాయి వద్ద వృద్ధ ఆశ్రమం వెనుక గోర్రేల షెడ్ లో చిక్కుకున్న 68 మంది సురక్షితంగా గట్టుకు చేర్చారు. జేసీబీకి తాడును కట్టి వరద ఉద్రుతి ఎదురొడ్డి కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, ఆర్ఐ సతీష్ లతో పాటు కానిస్టేబుల్ లు స్వయంగా రంగంలోకి దిగి తాడు సహాయంతో ఒడ్డుకు చేర్చారు. ప్రధానంగా వృద్ధులను,మహిళలు, చిన్నారులను వీపుపై మోస్తు ప్రవాహానికి ఎదురుదితు ఒడ్డుకు చెర్చారు. 63 మంది కోసం గంటల కొద్ది జరిగిన ఆపరేషన్, రిస్కూ చేసిన పోలీసులకు అందరూ సెల్యూట్ చేస్తున్నారు.



# మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి ఏ ఒక్క గవర్నమెంట్ ఆఫీసును తీసుకెళ్లనివ్వం

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజక వర్గం కేంద్రంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ గత 30 సంవత్సరాల నుండి నడుస్తుంది.. అట్టి ఆఫీసును కొంతమంది సొంత ప్రయోజనాల కోసం మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసి ఎట్టి పరిస్థితుల్లో కూడా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మహేశ్వరం హెడ్ క్వార్టర్ లోనే ఉండాలి. మంఖాలలో వేద్దాం అనుకోవడం కరెక్ట్ కాదు అందరు కూడా పార్టీలకతీతంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను హెడ్ క్వార్టర్ లోనే కొనసాగించడానికి సహకరించాలని తెలియజేస్తున్నాను.గత ప్రభుత్వ ఆయాయంలో మహేశ్వరం శాసన సభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,కృషితో సిరిగిరిపురం రెవిన్యూ పరిధిలోని 113 సర్వే నంబర్ లో 1-10 గుంటలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు కేటాయించడం జరిగిందడానికి నిదర్శనం ఇక్కడ రెవెన్యూ అధికారులు స్థాపించిన బోర్డు నిదర్శనం దానికి సంబంధించిన ప్రొసీడింగ్ కూడా ఉంది.ఇదంతా దృష్టిలో ఉంచుకొని పాలకులు గానీ అధికారులు గానీ ఆల్ పార్టీ లీడర్స్ గానీ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఇక్కడే నిర్మించడానికి సహకరించాలని ఎట్టి పరిస్థితుల్లో ఆఫీసులు తరలిస్తే ఊరుకునేది లేదు.మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి ఒక్కొక్కటిగా ఆఫీసులను తరలించి హెడ్ క్వార్టర్ కు ఉనికి లేకుండా చేసే పని జరుగుతుంది అది ఒప్పుకొనే ప్రసక్తే లేదు ఎట్టి పరిస్థితుల్లో హెడ్ క్వార్టర్ లో అన్ని ఆఫీసులో ఉండాల్సిందే అందుకు అందరు కూడా సహకరించాల్సిందే ఈ విషయంలో అధికారులు గానీ పొలిటికల్ లీడర్స్ గానీ ఎట్టి పరిస్థితుల్లో సహకరించాల్సిందే సహకరించకపోతే న్యాయబద్ధంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగాతెలియజేసుకుంటున్నాము.అలాగే ప్రభుత్వానికి సలహా సూచన మా డిమాండ్ కూడా.. సహకరించని యెడల న్యాయస్థానాలు, చట్టాలు ఉన్నాయి వాటన్నింటినీ ఉపయోగించుకుంటాం ఏ ఒక్క ఆఫీసును కూడా మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుంచి తీసుకెళ్లనివ్వం. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్ , పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ , గ్రామ శాఖ అధ్యక్షులు దిడ్డు కృష్ణ యాదవ్ , ఎం.ఏ ఫరీద్, తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి లో మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ



**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణ ఉన్న రైతు వేదికలో పొన్నం సత్తయ్య ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల హాజరై మహిళా సంఘాల ద్వారా స్టీల్ బ్యాంక్ ని 17 గ్రామాలకు సంబంధించిన మహిళా సంఘాలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ నియోజకవర్గాన్ని తీర్చి దిద్దేందుకు పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళా సంఘాల ద్వారా ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.ప్లాస్టిక్ వాడటం వలన అనేక రకాల క్యాన్సర్ సంబంధించిన వ్యాధులు వస్తున్నాయి కారణంగా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత చిగురుమామిడి మండలం లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంజుల అన్నారు .చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో పొన్నం సత్తయ్య ట్రస్ట్ ద్వారా స్టీల్ బ్యాంకు ను చిగురుమామిడి మండల లోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో తాహసిల్దార్ రమేష్, ఎంపీడీవో మధుసూదన్,సమైక్య మహిళ అధ్యక్షురాలు రజిత, మల్లేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్,జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పోలు సప్న, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతాల మైపాల్ రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు పొన్నం సంపత్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణుగోపాల్,మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్,సివిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ గౌడ్, ఇనుగాల శ్రీనివాసరెడ్డి, ఎలగందుల లక్ష్మణ్, శివకుమార్, సంపత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,సంపత్ యాదవ్, వంగ కనకయ్య, తేలు వెంకన్న, రాజయ్య, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, సుద్దాల ప్రవీణ్, వంగర మల్లేశం,చిట్టి మల్ల శ్రీనివాస్,పచ్చిమట్ల జగన్ మండల యువజన ఉపాధ్యక్షుడు రాణా ప్రతాప్ సింగ్, గట్టు ప్రశాంత్, యువజన మండల ప్రధాన కార్యదర్శి జిల్లెల రమేష్, షరీఫ్,భగవాన్ ప్రసాద్, ఖాతా తిరుపతి,చారి, దేవేందర్ రెడ్డి,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## వినాయక నిమజ్జనానికి కొత్వాల్ చెరువును పరిశీలించి చర్యలు చేపట్టాన

### ఎంపీడీవో శైలజ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు





**అక్షర విజేత మహేశ్వరం :** వినాయక నిమజ్జనం లో భాగంగా మహేశ్వరం మండలం కేసి తండా గ్రామపంచాయతీ పరిధిలో చెరువు దగ్గర తగు ఏర్పాట్ల చేయడం కోసం మండల ఉన్నతాది కారులు పర్యటించి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే చెరువు దగ్గర నిమజ్జనం కు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు చేపడతామని మండల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ , మండల అభివృద్ధి అధికారి శైలజ రెడ్డి , మండల పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఊషూ టోర్నీ గోల్డ్ మెడల్ సాధించిన మైరా ఫాతిమా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా సబ్ జూనియర్, జూనియర్ ఉషూ టోర్నమెంట్ లో జిల్లాకు చెందిన మైరా ఫాతిమా సబ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు జిల్లా రాష్ట్ర ఉషూ కార్యదర్శి ఓమర్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలో జిల్లాకు చెందిన మైరా ఫాతిమా పాల్గొని సబ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. మైరా స్థానిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతుందని ఆయన తెలిపారు. ఈ విజయం పట్ల జిల్లా ఊషూ సంఘం బాధ్యులు పలు క్రీడా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఖమ్మంలో ఘనంగా గణనాథుడి పూజలు

### శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో









**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ లో దరిపెల్లి భాస్కర్ ఎస్ వి కంటి హాస్పిటల్లో శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ %ు% శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వారు ఘనంగా గణపతి పూజలు నిర్వహించారు రాష్ట్ర ప్రజలకు మరియు కుమ్మరి శాలివాహన ప్రజాపతి బంధుమిత్రులందరికీ సకల విఘ్నాలు తొలగిపోయి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ శాలివాహన వెల్ఫే ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు ధరిపెల్లి కిరణ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగల రాధాకృష్ణ తో పాటు కార్యదర్శులు ముఖ్యులు మొగిలిచర్ల వెంకటేష్ నాంపల్లి పాపారావు కొలిచలం చిరంజీవి డాక్టర్ ధర్పల్లి భాస్కర్ కాంపాటి రమేష్ శాతరాజు పల్లి చందు కొత్తపల్లి సరవయ్య డాక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొని విఘ్నేశ్వరుడి ఆశీస్సులు మరియు తీర్థ ప్రసాదములు స్వీకరించడమైనది.

## తుమ్మ కృష్ణను పరామర్శించిన ఎఫ్ డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో తుమ్మ కృష్ణ మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని గురువారం రోజు తుమ్మ కృష్ణ కుటుంబ సభ్యులను ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, నాయకులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, లక్కాకుల నరేష్, అచ్చం గారి భాస్కర్, సంతోష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మట్టి గణపతులను ప్రతిష్టించిన బృందాన్ని

### సన్మానించనున్న శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ



**అక్షర విజేత గజ్వేల్ :** గత 21 సంవత్సరాలనుండి మట్టి గణపతులను పంపిణి చేసిన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక సమాజం సంస్థ సంస్థ వినాయక చవితి సందర్భంగా పిఓపి తో కాకుండా మట్టి గణపతులను ప్రతిష్టించిన వారిని గత సంవత్సరం రామకోటి సంస్థ ఎందరినో సన్మానించి ప్రోత్సాహించింది. అదే విధంగా ఈ సారీ కూడా సన్మానించి ప్రోత్సాహిస్తామని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. కళాత్మకంగా గణపతులను తయారు చేసిన వారిని కూడా రామకోటి సంస్థ సన్మానించనుందన్నారు. సమయానికి అనుగూనంగా వినాయక చవితి నవరాత్రోత్సవాళ్ళో రామకోటి సంస్థ కొన్ని గణపతుల చిత్రాలను కూడా చిత్రించి ఆవిష్కరిస్తుందన్నారు.

## రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తాం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### మహేశ్వరం విద్యుత్ సమస్యల కోసం 11 కోట్ల పనులకు శ్రీకారం కేఎల్ఆర్

### విద్యుత్ సమస్య లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** నెల రోజుల్లో సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫర్మర్లు, లైన్ల మార్పులు చేస్తాం మంత్రి భట్టితో రూ.11కోట్ల ఆధునీకరణ పనులకు శ్రీకారం లోఓల్టేజ్ తో ట్రిప్ కావటం, ట్రాన్స్ ఫర్మర్లు, సబ్ స్టేషన్లు లేక పల్లెలు, రైతులు విద్యుత్ సమస్యతో బాధపడుతున్నారని కాంగ్రెస్ నేతలు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, దృష్టికి తెచ్చారు. కరెంట్ సమస్యపై స్పందించిన మాజీఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కేఎల్ఆర్, వెంటనే విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, దృష్టికి తీసుకెళ్లారు. సీఎండీ, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కిచ్చెన్న కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలో రూ.11 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలను విద్యుత్ శాఖ ముందు ఉంచారు. డీఈ, ఎస్ఈ, ఏఈల నుంచి పూర్తి వివరాలను తెలుసుకున్న లక్ష్మారెడ్డి.డిప్యూటీ సీఎం భట్టి తో ప్రజాభవన్ లో భేటీ అయ్యారు. విద్యుత్ శాఖ మంజూరు చేసే నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫర్మర్లు, కొత్త లైన్ల శంకుస్థాపనలకు రావాలని విక్రమార్కని కిచ్చెన్నగారు, ఆహ్వానించారు.

## ప్రతి యువకుడు రక్త దానం చేయడం లో ముందుండాలి



**అక్షర విజేత :చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని నవాబుపేట ప్రణిధి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామ యువకులు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.గురువారం నవాబుపేట గ్రామానికి చెందిన కాశపాక సన్నీ అనే యువకుడు సాయి కృష్ణ ఆసుపత్రిలో ప్రాణాపాయ పరిస్థితిలో చికిత్స పొందుతున్న రక్తం కావాలని వైద్యులు చెప్పడంతో సమాచారం తెలుసుకున్న కాశపాక సన్నీ ఆసుపత్రికి వెళ్ళి రక్తదానం చేసి బాధితులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ప్రణీది పౌండేషన్ సభ్యుడు బోయిని వంశీ కృష్ణ మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను కాపాడటానికి సహాయపడుతుందని,రక్తదానం ద్వారా యువత సమాజానికి రుణం తీర్చే వారవుతారని అన్నారు.ఇప్పటివరకు వివిధ వైద్య చికిత్సల నిమిత్తం రక్తదానం,ప్లేట్‌లెట్స్ ద్వారా ప్రణీది పౌండేషన్ సభ్యులు 150 మందికి వరకు రక్తదానం చేశారని తెలిపారు. ఆపదలో వైద్యం నిమిత్తం రక్తం ఎవరికైనా అవసరం ఉంటే ప్రణిధి ఫౌండేషన్ ముందుంటుందన్నారు.

## దరిపల్లి లో ఘనంగా బీటెక్ ఓరియంటేషన్ ప్రోగ్రాయి



**అక్షర విజేత ఖమ్మం:-** దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కాలేజీలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్రగ్స్ అవేర్నెస్ కోఆర్డినేటర్ మానస , టేకులపల్లి జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ రత్న బాయ్ , అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ, "విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు డేర్ కాలేజ్ ఒక మార్గదర్శక వేదిక. విద్యార్థుల విజయమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ముఖ్య అతిథి డ్రగ్స్ అవేర్నెస్ కోఆర్డినేటర్ మానస మాట్లాడుతూ, "విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటేనే విజయ శిఖరాలను అందుకోగలరు" అని సందేశం ఇచ్చారు. జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ రత్న బాయ్ మాట్లాడుతూ, "క్రమశిక్షణతో కూడిన విద్య డేర్ కాలేజీలోనే సాధ్యమవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిఎస్ఇ హెచ్ఓడి ప్రియాంక , ఈసి హెచ్ఓడి మానస రాజు , ఏవో చిరంజీవి , డి డి యు జి కె వై ఇన్చార్జి శ్రీనివాస్ మరియు ప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, సిఎస్ఇ హెచ్ఓడి ప్రియాంక, ఈసిఈ హెచ్ఓడి మానస, కళాశాల ఏవో చిరంజీవి, ఇన్చార్జి శ్రీనివాస్ మరియు ప్రసాద్, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ శిరీష, వివిధ విభాగాల అధిపతులు శ్రీను, వెంకట్రావు, పుల్లయ్య, రవికుమార్, రవి, కళాశాల సిబ్బంది ప్రసన్న, శ్రీనివాస్, శ్రావణి, మమత రహమతుల్లా, రాంబాబు, సాదిక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వంతో ఆపదలో ఆదుకున్న యువకులు



**అక్షరవిజేత, రాయికల్:** రాయికల్ మండల వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు,కుంటల వాగుల నుండి వరద నీరు ఉధృతంగా రోడ్లపై ప్రవహించడంతో మండల నలుమూల గ్రామాలప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిఇబ్బందులు గురయ్యారు, ఈ సమయంలో లింగాపూర్ లింగాపూర్ (మంగాత్యా నాయక్) తాండ గ్రామాని చెందిన గుగ్లావత్ కళ్యాణి పురిటి నొప్పులతో బాధపడుతూ ఉండగా మీ కుటుంబసభ్యులు 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా రాయికల్ నుండి వడ్డే లింగాపూర్ కు వెళ్లే ప్రధాన రహదారి రామాజీపేట, భూపతిపూర్ మధ్యలో గల రోడ్డు డ్యామ్ (వంతెన)పై వరద నీరు ఉధృత ప్రవాహిచడంతో అంబులెన్స్ వెళ్లేదారి లేకపోవడంతో అక్కడే ఉన్న రామాజీపేట గ్రామ యువత మానవత్వంతో తక్షణమే స్పందించి, జెసిబి సహాయంతో పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భవతి నీ అంబులెన్స్ దగ్గరికి చేర్చి తమ సహాయాన్ని అందించారు. అత్యవసర సమయంలో సహాయం చేసిన యువతకు గర్భిణీ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రామాజీపేట యువకులను అభినందించారు.

## శ్రీ సాయి మేధ విద్యాలయంలో కొలువుదీరిన గణపయ్య

### ప్రత్యేక పూజలు చేసిన కరెస్పాండంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి





**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణం శివాజీ చౌక్ లోని శ్రీ సాయి మేధ విద్యాలయంలో వినాయకచవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. మహాగణపతిని ప్రతిష్టించి పాఠశాల కరెస్పాండంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నాలు లేకుండా విద్యార్థులు చక్కగా చదువుకునేందుకు దైవ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి కరుణకటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ప్రతి ఏట పాఠశాలలో గణపతి పండుగ జరుపుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయినుంచే విద్యార్థులకు మాతృభక్తి, దైవభక్తి, దేశభక్తి పెంపొందించుటకు స్కూల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. అందుకు సహకరిస్తున్న ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వరదలపై అధికారులతో సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి







**అక్షరవిజేత,పాపన్నపేట :** వరదలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షించారు.మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి ప్రత్యేక చాపర్ ద్వారా గురువారం సాయంత్రం చేరుకొని మెదక్ జిల్లాలో భారీ వర్షాలు వరదల కారణంగా ప్రజలకు అందుతున్న సహాయ సహకారాలపై మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మన ప్రెస్ క్లబ్ పేరుతో తప్పుడు ప్రకటనలు చేస్తే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారు మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ హెచ్చరిక




**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి:** కొంతమంది అజ్ఞానంతో మన ప్రెస్ క్లబ్ మరో ప్రెస్ క్లబ్ తో కలిసి నూతనంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేశామని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారు అలాంటి ప్రకటనలు చేస్తే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ హెచ్చరించారు. మన ప్రెస్ క్లబ్ కోరుట్ల రిజిస్ట్రేషన్ నెంబర్ 111/ 2024 కు సంబంధించిన ప్రధాన కార్యదర్శి కతి రాజ్ శంకర్, ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి వన తడుపుల సంజీవ్ లను మన ప్రెస్ క్లబ్ పదవుల నుండి అధికారికంగా తొలగించామని అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు సైదుగంగాధర్ స్పష్టం చేశారు. 2025 ఆగస్టు 26వ తేదీ నుండి వారు చేసే లీగల్, ఇల్లీగల్ కార్యక్రమాలకు మన ప్రెస్ క్లబ్ ఎలాంటి బాధ్యత వహించదు. వారితో మన ప్రెస్ క్లబ్ కు ఎలాంటి సంబంధం లేదు మన ప్రెస్ క్లబ్ పేరు లేకుంటే వారిని ఎవరు నమ్మరని వారిపై వారికే భరోసా లేదని అందువల్లే సంఘంలో మంచి గుర్తింపు పొంది 111/2024 రిజిస్ట్రేషన్ తో కలిగిన మన ప్రెస్ క్లబ్ పేరు చెప్పుకొని పబ్బం గడిపే ప్రయత్నం చేస్తున్నారని అలాగే మన ప్రెస్ క్లబ్ 2025 ఆగస్టు 25వ తేదీ కొంతమంది జర్నలిస్టు సంఘం నాయకులతో కొన్ని చర్చలు జరిపినప్పటికీ మాకు అట్టి క్లబ్బుల పై వ్యక్తులపై విశ్వాసం లేక దానిని మేము అంగీకరించలేదని ఇదివరకే స్పష్టం చేశాం అందువలన మన ప్రెస్ క్లబ్ పేరును ఇతర ప్రెస్ క్లబ్ తో సంబంధాలు ఉన్నాయని, కలిసిపోయామని కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారు అలాంటి ఆరోపణలకు మేము బాధ్యులం కామని వాటిని చట్ట ప్రకారంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని, మన ప్రెస్ క్లబ్ నీతి నిజాయితీగా అనేక సమాజ హిత సేవా కార్యక్రమాలను గతంలో లాగే స్వతహాగా మా కార్యక్రమాలు మేమే నిర్వహించుకుంటామని ఇతర ఈ ప్రెస్ క్లబ్ కు, జర్నలిస్ట్ సంఘం నాయకులకు మాకు సంబంధం లేదని స్పష్టం చేశారు.

# ఊరు వాడలో పూజలు అందుకున్న గణనాథుడు















దర్శించుకున్న చీఫ్ విప్, ఎమ్మెల్యే, ప్రముఖులు

**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గంలో పల్లెల్లో పట్టణాలలో కొలువుదిరి పూజలందుకున్న గణనాథుడు వినాయక చతుర్థి పురస్కరించుకొని తాండూర్ పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో ప్రత్యేకంగా నిర్వాహకులు ముస్తాబు చేసి వచ్చే గణపయ్యలను ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో లంబోదరుడు వివిధ రూపాలతో మంట పాలలో దర్శనమిచ్చారు. బొజ్జ గణపయ్య పార్వతీ పరమేశ్వరుల రూపంలో డమరుకం రూపంలో,పార్వతికి పాదపూజ చేస్తున్న రూపంలో, వీణ రూపంలో మూషిక వాహన రూపంలో ,గణపయ్య వివిధ రూపాల్లో కొలువుదిరి అందరికీ దర్శనమిచ్చారు. మొదటి రోజు ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్రెడ్డి, భద్రేశ్వర చౌక్ లో ఉన్న బొజ్జ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అదేవిధంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో అలాగే తాండూర్ వ్యవసాయ మార్కెట్ గంజ్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మంటపంలో మొదటి పూజ నిర్వహించి దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో బొజ్జ గణపయ్యను దర్శించుకొని తీర్థ ప్రసాదం తీసుకున్నారు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క రైతుకు యూరియా అందజేస్తాం




రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి :** జిల్లాలో వ్యవసాయ పంటలను పండిస్తున్న ప్రతి ఒక్క రైతుకు యూరియా బస్తాలను అందజేయడం జరుగు తుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తో కలిసి యూరియా స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం 200 మంది రైతుల పేర్లను నమోదు చేసుకోగా, వారికి యూరియా బస్తాలను అందజేయడం జరుగుతుందని, గురువారం పేర్లు నమోదు చేసుకున్న వారికి సాయంకాలం వరకు బస్తాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులందరికీ పూర్తిస్థాయిలో యూరియా బస్తాలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అపోహలను నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. గురువారం వర్షం తగ్గుముఖం పట్టడం వల్ల ఒకేసారి రైతులందరూ కార్యాలయానికి చేరుకు న్నారని, యూరియా బస్తాలు దొరికే పరిస్థితి లేదంటూ కొందరి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. రానున్న రోజులలో జిల్లాలోని రైతులంద రికీ సరిపడ యూరియా బస్తాలను నిలువ చేస్తామని, దీనికి ప్రతి ఒక్క రైతు సహకరించాలని కోరారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు అందని ఎరువులు యూరియా కోసం రైతులు ఆందోళన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి






కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయి

రైతులను ఇబ్బంది పెడుతున్నాయి

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో యూరియా కోసం రైతులు బారులు తీరగా, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ప్రభుత్వాలు రైతులను హరిగోస పెడుతున్నాయి. రైతులు ఉదయం నుంచి యూరియా కోసం బారులు తీరుతున్నారు, చివరికి టోకెన్ల కోసం పోలీసుల చేతిలోనూ అవస్థలు పడుతున్నారు" అన్నారు. రైతుల ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకం జీరోక్స్ తీసుకొని స్లిప్ పద్ధతిలో యూరియాను ఇస్తున్నారు. మరోవైపు బ్లాక్ మార్కెట్‌లో యూరియాను అమ్ముతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు" అని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్, వాన చినుకులు పడగానే రైతు బంధు విడుదల చేసేవారు. ఇప్పుడు కేంద్రం%-%రాష్ట్రం వద్ద సరైన సమాచారం లేదు. రైతులను ఇంత ఇబ్బందులకు గురి చేయడం చాలా దురదృష్టకరం" అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాను" అని సబితా ఇంద్రారెడ్డి, హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్‌తో టెలిఫోన్‌లో మాట్లాడి తక్షణమే యూరియా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతలను హరి గోస పెడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం



ములుగు జిల్లాలో రైతన్నలకు యూరియా అందించండి.

ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు

కాకులమర్రి లక్ష్మణ్ బాబు.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా వ్యాప్తంగా రైతులకు సకాలంలో యూరియా అందించకుండా వర్షాన్ని సైతం లెక్కచేయ కుండా క్యూలైన్లో నిలబడే పరిస్థితి తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ. అన్నదాతలు రోడ్డెక్కి ఒక్క బస్తా కోసం అరిగోసలు పడాల్సిన పరిస్థితి తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా యూరియా నిలువలను ఉంచకుండా ప్రభుత్వం సాచివేత ధోరణితో రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కి రైతుల ఉసురు తగలక మానదని ఈ సందర్భం గా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు ఆవేదన చెందారు. ఆనాటి రోజులను కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని అప్పటి కాంగ్రెస్ తెలుగుదేశం ప్రభుత్వాలు కూడా రైతులకు ఎరువులు అందక చెప్పులు లైన్ లో పెట్టి నిల్చునే పరిస్థితి తీసుకు వచ్చిందని అదే పరిస్థితిని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఆలంబిస్తుందని ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు గుర్తు చేశారు. ఒకవైపు మంత్రులు నిస్సిగ్గుగా రాష్ట్రంలో యూరియా కొరతే లేదని ఎక్కడ కూడా రైతులు క్యు లైన్లో నిలబడట్లేదని సిగ్గు లేకుండా చెప్తున్నారు ప్రతిరోజు రాష్ట్రంలో ములుగు జిల్లాలో రైతులు అనేక చోట్ల ఎరువు ల షాపుల ముందు సహకార సంఘాల ముందు బారులు తిరి ఎన్నో తిప్పల పడుతూ లైన్లలో నిలబడుతుంటే మంత్రులకు ఈ ప్రభుత్వానికి కనపడట్లేదా అని లక్ష్మణ్ బాబు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం గా దేశంలోనే పేరు తెచ్చుకుందని రాష్ట్రంలో యూరియా నిలువ లను ఉంచి రైతులను రారాజు లుగా చేసిన చరిత్ర కేసీఆర్ గారి ప్రభుత్వం అని ఇప్పుడు న్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట యమకింకరులాగా తయారయ్యారని లక్ష్మణ్ బాబు గారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్నం పెట్టే రైతులకు యూరియా సకాలంలో అందించాలని కాకుల మర్రి లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. ఒకవైపు అకాల వర్షంతో రైతులు నష్టపోతుంటే మరొకవైపు యూరియా నిల్వలు అందక పంటలు సైతం పండని పరిస్థితి ఎదురవుతుంది అకాలవర్షాలు పడి రైతులు నష్టపోయిన కూడా నష్ట పరిహారం చెల్లించలేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రైతుబంధు 24 గంటల కరెంటు ని యూరియా అందించలేని పరిస్థితికి ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి రైతులకు సకాలంలో యూరియా అందించి న్యాయం చేయాలని లేకుంటే రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తామని లక్ష్మణ్ బాబు హెచ్చరించారు.

## నిరుపేద కబడ్డీ క్రీడాకారిణికి ఇబ్రహీంపట్నం

# ఎస్.హెచ్.ఓ మహేందర్ రెడ్డి చేయూత




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** డిల్లీలోని సోనిపాత్ లో జరుగుతున్న ఇండియా కబడ్డీ క్యాంప్ కి సెలక్షన్ అయిన బండి నందిని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పదర అనే మారుమూల గ్రామం నుంచి నిరుపేద కుటుంబానికి చెందిన కబడ్డీ క్రీడాకారినికి గురువారం ఢిల్లీ బయలుదేరడానికి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ మద్ది మహేందర్ రెడ్డి తన సొంత డబ్బులతో విమాన టికెట్ బుక్ చేసి ఆ క్రీడాకారిని విమానంలో పంపించడం జరిగింది. ఒక నిరుపేద కబడ్డీ క్రీడాకారిణికి ఉన్న ప్రతిభను గుర్తించి మరి విమానంలో పంపడమే కాకుండా ఖర్చులకు కూడా కోంత డబ్బులు ఇచ్చి ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం అదృష్టంగా భావిస్తున్నాము. మాకు గోప్ప మనుస్సు ఉన్న కార్యదర్శి మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ దోరకడం చాలా గర్వంగా ఉంది అన్నారు.

# లంబాడ తీజ్ పండుగ ఉత్సవాల్లోపాల్గొన్న జిల్లా కలెక్టర్





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్య మైనది తీజ్ పండుగ అని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో లంబాడ తీజ్ పండుగ ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లంబాడి సమాజం ఆచార సంప్ర దాయాలు ఎంతో గొప్పవని, వాటిని తరతరాలకు అందించడం అభినందనీయం. తీజ్ పండుగ లాంటి వేడుకలు కేవలం మతపరమైనవి కాకుండా, సామాజిక ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలని అన్నారు. ఈ ఉత్సవాల ద్వారా సమాజంలో ఆనందం, ఐక్యత పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి సమాజ ప్రముఖులు గోవింద నాయక్, ఇతర పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరులకు మరణం లేదు సజీవంగా మాతోనే ఉంటారు

నాటి విద్యుత్ పోరాటానికి 25 ఏళ్లు, గుంటుపల్లి శ్రీదేవి





**అక్షర విజేత ఖమ్మం:-** నాటి విద్యుత్ పోరాటానిక 25 సంవత్సరాలు.. పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన ప్రతి కార్యక్రమంలో నేను వున్నా.. ఛలో హైద్రాబాద్ భాగంగా జనం కోసం పోరాటం చేస్తున్న వారిపై అమానుష లాఠీచార్జీలు, గుర్రాలతో తొక్కియటం, రబ్బర్ బుల్లెట్ లతో దాడి, భాష్పాయువులను ప్రయోగించటం... చివరకు ప్రాణాలు తీయటం..మా కళ్లముందే మా అన్న రామకృష్ణ కు తీవ్రగాయలు.. కోమాలో వుండి ప్రజల కోసం వీరమరణం పొందాడు.. మా నాన్న నా కూతురు ఇంటికి వస్తుందా లేదా అని ఇక కష్టమే అని అనుకున్న రోజు.. ఈ విద్యుత్ పోరాటంలో భాగంగా నారాయణపురం నందు నన్ను అరెస్టు చేసి 3 రోజులు సత్తుపల్లి సబ్ జైలు లో వుంచారు.. 10 సంవత్సరములకు పైగా వాయిదాకి తిరిగిన సందర్భాలు ఎన్నో.. రామకృష్ణ అన్నతో నాకు యువజన ఉద్యమ సాన్నిహిత్యంతో పాటు కుటుంబ బంధం.. అందుకే మ్నెదటి వర్ధంతికి అన్న కూతురుతో స్థూపం దగ్గర నేను...వీరులకు మరణం లేదు.. సజీవంగా మాతోనే వుంటావు అన్న.. గుంటుపల్లి శ్రీదేవి.

# డివిజన్లో మొక్కలు పంపిణీ చేసిన కార్పొరేటర్ చామకూరి




**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూర వెంకటనారాయణ డివిజన్ లో పలుచోట్ల ఇంటింటికి తిరిగి మొక్కలు పంపిణీ చేయడం జరిగినది. అలాగే వర్షాల కారణంగా రోడ్ల పై నిల్వ ఉన్న మురికి నీటిని మున్సిపాలిటీ సిబ్బంది సాయంతో గాడి కొట్టి వెళ్ళగొట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అదిరే ఫీచర్లతో గ్రాండ్ విటారా నయా వెర్షన్.. ధర ఎంతో తెలిస్తే షాక్








భారతదేశంలో చాలా ఏళ్లుగా మారుతీ సుజుకీ కార్ల కొనుగోలుకు ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతూ ఉన్నారు. ముఖ్యంగా బడ్జెట్ ధరల్లో ఫ్యామిలీ కార్లు అందించే మారుతీ కంపెనీను మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఆదరిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఇటీవల మారుతీ సుజుకీ తన గ్రాండ్ విటారీ 2025ను మార్కెట్‌లోకి రిలీజ్ చేసింది. సూపర్ ఫీచర్స్‌తో పాటు మధ్యతరగతి ప్రజలకు అనువుగా ఉండే ధరతో ఈ కారును లాంచ్ చేశారు. ఈ నేపథ్యంలో మారుతీ సుజుకీ నయా కారు గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. 2025 గ్రాండ్ విటారా భారతదేశంలో ఇటీవల లాంచ్ చేశారు. ఈ కారు ప్రారంభ ధర రూ. 11.42 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ కొత్త మోడల్ మెరుగైన ప్రామాణిక భద్రతా ఫీచర్లతో పాటు అధునాతన ఫీచర్లతో ఆకట్టుకుంటుంది.

2025 గ్రాండ్ విటారా భారతదేశంలో ఇటీవల లాంచ్ చేశారు. ఈ కారు ప్రారంభ ధర రూ. 11.42 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ కొత్త మోడల్ మెరుగైన ప్రామాణిక భద్రతా ఫీచర్లతో పాటు అధునాతన ఫీచర్లతో ఆకట్టుకుంటుంది.

1 / 5

గ్రాండ్ విటారా తాజా అప్‌డేట్ ఇటీవల టయోటా చేసిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌కు చేసిన అప్‌డేట్‌లకు అనుగుణంగా చేశారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

గ్రాండ్ విటారా తాజా అప్‌డేట్ ఇటీవల టయోటా చేసిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌కు చేసిన అప్‌డేట్‌లకు అనుగుణంగా చేశారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

2 / 5

ముఖ్యంగా మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా 2025 అప్‌డేట్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో భద్రతకు ప్రయాణికుల తగిన ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భద్రతా కిట్ల జాబితాకు యాడ్ చేశారు. వీటిలో ఈఎస్‌పీ, హిల్-అసిస్ట్, డిస్క్ బ్రేక్లు, ఈబీడీ, ఐఎస్‌ఓ ఫిక్స్ ఉన్నాయి.

ముఖ్యంగా మారుతీ సుజుకీ గ్రాండ్ విటారా 2025 అప్‌డేట్‌లో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో భద్రతకు ప్రయాణికుల తగిన ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కాంపాక్ట్ ఎస్‌యూవీలో ఇప్పటికే అందుబాటులో ఉన్న భద్రతా కిట్ల జాబితాకు యాడ్ చేశారు. వీటిలో ఈఎస్‌పీ, హిల్-అసిస్ట్, డిస్క్ బ్రేక్లు, ఈబీడీ, ఐఎస్‌ఓ ఫిక్స్ ఉన్నాయి.

3 / 5

2025 మారుతి సుజుకి గ్రాండ్ విటారా కారను కొత్త డెల్టా ప్లస్ స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. ఈ వేరియంట్ ధర రూ. 16.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇవి ఎస్‌యూవీకు సంబంధించిన జీటాం, ఆల్ఫాం, జీటాం (ఓ), ఆల్ఫాం (ఓ) స్టాంగ్ హైబ్రిడ్ లైనప్‌లో చేరాయి.

2025 మారుతి సుజుకి గ్రాండ్ విటారా కారను కొత్త డెల్టా ప్లస్ స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్‌ను ప్రవేశపెట్టింది. ఈ వేరియంట్ ధర రూ. 16.99 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఇవి ఎస్‌యూవీకు సంబంధించిన జీటాం, ఆల్ఫాం, జీటాం (ఓ), ఆల్ఫాం (ఓ) స్టాంగ్ హైబ్రిడ్ లైనప్‌లో చేరాయి.

4 / 5

మారుతి సుజుకి గ్రాండ్ విటారా నయా వేరియంట్లలో సన్రూఫ్ ఇప్పుడు అందుబాటులో ఉంది. ఈ అప్‌డేట్‌తో వచ్చిన ఇతర లక్షణాలను పరిగణలోకి తీసుకుంటే 8 వే పవర్ అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు, ఏటీ వేరియంట్లలో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, క్యాబిన్ ఎయిర్ ప్యూరిఫైయర్, ఎల్‌ఈడీ క్యాబిన్ ల్యాంప్‌లతో పాటు బ్యాక్ డోర్ సన్ షేడ్లు ఉన్నాయి.

మారుతి సుజుకి గ్రాండ్ విటారా నయా వేరియంట్లలో సన్రూఫ్ ఇప్పుడు అందుబాటులో ఉంది. ఈ అప్‌డేట్‌తో వచ్చిన ఇతర లక్షణాలను పరిగణలోకి తీసుకుంటే 8 వే పవర్ అడ్జస్టబుల్ డ్రైవర్ సీటు, ఏటీ వేరియంట్లలో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, క్యాబిన్ ఎయిర్ ప్యూరిఫైయర్, ఎల్‌ఈడీ క్యాబిన్ ల్యాంప్‌లతో పాటు బ్యాక్ డోర్ సన్ షేడ్లు ఉన్నాయి.

# అపార్టుమెంటులో ఉంటే జీఎస్టీ కట్టాలా.. నిబంధనలు ఏమి చెబుతున్నాయంటే..?



దేశంలోని ప్రతి ఒక్కరికీ సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (జీఎస్టీ) గురించి తెలిసిందే. వినియోగదారులందరూ కేంద్రం విధించిన ఈ పరోక్ష పన్నును చెల్లిస్తూ ఉంటారు. దీని ద్వారా విడివిడిగా ఉన్న పన్నులను ఒకే రూపంలోకి తీసుకువచ్చారు. వస్తువులు కొనుగోలు చేసినప్పుడు, వివిధ సేవలు పొందినప్పుడు వాటికి ధరకు అదనంగా జీఎస్టీ చెల్లించాలి. అయితే అపార్టుమెంట్ నిర్వహణ మొత్తం పరిమితి దాటితే కూడా జీఎస్టీ కట్టాల్సి ఉంది. ఆ నిబంధనలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఒక హౌసింగ్ సొసైటీ వార్షిక టర్నోవర్ రూ.20 లక్షలు దాటితే, వ్యక్తిగతంగా ఫ్లాట్ యజమాని నెలకు రూ.7500 కంటే ఎక్కువ నిర్వహణ వెచ్చిస్తుంటే జీఎస్టీ నిబంధనలు వర్తిస్తాయి. దాని ప్రకారం సుమారు 18 శాతం జీఎస్టీ కట్టాలి. దీని వల్ల ఫ్లాట్ యజమానుల ఖర్చులు మరింత పెరుగుతాయని, ఆర్థిక భారంగా మారతాయని చెబుతున్నారు. జనవరి 2018లో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 25వ సమావేశంలో హౌసింగ్ సొసైటీలకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకున్నారు. ఫ్లాట్ నిర్వహణ చార్జీల మినహాయింపు పరిమితిని నెలకు రూ.5 వేల నుంచి రూ.7500కు పెంచారు. ఉదాహరణకు ఫ్లాట్ నిర్వహణ కోసం నెలకు రూ.9 వేలు చెల్లిస్తుంటే, మీ సొసైటీ వార్షిక టర్నోవర్ రూ.20 లక్షల కంటే ఎక్కువ ఉంటే మీకు జీఎస్టీ వర్తిస్తుంది. అదనంగా రూ.1,620 జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. దాని వల్ల మీ నెలవారీ ఫ్లాట్ ఖర్చు సుమారు రూ.10, 620 అవుతుంది. జీఎస్టీ విధింపుపై అపార్టుమెంటు నివాసితుల్లో కొంత అయోమయం నెలకొంది. దీంతో ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ రిలేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ కార్యాలయం స్పష్టత నిచ్చింది. దాని ప్రకారం.. ఒక ఆర్థిక సంవత్సరంలో ఆర్ డబ్ల్యూఏ మొత్తం టర్నోవర్ రూ.20 లక్షలు దాటకుండా, అదే సమయంలో ఒక్కో సభ్యుడి మెయింటినెన్స్ చార్జీలు నెలకు రూ.7500 కన్నా తక్కువగా ఉంటే జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం. ఆ మొత్తం దాటితే మాత్రం తప్పకుండా కట్టాల్సి ఉంటుంది. అపార్టుమెంట్లు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు (ఆర్ డబ్ల్యూఏ)లో రెండు కంటే ఎక్కువ ఫ్లాట్లు కలిగిన వారికి కూడా కొన్ని నిబంధనలు అమలవుతాయి. వీరికి పన్నును ఎలా లెక్కించాలనే దానిపై కూడా క్లారిటీ లభించింది. ఈ సందర్భాల్లో ప్రతి సభ్యుడికి నెలకు రూ.7500 గరిష్ట పరిమితిని అతడి యాజమాన్యంలోని ప్రతి రెసిడెన్సియల్ అపార్టుమెంట్ కు విడిగా వర్తింపజేస్తారు. క్లాగా.. నివాసితులు ముందుగా అపార్టుమెంటు లేదా ఆర్ డబ్ల్యూఏని జీఎస్టీ కింద నమోదు చేశారో, లేదో తెలుసుకోవాలి. వారి హౌసింగ్ సొసైటీ వార్షిక టర్నోవర్ లెక్కలను గమనించాలి. ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ ప్రయోజనాలను నివాసితులను అందించవచ్చో లేదో చర్చించాలి.

# ఆ బ్యాంకుల్లో ఎఫ్‌డీతో అధిక ఆదాయం.. నమ్మలేని వడ్డీ రేటు ఇదే..!



ప్రజలకు నమ్మకమైన పెట్టుబడి మార్గాలలో ఫిక్స్ డ్ డిపాజిట్లదే (ఎఫ్ డీలు) ఎప్పుడూ అగ్రస్థానం. వివిధ బ్యాంకులు అందించే ఎఫ్ డీలపై ఎప్పుడూ ఆసక్తి చూపిస్తారు. వివాహం, చదువు, భవిష్యత్తు అవసరాల కోసం ఈ పథకాలతో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఆధునిక కాలంలో స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్ తదితర ఎన్నో పెట్టుబడి పథకాలు అందుబాటులోకి వచ్చాయి. అయినా ఎఫ్ డీలపైనే ప్రజలకు నమ్మకం ఎక్కువ. అయితే ఇటీవల రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపోరేటును తగ్గించడంతో అన్ని బ్యాంకులు తమ వడ్డీరేట్లను కిందకు దించాయి. దీంతో ఎఫ్ డీలపై కూడా వడ్డీరేటు తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో రూ.3 కోట్ల డిపాజిట్లపై హెచ్ డీఎఫ్ సీ, ఐసీఐసీఐ, ఎస్ బీఐ అందిస్తున్నవడ్డీరేటు వివరాలు ఇలా ఉన్నాయి. నిర్ణీత కాలానికి వడ్డీతో సహా అసలు తీసుకునే అవకాశమున్న ఫిక్స్ డ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లు ఎక్కువ ఆధారపడతారు. వాటి నుంచి వచ్చే వడ్డీరేటు లెక్కించుకుని, ఎక్కువ ఇచ్చే బ్యాంకులో డబ్బులను ఇన్వెస్ట్ చేస్తారు. కాగా.. రూ.3 కోట్ల డిపాజిట్లపై కాలపరిమితి ఆధారంగా హెచ్ డీఎఫ్ సీ బ్యాంకులో 7.75 శాతం, ఐసీఐసీఐలో 7.85 శాతం, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 7.50 శాతం వడ్డీని అందిస్తున్నారు. ఆ వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

హెచ్ డీఎఫ్ సీ

ఏడు రోజుల నుంచి 14 రోజుల వరకూ సాధారణ ప్రజలకు 3 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం వడ్డీ అందిస్తున్నారు.

ఏడాది నుంచి 15 నెలల కంటే తక్కు కాలపరిమితి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 6.60 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.10 శాతం.

రెండేళ్ల నుంచి 2 ఏళ్ల 11 నెలల కన్నా తక్కువ సమయంలో సాధారణ ప్రజలకు 7 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం.

మూడేళ్ల నుంచి నాలుగేళ్ల ఏడు నెలల కంటే తక్కువ కాలపరిమితికి సాధారణ ప్రజలకు 7 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం.

ఐదేళ్ల ఒక్క రోజు నుంచి పదేళ్ల వరకూ సాధారణ ప్రజలకు 7 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.50 శాతం.

స్టేట్ బ్యాంకు

ఏడు రోజుల నుంచి 45 రోజుల వరకూ సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 4 శాతం వడ్డీ అందిస్తారు.

ఏడాది నుంచి రెండేళ్ల కంటే తక్కువ కాలపరిమితికి సాధారణ ప్రజలకు 6.70 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.20 శాతం.

రెండేళ్ల నుంచి మూడేళ్ల కంటే తక్కువ సమయం డిపాజిట్లపై 6.90 శాతం, 7.40 శాతం

మూడేళ్ల నుంచి ఐదేళ్ల డిపాజిట్లపై 6.75 శాతం, 7.25 శాతం.

ఐదేళ్ల నుంచి పదేళ్ల వరకూ సాధారణ ప్రజలకు 6.50 శాతం, సినియర్ సిటిజన్లకు7.50 శాతం వడ్డీ ఇస్తారు.

ఐసీఐసీఐ

ఏడు నుంచి 29 రోజుల వరకూ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం.

ఏడాది నుంచి 15 నెలల కంటే తక్కువ సమయానికి 6.70 శాతం, 7.20 శాతం.

18 నెలల నుంచి రెండేళ్ల వరకూ 7.25 శాతం, 7.75 శాతం.

రెండేళ్ల ఒక్క రోజు నుంచి ఐదు సంవత్సరాల వరకూ 7 శాతం, 7.50 శాతం.

ఐదేళ్ల నుంచి పదేళ్ల వరకూ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 6.90 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.40 శాతం వడ్డీ అందిస్తారు.

# డీజిల్‌కు తగ్గిన డిమాండ్.. మందగించిన దేశ ఆర్థికం?

## నాలుగేండ్ల కనిష్ఠానికి వినియోగపు వృద్ధి



ఈ ఏడాది మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో దేశీయంగా డీజిల్‌కు డిమాండ్ పెద్ద గా పెరిగిన దాఖలాలు లేవు. దేశ ఆర్థిక కార్యకలాపాల అంచనా సూచికల్లో ఒకటిగా ఉన్న డీజిల్ వినియోగం వృద్ధి.. ఏకంగా నాలుగేండ్ల కనిష్ఠానికి క్షీణించడం గమనార్హం. 2020-21 తర్వాత గడిచిన ఏడాది కాలమే డీజిల్ వినియోగం కేవలం 2 శాతం పెరిగి 91.4 మిలియన్ టన్నులకు పరిమితమైనట్టు కేంద్ర చమురు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (పీపీఏసీ) తాజాగా తెలియజేసింది. ఇది 2023-24తో పోల్చితే 4.3 శాతం, 2022-23తో చూస్తే 12.1 శాతం తక్కువ కావడం మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నదిప్పుడు.

**ఇదీ సంగతి..**

దేశీయంగా చమురు వినియోగంలో డీజిల్ వాటా దాదాపు 40 శాతం. భారీ ట్రక్కులు, లారీలు.. పెద్ద పెద్ద యంత్రాలు నడిచేది ఇప్పటికీ డీజిల్‌తోనే. దీంతో డీజిల్ వినియోగంలో స్వల్ప పెరుగుదల.. దేశంలో దిగజారుతున్న తయారీ, పడిపోతున్న రవాణా కార్యకలాపాలకు నిదర్శనంగా నిలుస్తున్నదని మెజారిటీ మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. నిజానికి విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ) వినియోగం భారత్‌లో ఏటేటా పెరుగుతూపోతున్నది. కానీ ఈవీలు ఎక్కువగా ద్విచక్ర వాహనాలు, కార్ల విభాగానికే పరిమితమవుతున్నాయి. దీనికి తగ్గట్టు ఇప్పటికీ దేశంలో వస్తూత్పత్తులు, ఇతరత్రా రవాణాకు చిన్నవైనా.. పెద్దవైనా నాలుగింటా మూడొంతులు ఇంకా డీజిల్ ఆధారిత వాహనాలనే వాడుతున్నామని పరిశ్రమ వర్గాలు సైతం చెప్తున్నాయి. సాధారణంగా పెరుగుతున్న జనాభా, దానికి అనుగుణంగా విస్తరిస్తున్న మార్కెట్ అవసరాల దృష్ట్యా డీజిల్ వాడకం కూడా పెరగాలి. అయితే ఇందుకు భిన్నంగా వాస్తవ గణాంకాలుండటం.. దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనానికి సంకేతాలేనన్న అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.

**తగ్గిన నాఫ్తా డిమాండ్**

పరిశ్రమల్లో వాడే నాఫ్తా వినియోగం కూడా గత ఆర్థిక సంవత్సరం అంతకుముందుతో పోల్చితే 4.8 దిగజారి 13.15 మిలియన్ టన్నులుగానే ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. ఫ్యూయెల్ ఆయిల్ వాడకం సైతం దాదాపు 1 శాతం క్షీణించి 6.45 మిలియన్ టన్నులుగానే ఉన్నది. అలాగే రోడ్ల నిర్మాణంలో వాడే బిటుమెన్ వినియోగం 5.4 శాతం తగ్గి 8.33 మిలియన్ టన్నులుగా ఉన్నది. అయితే గత ఆర్థిక సంవత్సరం దేశీయంగా పెట్రోల్ వాడకం 7.5 శాతం పెరిగి 40 మిలియన్ టన్నులను తాకింది. ఎల్‌పీజీ డిమాండ్ కూడా 5.6 శాతం ఎగిసి 31.32 మిలియన్ టన్నులకు చేరింది. విమానాల్లో జెట్ ఇంధన వాడకం 9 శాతం ఎగబాకి 9 మిలియన్ టన్నులుగా నమోదైంది. పెట్రోలియం కోక్ డిమాండ్ 8.6 శాతం పెరిగితే, లూబ్రికెంట్స్, గ్రీజులు 12.3 శాతం ఆదరణను చూశాయి. మొత్తంగా డీజిల్ దెబ్బకు గత ఆర్థిక సంవత్సరం చమురు వినియోగ వృద్ధి కరోనా విజృంభించిన 2019-20, 2020-21ని మినహాయిస్తే దశాబ్దం కనిష్ఠానికే పతనమైనట్టు చెప్పుకోవచ్చు..

# అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజల ప్రయాణాలు చేయకూడదు

## భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్




**అక్షరవిజేత, రాయికల్:** జగిత్యాలజిల్లాలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని,ఈ వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి కలెక్టర్ గురువారం రాయికల్ మండలంలోని రామాజీపేట-భూపతిపూర్, రాయికల్-ఇటిక్యాల, రాయికల్-మైతాపూర్ గ్రామాలకు వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిలను పరిశీలించారు.భారీ వర్షాల కారణంగా మండలంలోని బ్రిడ్జిలు వాగులలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు.భారీ వర్షాలు, ఈదురు గాలులు,వరద ప్రవాహాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు.ముఖ్యంగా వాగులు,చెరువులు, కుంటలు, కల్వర్టులు,బ్రిడ్జీల వద్దకు ప్రజలు వెళ్లకూడదని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రయాణాలు చేయకూడదని సూచించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తమ కార్య స్థానాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు. వర్షాలు,గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్ఫార్మర్లు తాకకూడదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బింగి చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, ఎస్సై సుధీర్ రావు,నీటిపారుదల శాఖ డిఈ భాస్కర్,ఏఈ వినయ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ నవీన్,ఆర్ఐ పద్మయ్య, రాయికల్ సబ్ డివిజనల్ వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వియన్ రెడ్డి సన్స్ షాపింగ్ మాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి






**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాపూర్ చౌరస్తాలో వియన్ రెడ్డి అండ్ సన్స్ షాపింగ్ మాల్‌ని ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ప్రారంభించారు. ఎమ్మెల్యే మాల్ యజమానులను అభినందిస్తూ వ్యాపారం అభివృద్ధి చెంది స్థానిక ప్రజలకు ఉపయుక్తంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వ్యాపార వర్గాలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు పండ్ల పంపిణీ

## సురక్షిత ప్రాంతానికి తరలించిన పోలీస్,మున్సిపల్ సిబ్బంది




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాలుగవ డివిజన్ పరిధిలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సత్యనారాయణ స్వామి గూడెం ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహాయక చర్యల్లో భాగంగా శివాజీ సేవా సమితి జిల్లా సభ్యులు వీరిని స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఉంచి టౌన్ సీఐ నరసింహారాజు, 4 టౌన్ ఎస్ హెచ్ ఓ.శ్రీకాంత్, రెండవ ఎస్సై ఉదయ్ కుమార్ ఉదయ్ కుమార్ చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు. వీరికి భోజన సదుపాయం కలిగించేలా మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేవా సమితి జిల్లా ప్రతినిధి లక్ష్మణరావు, ప్రణీత్, దుబాయ్ శ్రీను, విక్కీ నేనావత్, మున్సిపల్ జవాన్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ దేవాలయంలో కొలువుదీరిన గణనాథుడు



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధి దుర్గానగర్ లోని బంగారు మైసమ్మ దేవాలయంలో కొలువుదిరిన బొజ్జ గణపయ్య.వినాయక చవితిని నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బంగారు మైసమ్మ దేవాలయంలో బుజ్జ గణపైన ప్రతిష్టించి ఘనంగా పూజలు జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. విగ్నేశ్వరుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగిపోయి ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుండుమల్ల వీరేష్, గుండుమల్ల సంతోషిని, గుండుమల్ల అఖిల్, గుండుమల్ల అక్షయ, మల్లేష్, నవీన్, సత్తయ్య, వెంకటేష్, సాయి చరణ్, బన్నీ, వినీత్, భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# జాయ సేనాపతి.. చారిత్రక కాల్పనిక నవల

జరిగిన కథ : మఠియవాడలో మురారి దేవుడు, అతని మిత్రులు చేసిన గొడవ గురించి జాయ సేనానితో చెబుతున్నాడు శుక్ర. మిత్రులను, కొందరు సైనికులు, గూఢచారులను కూడగట్టి ఆ మఠియదారుడి కుటుంబం కోసం వెదికిస్తున్నాడు మురారి. అనుమకొండ మొత్తం జల్లెడపట్టి వెతికినా.. వాళ్ల ఆచూకీ లభించలేదు. ఇలా ఉండగా.. ఓ రోజు ఉదయం మురారి బృందంలోని ఓ మిత్రుడు పరుగున వచ్చి మురారి ముందు సాగిలబడ్డాడు. రాత్రి తమ ఇంటికి ఆ మఠియ మహిళ ఓ బృందంతో వచ్చిందనీ, వాళ్లపై దాడి చేసినందుకు తన కాలో చెయ్యో.. తీసేస్తామని బెదిరించినట్లు చెప్పాడు. ‘నువ్వే రక్షించాలి మురారిదేవా..’ అంటూ బావురుమన్నాడు.

“ఆలోచనలో పడ్డాడు మురారిదేవుడు. ఇళ్లకు వెళ్లి బెదిరించడమే కాదు.. ‘పోయి మురారికి చెప్పుకోండి!’

అనడమేంటి..? ఆ మఠియదారు యుద్ధవీరుడు, అతని భార్యకూడా అలాంటిదే. బాగా ధైర్యస్తురాలుగా కనిపించింది. కానీ, వీళ్లు కనిపించకుండా దాక్కోవడం.. తన మిత్రుల ఇళ్లకు వెళ్లి కాలో చెయ్యో తీసేస్తామని హెచ్చరించడం.. ఆమె ఒక్కరివల్ల కాదు. ఎవరో మంచి యుద్ధ తంత్రజ్ఞులే వాళ్లకు సహాయంగా నిలబడ్డారు.

అక్క! రుద్రమదేవి!!

మురారి ఆలోచనలన్నీ రుద్రమదేవి చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి. అంతఃపురంలో ఆమెను వదలకుండా తిరిగాడు. ఆమె ఎప్పటిలాగే తమ్ముడితో తను చదువుకున్న గోళకీమఠ మిత్రురాళ్ల ముచ్చట్లు చెబుతోంది. పగలు %-% రాత్రి ఇల్లువిడిచి వెళ్లలేదు. నిద్ర మానుకుని మరీ కాపలా కాశాడు. మురారి ఎంత ప్రయత్నించినా రుద్రమ వాళ్లను రక్షిస్తోంది అనడానికి లేశమైనా సాక్ష్యం దొరకబుచ్చుకోలేక పోయాడు. కానీ జాయా.. మరో వారం రోజుల్లో అతని మిత్రులందరికీ ఆమె కాలో, చెయ్యో తీయించి వేసింది. ఆ రోజున ఆ మఠియ కుటుంబంపై దాడి చేసిన మురారి మిత్రులకు ఇప్పుడు ఒక్కొక్కరికీ కాలో, చెయ్యో ఒకటి లేదు! ఇది వాస్తవం!” చెబుతూ ఆగాడు శుక్ర. దిగ్గున లేచాడు జాయచోడుడు.

ఏమనాలో తెలియక కూర్చుండిపోయాడు. మళ్లా లేచాడు. అటూఇటూ తిరిగాడు. అప్పుడు మళ్లీ చెప్పాడు శుక్ర.. మంద్రస్వరంతో.

“ఇదొక దురదృష్టకర సంఘటన జాయా. ఇది..”

గబుక్కున అడిగాడు జాయచోడుడు.

“ఇది.. ఇది బావగారికి తెలిసే ఉంటుందా..??”

శుక్ర చెప్పేలోగా మళ్లీ ఆయనే అన్నాడు..

“తెలిసే ఉంటుంది. తెలియకుండా ఎలా ఉంటుంది? వేగులు అనుమకొండలో ఆకు కదిలినా ఆయన చెవిన వేస్తారు. కాబట్టి తెలిసే ఉంటుంది.. తెలిసే ఉంటుంది..”


తనలో తాను అనుకుంటున్నట్లు బాహాటంగా అనేశాడు. గణపతిదేవుని స్పందన ఏమిటోనని జాయచోడుని ఆందోళన.

జీవితంలో ఎన్నో మిట్టపల్లాలు చూశాడు జాయపుడు. ఎన్నో దెబ్బలు.. సుడిగుండాలు.. వడిసెల రాళ్లు.. కానీకానీ.. అవన్నీ తన జీవితాన్ని ప్రభావితం చేశాయి. ఇది దేవుడైన బావగారిని, కల్లాకపటం తెలియని అక్కను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అంతేకాదు.. ఈ ధోరణి కాకతీయ సామ్రాజ్యానికి వేరుపురుగు. సందేహం లేదు. ఇది పెరిగిపెరిగి.. చ చ్చ.. పెరగదు. పెరగకూడదు. లేచి నిలబడ్డాడు. ఓ ఆలోచన అతణ్ని ఆహ్లాదపరిచింది. శుక్రతో అన్నాడు.

“ఏది ఏమైనా.. రుద్రమదేవికి పెళ్లి చేసి పంపిస్తే గొడవలు ఉండవు. ఉండవు కదూ శుక్రా! ఏమంటావ్??”

శుక్ర అవునని చెప్పాలని జాయచోడుని ఆరాటం. కానీ, శుక్ర అలా చెప్పలేదు.

“కానీ కానీ ప్రజల్లో ఓ వర్గం.. ముఖ్యంగా మఠియవాడ నివాసులు.. వణిజులు.. ముందు మగపిల్లవాడిగా ప్రకటించినట్లు రుద్రమదేవుడుగా ఆమె.. అయితేనే రాజ్యం బాగుంటుంది అని..” మళ్లీ కూలబడ్డాడు జాయచోడుడు.



“మీరు ఆందోళన చెందవద్దు జాయా! భావి వారసుని గురించి తగిన ఆలోచన చేస్తారని మీకు విన్నవిద్దామని వచ్చాను..”

జాయచోడుడు నిశ్శబ్దంగా శూన్యంలోకి చూస్తున్నాడు. అప్పటికే రాత్రి రెండవజాము దాటుతోంది. రాత్రి మగతగా చీకటి దుప్పటిని మీదికి లాక్కుంటోంది. పహరా సైనికులు లయబద్ధంగా హెచ్చరికగా అరుస్తున్నారు. ఘటికలో గంటల శబ్దాలు వినవస్తున్నాయి. జాయచోడునికి నమస్కరించి వెనుదిరిగాడు శుక్ర.

ఆయన గుమ్మం దాటుతుండగా అరిచినట్లు అన్నాడు జాయచోడుడు.

“శుక్రా.. ఓ సందేహం..”

వెనుదిరిగి ఆగాడు శుక్ర.

“ఇంతకీ ఆమె.. రుద్రమదేవి ఆ ముగ్గురిని ఎక్కడ దాచినట్లు?”

అప్పుడు నవ్వాడు శుక్ర.

“చెప్పలేదు కదూ. ఇదే భవంతిలో. మీ ఈ పురనివాసం వెనుక జంతుకోష్టంలో..”

నోరు తెరిచాడు.

‘ఎంత తెలివి చిన్నతల్లి.. ఇక్కడ ఉంటే మురారికి సందేహం రాదుగాక రాదు!’

“రుద్రమ.. నిజంగా.. అంత తెలివైనదా శుక్ర??”

“నిస్సందేహంగా! ఆమె ప్రతిభే కాకతీయ రాజ్యానికి మంచో చెడో అవుతుంది. అది కాలమే నిర్ణయిస్తుంది జాయా..”

నిష్క్రమించాడు శుక్ర. రాత్రంతా అలాగే ఉండిపోయాడు జాయచోడుడు. ఇదంతా తను యాత్రలో ఉన్నప్పుడు.. కొలని యుద్ధానికి ముందు జరిగింది. కొలని యుద్ధానికి మురారి రాలేదు. రుద్రమ అడిగిమరీ వచ్చింది. తన శక్తియుక్తులను నిరూపించుకుంది. వచ్చాకకూడా వాళ్లిద్దరూ ఎప్పటిలాగే ఆత్మీయుల్లా కలసిమెలసి కబురు చెప్పుకొంటూ కనిపిస్తున్నారు. కొలని యుద్ధ విశేషాలు రుద్రమ చెబుతుంటే.. అక్క శౌర్యప్రతాపాలను మెచ్చుకుంటూ మురారి వినడం.. చూసినప్పుడల్లా ఒళ్లు ఝల్లుమంటోంది జాయచోడునికి.

తండ్రిలా కూతురు! గుంభనంగా ఉంటుంది. ముఖంలో ఏ భావమూ కనిపించదు. వాడు తల్లి కొడుకు!

ఆమెలాగే ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాడు. కానీ, ఆమె అమాయకురాలు.. వీడు మాయకుడు!!

మరి తన సంగతి ఏమిటి.. మాటాపాటా లేని దేశీయ చిందు.. లేకుంటే నృత్తం! ఉద్వేగపు నటరాజనృత్తం!!

మరి ముయలకుడు ఎవరో?!

ఉన్నపళంగా రావాల్సిందిగా గణపతిదేవుని పిలుపు. ‘ఇటీవల ఆయన అన్నీ కొంపలంటుకు పోయేలా చేస్తున్నారు. అన్నిటికీ జాయ.. జాయ..’ రాస్తున్న తాళపత్ర రేఖను, గంటాన్ని పక్కకు విసిరేసి సణుక్కుంటూ బట్టలు సరిచూసుకుని కిందికి పరిగెత్తాడు జాయచోడుడు. వేగంగా విక్రమ తీసుకుపోగా, వెళ్లి ఆంతరంగిక మందిరంలో ఆయన ముందు నిలిచాడు. అక్కడున్న అతిథులు లేచి గౌరవంగా నిలబడ్డారు. నిడదవ్రోలు పాలకుడు ఇందుశేఖరుడు, ఆయన ధర్మపత్ని ఉదయాంబిక.. వారి రాజపురోహితుడు కాబోలు.. మరో పదిమంది.. బంధువులో బాంధవులో.. పూవులు పళ్లు నగలు బట్టలు వగైరా వగైరా..

విభ్రమగా చూశాడు జాయచోడుడు. ఎదురేగి ఇందుశేఖరుణ్ని హత్తుకున్నాడు.

“మిత్రమా! ఎన్నాళ్లకెన్నాళ్లకు.. నమస్కారం మహారాజ్ఞీ.. అంతా క్షేమమే కదా..”

గణపతిదేవుని ముఖంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఆనందకెరటాల ఉద్వేగం.. జాయచోడుడు ఎప్పుడూ చూడలేదు. నారాంబ కూడా పైనుంచి కిందివరకు కెరటాలపై పడవలా ఆనందంలో తేలియాడుతోంది.

ఏమిటి సంగతి?!!

ఇందుశేఖరుడు తన కుమారుడు రుద్ర భూపతికి గణపతిదేవుని రెండవ కుమార్తె రుద్రమదేవిని ధర్మపత్నిగా అభ్యర్థించడానికి వచ్చారు.. సకల లాంఛనాలతో!!

అందరిలో ఒకటే భావన.. కేవలం అంగీకారపు విస్మయానందం!

ఓ అంశంపై అందరిలో ఏకీభావం ఉంటుంది. కానీ గుర్తించడం జరగదు. ఎవరోఒకరు గుర్తించి ప్రకటిస్తే అందరూ తుళ్లిపడతారు..

‘అరె.. ఇది నేనెందుకు ప్రతిపాదించలేదు’ అని.

రుద్రమదేవిని యుద్ధభూమిలో క్లిష్టసమయంలో కాపాడి రక్షించిన వీరభద్రుడు.. రుద్రమకు చెబితే రెప్పలు బరువెక్కి కళ్లపై కూలిపోయాయి. అందరి చూపులూ ఆమె బుగ్గలపైకి వెళ్లగా.. అవి విరగపూచిన ఎర్రెర్రని పూలతోటల్లా ఉన్నాయి. రుద్రమ, రుద్రభూపతుల వివాహమా.. లిప్తకాలం కూడా ఆలస్యం లేదు. అంతా ఏకగ్రీవమే!!

ఈ వివాహ ప్రతిపాదన జాయచోడుణ్ని మరోవిధంగా కూడా ఆనందపరచింది. రుద్రమ అత్తారింటికి వెళ్లిపోతే మురారికి పోటీ అన్న భయమే ఉండదు. కాబట్టి ఎలాంటి రాద్ధాంతాలు చేయకుండా వినయవంతుడిలా పెద్దలమాట వింటాడు!

ఈ వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో రుద్రమదేవి, వీరభద్రుల వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

అక్క వివాహం అన్నీ తానై నిర్వహించాడు మురారి. అంతిమఘట్టం అప్పగింతలవేళ వెక్కివెక్కి ఏడ్చాడు. అప్పుడొక మురారి స్నేహితుడు అన్నాడు.

“చాలు. ఏడుపు ఆపు మురారి! నువ్వు ఆనందించాల్సిన సమయం ఇది. ఇక నువ్వే కాకతీయ సామ్రాజ్యానికి భావి సామ్రాట్టువి..”

మురారి మరింత ఆనందంగా దుఃఖించాడు!

తొమ్మిదవ అధ్యాయం : మన భరతముని!


పగలు మూడవ ఝామువేళ.. అనుమకొండ చల్లచల్లగా ఉల్లాసంగా అట్టహాసంగా ఉంది. అటూఇటూ కదులుతున్న జనవాహినితో ప్రధానవీధులన్నీ ప్రవహిస్తున్న మహానదుల్లా ఉన్నాయి. జాయచోడుని పురనివాసం. మొదటి అంతర్వులోని గవాక్షంవద్ద నిలబడి వీధులను పరికిస్తున్నాడు. అప్పుడే భోజనం ముగించాడు. రాస్తున్న ‘వాద్యరత్నావళి’ అంశాలు మదిలో తాళ లయగతుల్లో నృత్తిస్తున్నాయి. దగ్గరగా కుబుక్.. కుబుక్.. శబ్దాలు చేస్తోన్న కపోతాలు. కపోత పాలికలలో మెల్లగా కదలుతూ రెక్కలు విదుల్చుతూ తిరుగాడుతున్నాయి. వీధిలో మత్తగజాలపైనున్న అంబారీలు ఏనుగుల నడకకు అనుగుణంగా జాయచోడుని కంటిముందు ఊగుతూ పోతున్నాయి.

ఎంతగా ఎదిగింది అనుమకొండ?!

ఎటు చూసినా బహుళ అంతర్వుల భవనాలు. ఇటుక గోడలపై దూలాలు, దంతేలు వేసి కట్టిన.. ఒకటి, రెండు, మూడు, నాలుగు మిద్దెటింట్లు.. దూరంగా ఉన్నతంగా కొత్త కోట నిర్మాణాలు.. ఆకాశానికి తాకుతున్నట్లుండి జగద్విఖ్యాతి పొందుతున్న ద్వారతోరణాలు.. వీటిని దర్శించడానికే విదేశీయులు బృందాలుగా వస్తున్నారట. ఇటీవల స్థపతి రామప చెప్పాడు.

ఎవరో తన భుజానికి తాకుతూ నిలబడినట్లు.. కాకతి! గ్రంథరచనకు కూర్చున్నప్పుడు గంటం కదిలితే చాలు! కాకతి కనపడుతుంది. రాస్తూ ఉంటే ఎదురుగా నృత్తం ప్రారంభిస్తుంది.. ఆమె కోసం గజ్జె కడతాడు. ఆమెతో ఆడుతున్నట్లు మైమరచి ఆడతాడు. ఆ రసాస్వాదనతో మైమరుస్తాడు. అదే ఆమెతో కామకేళీ విలాస విభ్రమ సంగమ భాస్వంతం.. సముత్పన్న సమాగమ స్వయంతృప్తి! కనులు మూసుకున్నాడు తృప్తో అసంతృప్తో తెలియని ఆర్తితో.. ఇప్పటికీ దేవాలయాల్లో కాకతి కోసం వేయికళ్లతో వెదుకుతాడు. ప్చ్! ఆశ.. నిరాశ! కాదుకాదు.. నిరాశ కాదు కేవలం ఆశ! తప్పకుండా ఏదోరోజున ఎక్కడో ఏదో గుడిలో కనబడుతుంది నా కాకతి!! దీర్ఘంగా నిట్టూర్చాడు. వయస్సు పడమటికి మళ్లింది. ఒంటరి జీవితం. ‘తిన్నావా తినలేదా?’ అని అడిగే వారెవ్వరు.. పిల్లల కోసం హడావుడి పడిపోయే ఓ అమాయకురాలైన అక్క.. తెలుగు రాజ్యస్థాపనమే జీవనపరమావధిగా బతికే బావ.. వెనక అలికిడి.. చటుక్కున చేతులు మహావేగంగా కదిపి వెనుక దగ్గరగా వచ్చిన ఆ వ్యక్తిని పట్టి ఎత్తి గిర్రున తిప్పి దూరంగా విసిరివేయబోయాడు.

# జాయ సేనాపతి



చారిత్రక కాల్పనిక నవల

జరిగిన కథ : మఠియవాడలో మురారి దేవుడు, అతని మిత్రులు చేసిన గొడవ గురించి జాయ సేనానితో చెబుతున్నాడు శుక్ర. మిత్రులను, కొందరు సైనికులు, గూఢచారులను కూడగట్టి ఆ మఠియదారుడి కుటుంబం కోసం వెదికిస్తున్నాడు మురారి. అనుమకొండ మొత్తం జల్లెడపట్టి వెతికినా.. వాళ్ల ఆచూకీ లభించలేదు. ఇలా ఉండగా.. ఓ రోజు ఉదయం మురారి బృందంలోని ఓ మిత్రుడు పరుగున వచ్చి మురారి ముందు సాగిలబడ్డాడు. రాత్రి తమ ఇంటికి ఆ మఠియ మహిళ ఓ బృందంతో వచ్చిందనీ, వాళ్లపై దాడి చేసినందుకు తన కాలో చెయ్యో.. తీసేస్తామని బెదిరించినట్లు చెప్పాడు. ‘నువ్వే రక్షించాలి మురారిదేవా..’ అంటూ బావురుమన్నాడు.

“ఆలోచనలో పడ్డాడు మురారిదేవుడు.

ఇళ్లకు వెళ్లి బెదిరించడమే కాదు.. ‘పోయి మురారికి చెప్పుకోండి!’

అనడమేంటి..?

ఆ మఠియదారు యుద్ధవీరుడు, అతని భార్యకూడా అలాంటిదే. బాగా ధైర్యస్తురాలుగా కనిపించింది. కానీ, వీళ్లు కనిపించకుండా దాక్కోవడం.. తన మిత్రుల ఇళ్లకు వెళ్లి కాలో చెయ్యో తీసేస్తామని హెచ్చరించడం.. ఆమె ఒక్కరివల్ల కాదు. ఎవరో మంచి యుద్ధ తంత్రజ్ఞులే వాళ్లకు సహాయంగా నిలబడ్డారు.

అక్క! రుద్రమదేవి!! మురారి ఆలోచనలన్నీ రుద్రమదేవి చుట్టూనే పరిభ్రమిస్తున్నాయి.

అంతఃపురంలో ఆమెను వదలకుండా తిరిగాడు. ఆమె ఎప్పటిలాగే తమ్ముడితో తను చదువుకున్న గోళకీమఠ మిత్రురాళ్ల ముచ్చట్లు చెబుతోంది.

పగలు %-% రాత్రి ఇల్లువిడిచి వెళ్లలేదు.

నిద్ర మానుకుని మరీ కాపలా కాశాడు.

మురారి ఎంత ప్రయత్నించినా రుద్రమ వాళ్లను రక్షిస్తోంది అనడానికి లేశమైనా సాక్ష్యం దొరకబుచ్చుకోలేక పోయాడు. కానీ జాయా.. మరో వారం రోజుల్లో అతని మిత్రులందరికీ ఆమె కాలో, చెయ్యో తీయించి వేసింది. ఆ రోజున ఆ మఠియ కుటుంబంపై దాడి చేసిన మురారి మిత్రులకు ఇప్పుడు ఒక్కొక్కరికీ కాలో, చెయ్యో ఒకటి లేదు! ఇది వాస్తవం!” చెబుతూ ఆగాడు శు క్ర.

దిగ్గున లేచాడు జాయచోడుడు.

ఏమనాలో తెలియక కూర్చుండిపోయాడు.

మళ్లా లేచాడు. అటూఇటూ తిరిగాడు.

అప్పుడు మళ్లీ చెప్పాడు శుక్ర.. మంద్రస్వరంతో.

“ఇదొక దురదృష్టకర సంఘటన జాయా. ఇది..”

గబుక్కున అడిగాడు జాయచోడుడు.

“ఇది.. ఇది బావగారికి తెలిసే ఉంటుందా..??”

శుక్ర చెప్పేలోగా మళ్లీ ఆయనే అన్నాడు..

“తెలిసే ఉంటుంది. తెలియకుండా ఎలా ఉంటుంది? వేగులు అనుమకొండలో ఆకు కదిలినా ఆయన చెవిన వేస్తారు. కాబట్టి తెలిసే ఉంటుంది.. తెలిసే ఉంటుంది..”

తనలో తాను అనుకుంటున్నట్లు బాహాటంగా అనేశాడు. గణపతిదేవుని స్పందన ఏమిటోనని జాయచోడుని ఆందోళన.

జీవితంలో ఎన్నో మిట్టపల్లాలు చూశాడు జాయపుడు. ఎన్నో దెబ్బలు.. సుడిగుండాలు.. వడిసెల రాళ్లు.. కానీకానీ.. అవన్నీ తన జీవితాన్ని ప్రభావితం చేశాయి. ఇది దేవుడైన బావగారిని, కల్లాకపటం తెలియని అక్కను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అంతేకాదు.. ఈ ధోరణి కాకతీయ సామ్రాజ్యానికి వేరుపురుగు. సందేహం లేదు. ఇది పెరిగిపెరిగి.. చ చ్చ.. పెరగదు. పెరగకూడదు.

లేచి నిలబడ్డాడు. ఓ ఆలోచన అతణ్ని ఆహ్లాదపరిచింది. శుక్రతో అన్నాడు.

“ఏది ఏమైనా.. రుద్రమదేవికి పెళ్లి చేసి పంపిస్తే గొడవలు ఉండవు. ఉండవు కదూ శుక్రా! ఏమంటావ్??”

శుక్ర అవునని చెప్పాలని జాయచోడుని ఆరాటం. కానీ, శుక్ర అలా చెప్పలేదు.

“కానీ కానీ ప్రజల్లో ఓ వర్గం.. ముఖ్యంగా మఠియవాడ నివాసులు.. వణిజులు.. ముందు మగపిల్లవాడిగా ప్రకటించినట్లు రుద్రమదేవుడుగా ఆమె.. అయితేనే రాజ్యం బాగుంటుంది అని..”

మళ్లీ కూలబడ్డాడు జాయచోడుడు.

“మీరు ఆందోళన చెందవద్దు జాయా! భావి వారసుని గురించి తగిన ఆలోచన చేస్తారని మీకు విన్నవిద్దామని వచ్చాను..”

జాయచోడుడు నిశ్శబ్దంగా శూన్యంలోకి చూస్తున్నాడు. అప్పటికే రాత్రి రెండవజాము దాటుతోంది. రాత్రి మగతగా చీకటి దుప్పటిని మీదికి లాక్కుంటోంది. పహరా సైనికులు లయబద్ధంగా హెచ్చరికగా అరుస్తున్నారు. ఘటికలో గంటల శబ్దాలు వినవస్తున్నాయి. జాయచోడునికి నమస్కరించి వెనుదిరిగాడు శుక్ర.

ఆయన గుమ్మం దాటుతుండగా అరిచినట్లు అన్నాడు జాయచోడుడు.

“శుక్రా.. ఓ సందేహం..”

వెనుదిరిగి ఆగాడు శుక్ర.

“ఇంతకీ ఆమె.. రుద్రమదేవి ఆ ముగ్గురిని ఎక్కడ దాచినట్లు?”

అప్పుడు నవ్వాడు శుక్ర.

“చెప్పలేదు కదూ. ఇదే భవంతిలో. మీ ఈ పురనివాసం వెనుక జంతుకోష్టంలో..”

నోరు తెరిచాడు.

‘ఎంత తెలివి చిన్నతల్లి.. ఇక్కడ ఉంటే మురారికి సందేహం రాదుగాక రాదు!’

“రుద్రమ.. నిజంగా.. అంత తెలివైనదా శుక్ర??”

“నిస్సందేహంగా! ఆమె ప్రతిభే కాకతీయ రాజ్యానికి మంచో చెడో అవుతుంది. అది కాలమే నిర్ణయిస్తుంది జాయా..”

నిష్క్రమించాడు శుక్ర.

రాత్రంతా అలాగే ఉండిపోయాడు జాయచోడుడు.

ఇదంతా తను యాత్రలో ఉన్నప్పుడు.. కొలని యుద్ధానికి ముందు జరిగింది. కొలని యుద్ధానికి మురారి రాలేదు. రుద్రమ అడిగిమరీ వచ్చింది. తన శక్తియుక్తులను నిరూపించుకుంది.

వచ్చాకకూడా వాళ్లిద్దరూ ఎప్పటిలాగే ఆత్మీయుల్లా కలసిమెలసి కబురు చెప్పుకొంటూ కనిపిస్తున్నారు. కొలని యుద్ధ విశేషాలు రుద్రమ చెబుతుంటే.. అక్క శౌర్యప్రతాపాలను మెచ్చుకుంటూ మురారి వినడం.. చూసినప్పుడల్లా ఒళ్లు ఝల్లుమంటోంది జాయచోడునికి.

తండ్రిలా కూతురు! గుంభనంగా ఉంటుంది. ముఖంలో ఏ భావమూ కనిపించదు. వాడు తల్లి కొడుకు!

ఆమెలాగే ఎప్పుడూ నవ్వుతూనే ఉంటాడు. కానీ, ఆమె అమాయకురాలు.. వీడు మాయకుడు!!

మరి తన సంగతి ఏమిటి.. మాటాపాటా లేని దేశీయ చిందు.. లేకుంటే నృత్తం! ఉద్వేగపు నటరాజనృత్తం!!

మరి ముయలకుడు ఎవరో?!

ఉన్నపళంగా రావాల్సిందిగా గణపతిదేవుని పిలుపు.

‘ఇటీవల ఆయన అన్నీ కొంపలంటుకు పోయేలా చేస్తున్నారు. అన్నిటికీ జాయ.. జాయ..’

రాస్తున్న తాళపత్ర రేఖను, గంటాన్ని పక్కకు విసిరేసి సణుక్కుంటూ బట్టలు సరిచూసుకుని కిందికి పరిగెత్తాడు జాయచోడుడు.

వేగంగా విక్రమ తీసుకుపోగా, వెళ్లి ఆంతరంగిక మందిరంలో ఆయన ముందు నిలిచాడు.

అక్కడున్న అతిథులు లేచి గౌరవంగా నిలబడ్డారు.

నిడదవ్రోలు పాలకుడు ఇందుశేఖరుడు, ఆయన ధర్మపత్ని ఉదయాంబిక.. వారి రాజపురోహితుడు కాబోలు..

మరో పదిమంది.. బంధువులో బాంధవులో.. పూవులు పళ్లు నగలు బట్టలు వగైరా వగైరా..

విభ్రమగా చూశాడు జాయచోడుడు. ఎదురేగి ఇందుశేఖరుణ్ని హత్తుకున్నాడు.

“మిత్రమా! ఎన్నాళ్లకెన్నాళ్లకు.. నమస్కారం మహారాజ్ఞీ.. అంతా క్షేమమే కదా..”

గణపతిదేవుని ముఖంలో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఆనందకెరటాల ఉద్వేగం.. జాయచోడుడు ఎప్పుడూ చూడలేదు. నారాంబ కూడా పైనుంచి కిందివరకు కెరటాలపై పడవలా ఆనందంలో తేలియాడుతోంది.

ఏమిటి సంగతి?!!

ఇందుశేఖరుడు తన కుమారుడు రుద్ర భూపతికి గణపతిదేవుని రెండవ కుమార్తె రుద్రమదేవిని ధర్మపత్నిగా అభ్యర్థించడానికి వచ్చారు.. సకల లాంఛనాలతో!!

అందరిలో ఒకటే భావన.. కేవలం అంగీకారపు విస్మయానందం!

ఓ అంశంపై అందరిలో ఏకీభావం ఉంటుంది. కానీ గుర్తించడం జరగదు. ఎవరోఒకరు గుర్తించి ప్రకటిస్తే అందరూ తుళ్లిపడతారు..

‘అరె.. ఇది నేనెందుకు ప్రతిపాదించలేదు’ అని.

రుద్రమదేవి %-% వీరభద్రుల వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో వారి వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

రుద్రమదేవిని యుద్ధభూమిలో క్లిష్టసమయంలో కాపాడి రక్షించిన వీరభద్రుడు..

రుద్రమకు చెబితే రెప్పలు బరువెక్కి కళ్లపై కూలిపోయాయి. అందరి చూపులూ ఆమె బుగ్గలపైకి వెళ్లగా.. అవి విరగపూచిన ఎర్రెర్రని పూలతోటల్లా ఉన్నాయి.

రుద్రమ, రుద్రభూపతుల వివాహమా.. లిప్తకాలం కూడా ఆలస్యం లేదు. అంతా ఏకగ్రీవమే!!

ఈ వివాహ ప్రతిపాదన జాయచోడుణ్ని మరోవిధంగా కూడా ఆనందపరచింది. రుద్రమ అత్తారింటికి వెళ్లిపోతే మురారికి పోటీ అన్న భయమే ఉండదు. కాబట్టి ఎలాంటి రాద్ధాంతాలు చేయకుండా వినయవంతుడిలా పెద్దలమాట వింటాడు!

ఈ వివాహ ప్రతిపాదన రాజవార్తాసంబంధి చతుష్పథాల వద్ద ప్రకటించినప్పుడు పురవాసులలో కూడా విశేష స్పందన లభించింది. కాకతీయ సామ్రాజ్య సమస్త ప్రజల, మండలీశ్వరుల, గోళకీ శైవగురువుల ఆమోదంతో రుద్రమదేవి, వీరభద్రుల వివాహం రంగరంగ వైభవంగా జరిగింది.

అక్క వివాహం అన్నీ తానై నిర్వహించాడు మురారి. అంతిమఘట్టం అప్పగింతలవేళ వెక్కివెక్కి ఏడ్చాడు.

అప్పుడొక మురారి స్నేహితుడు అన్నాడు.

“చాలు. ఏడుపు ఆపు మురారి! నువ్వు ఆనందించాల్సిన సమయం ఇది. ఇక నువ్వే కాకతీయ సామ్రాజ్యానికి భావి సామ్రాట్టువి..”

మురారి మరింత ఆనందంగా దుఃఖించాడు!

తొమ్మిదవ అధ్యాయం : మన భరతముని!

పగలు మూడవ ఝామువేళ.. అనుమకొండ చల్లచల్లగా ఉల్లాసంగా అట్టహాసంగా ఉంది.

అటూఇటూ కదులుతున్న జనవాహినితో ప్రధానవీధులన్నీ ప్రవహిస్తున్న మహానదుల్లా ఉన్నాయి. జాయచోడుని పురనివాసం. మొదటి అంతర్వులోని గవాక్షంవద్ద నిలబడి వీధులను పరికిస్తున్నాడు. అప్పుడే భోజనం ముగించాడు. రాస్తున్న ‘వాద్యరత్నావళి’ అంశాలు మదిలో తాళ లయగతుల్లో నృత్తిస్తున్నాయి.

దగ్గరగా కుబుక్.. కుబుక్.. శబ్దాలు చేస్తోన్న కపోతాలు. కపోత పాలికలలో మెల్లగా కదలుతూ రెక్కలు విదుల్చుతూ తిరుగాడుతున్నాయి. వీధిలో మత్తగజాలపైనున్న అంబారీలు ఏనుగుల నడకకు అనుగుణంగా జాయచోడుని కంటిముందు ఊగుతూ పోతున్నాయి.

ఎంతగా ఎదిగింది అనుమకొండ?!

ఎటు చూసినా బహుళ అంతర్వుల భవనాలు. ఇటుక గోడలపై దూలాలు, దంతేలు వేసి కట్టిన.. ఒకటి, రెండు, మూడు, నాలుగు మిద్దెటింట్లు.. దూరంగా ఉన్నతంగా కొత్త కోట నిర్మాణాలు.. ఆకాశానికి తాకుతున్నట్లుండి జగద్విఖ్యాతి పొందుతున్న ద్వారతోరణాలు.. వీటిని దర్శించడానికే విదేశీయులు బృందాలుగా వస్తున్నారట. ఇటీవల స్థపతి రామప చెప్పాడు.

ఎవరో తన భుజానికి తాకుతూ నిలబడినట్లు.. కాకతి! గ్రంథరచనకు కూర్చున్నప్పుడు గంటం కదిలితే చాలు! కాకతి కనపడుతుంది. రాస్తూ ఉంటే ఎదురుగా నృత్తం ప్రారంభిస్తుంది.. ఆమె కోసం గజ్జె కడతాడు. ఆమెతో ఆడుతున్నట్లు మైమరచి ఆడతాడు. ఆ రసాస్వాదనతో మైమరుస్తాడు. అదే ఆమెతో కామకేళీ విలాస విభ్రమ సంగమ భాస్వంతం.. సముత్పన్న సమాగమ స్వయంతృప్తి!

కనులు మూసుకున్నాడు తృప్తో అసంతృప్తో తెలియని ఆర్తితో..

ఇప్పటికీ దేవాలయాల్లో కాకతి కోసం వేయికళ్లతో వెదుకుతాడు. ప్చ్! ఆశ.. నిరాశ! కాదుకాదు.. నిరాశ కాదు కేవలం ఆశ! తప్పకుండా ఏదోరోజున ఎక్కడో ఏదో గుడిలో కనబడుతుంది నా కాకతి!! దీర్ఘంగా నిట్టూర్చాడు.

వయస్సు పడమటికి మళ్లింది. ఒంటరి జీవితం. ‘తిన్నావా తినలేదా?’ అని అడిగే వారెవ్వరు.. పిల్లల కోసం హడావుడి పడిపోయే ఓ అమాయకురాలైన అక్క.. తెలుగు రాజ్యస్థాపనమే జీవనపరమావధిగా బతికే బావ..

## వెనక అలికిడి..

చటుక్కున చేతులు మహావేగంగా కదిపి వెనుక దగ్గరగా వచ్చిన ఆ వ్యక్తిని పట్టి ఎత్తి గిర్రున తిప్పి దూరంగా విసిరివేయబోయాడు.

## ఇండిగో బంపర్ ఆఫర్.. బస్ ఛార్జీ ధరకే ఫ్లైట్‌టికెట్..ధర తెలిస్తే ఎగిరిగంతేస్తారు!




విమానంలో ప్రయాణించాలనుకునే ప్రయాణికులకు ఇండిగో సంస్థ గుడ్‌న్యూస్ చెప్పింది. అత్యంత తక్కువ ధరకే ఫ్లైట్ జర్నీని అందిచేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే తమ ప్రయాణికుల కోసం ప్రత్యేక మాన్‌సూన్ సేల్ ను ప్రకటించింది. ఈ సేల్‌లో దేశీయ విమాన ప్రారంభ టికెట్ ధరను రూ.1499లకే అందించనుంది. ప్రతి ఒక్కరికి విమానం ఎక్కాలి, అందులో ప్రయాణించాలనే కోరిక ఉంటుంది. కానీ తమ ఆర్థిక, పరిస్థితులు, అధికంగా ఉండే విమాన టికెట్ల ధరల కారణంగా వారి కోరికలను అక్కడే వదిలేసుకుంటారు. అయితే ఇలాంటి వారి కోసమే ఇండిగో విమానయాన సంస్థ ఒక ప్రత్యేక ఆఫర్ తీసుకొచ్చింది. ఈ ఆఫర్ ద్వారా విమానంలో ప్రయాణించాలనుకునే ప్రయాణికులకు అత్యంత తక్కువ ధరలకు ఫ్లైట్ జర్నీని అందించనుంది. ఇందులో భాగంగానే ఇండిగో సంస్థ తన ప్రయాణికుల కోసం ప్రత్యేక మాన్‌సూన్ సేల్‌ను ప్రకటించింది. ఈ సేల్‌లో దేశీయ విమానయాన ప్రారంభ టిక్కెట్ ధరను రూ. 1,499కే అందించనుంది. ఇక విదేశాలకు ప్రయాణించే విమాన ప్రారంభ టిక్కెట్ ధరను రూ. 4,399 పేర్కొంది. తక్కువ ధరలో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఈ ఆఫర్ ఒక సువర్ణావకాశమని ఇండిగో సంస్థ తెలిపింది

**ఇండిగో మాన్‌సూన్ సేల్ వివరాలు..**

ఈ ప్రత్యేక మాన్‌సూన్ సేల్ జూలై 15 నుండి ప్రారంభమై.. జూలై 18 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ మాన్‌సూన్‌లో టికెట్లు కొనుగోలు చేసిన ప్రయాణికులు జూలై 22 నుంచి సెప్టెంబర్ 21 మధ్య ప్రయాణాలు సాగించవచ్చు. అయితే ఇండిగో సంస్థ టిక్కెట్లతో పాటు మరిన్ని ఆఫర్లను కూడా ప్రకటించింది. ఇందులో ప్రయాణికులు ఎక్స్ట్రా లెగ్‌రూమ్ సౌకర్యం కోసం 'ఇండిగో స్ట్రెచ్'ను రూ. 9,999 నుండి అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది.

**ఇండిగో ఇతర ఆఫర్లు కూడా చూడండి.**

అంతేకాకుండా డొమెస్టిక్, అంతర్జాతీయ ప్రయాణాలకు ప్రీ-పెయిడ్ ఎక్స్ట్రా లగేజీపై 50 శాతం వరకు తగ్గింపు ప్రకటించింది. దేశీయ విమానాల్లో ఎక్స్ట్రా లెగ్‌రూమ్ ఉన్న ఎక్స్‌ఎల్ సీట్లును రూ. 500 (అదనంగా) నుంచే అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనితో పాటు అదనంగా, ఎంపిక మార్గాల్లో 6% ఫ్రైమ్, 6% సీట్ సేవలకు 30 శాతం వరకు తగ్గింపును అందిస్తోంది. ఈ మాన్‌సూన్ సేల్ ఆఫర్లను ఇండిగో విమానయాన సంస్థ అధికారిక వెబ్‌సైట్, లేదా మొబైల్ యాప్, టిక్కెట్ కౌంటర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఈ సేల్‌తో ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో మెరుగైన ప్రయాణాన్ని ఇండిగో సంస్థ అందించనుంది.

## ఇక ఈ పొరపాట్లు చేస్తే ఫాస్టాగ్‌లు బ్లాక్‌లిస్ట్‌లోకి.. NHAI సంచలన నిర్ణయం




వాహన యజమానులు తమ ఫాస్ట్‌ట్యాగ్‌లను విండ్‌స్క్రీన్‌పై సరిగ్గా అతికించకపోవడం వల్ల టోల్ బూత్‌ల వద్ద రద్దీ, తప్పు ఛార్జ్‌బ్యాక్‌లు, టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేయడం మొదలైన వాటి ద్వారా ఇది మొత్తం టోలింగ్ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. దీంతో.. చాలా మంది వాహనాలు టోల్‌గేట్ వద్దకు రాగానే ఫాస్టాగ్ పని చేయవు. ఫాస్ట్ ట్యాగ్ మీ కారు విండ్ స్క్రీన్ కు అతికించారా? లేదా అనేది నిర్ధారించుకోవాలి. మీరు హైవే టోల్ బూత్ లకు వెళ్ళినప్పుడు స్కానింగ్ చేస్తున్నప్పుడు ఫాస్టాగ్ సరిగ్గా పని చేయకుంటే ఇబ్బందులు తలెత్తుతాయి. అలాంటి ఫాస్ట్‌ట్యాగ్‌లను బ్లాక్ లిస్ట్‌లో చేర్చనున్నారు అధికారులు. ప్రభుత్వం అలాంటి నియమాన్ని రూపొందించింది. ఇటీవల విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా వదులుగా ఉన్న ఫాస్ట్ ట్యాగ్ లను బ్లాక్ లిస్ట్ చేయాలని నిర్ణయించింది. సాధారణంగా వాహనదారులు తమ ఫాస్టాగ్ లను వాహన విండ్‌షీల్డ్‌లపై అతికించాల్సి ఉంటుంది. దీంతో టోల్‌ప్లాజాల వద్ద ఉన్న స్కానర్లు వాటిని స్కాన్ చేసేందుకు వీలుంటుంది. కానీ, కొందరు ఉద్దేశపూర్వకంగా ఫాస్టాగ్‌లను అతికించట్లేదని గుర్తించారు అధికారులు. టోల్ గేట్లు వచ్చినప్పుడు పర్సులో నుంచి తీసి చూపిస్తున్నారు. ఇలాంటి వాటినే 'లూజ్ ఫాస్టాగ్'గా పిలుస్తారు. ఇలాంటి యూజర్ల వల్ల టోల్ పాస్ నిర్వహణ సమస్యగా మారుతోందని, ప్లాజాల వద్ద రద్దీ పెరుగుతోందని ఎన్‌హెచ్‌ఏఐ తెలిపింది. అంతేగాక, కొందరు టోలింగ్ వ్యవస్థను దుర్వినియోగం చేసేందుకు యత్నిస్తున్నట్లు పేర్కొంది.

## రైలు ప్రయాణికులకు శుభవార్త.. జనరల్ బోగీలపై రైల్వే సంచలన నిర్ణయం.. ఇక కష్టాలకు చెక్



ఈ నియమం అన్ని కోచ్‌లకు ఖచ్చితంగా వర్తిస్తుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. టిక్కెట్ల సంఖ్య పరిమితంగా ఉంటుంది కాబట్టి, ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ ఏర్పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడమే కాకుండా.. రైళ్లలో సీట్ల విషయంలో రైల్వే మంత్రిత్వ శాఖ త్వరలో ఒక పెద్ద నిర్ణయం తీసుకోవచ్చు. ప్రతి అన్‌రిజర్వ్ కోచ్‌లో 150 టిక్కెట్లను మాత్రమే జారీ చేసే పథకంపై రైల్వేలు కృషి చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కూడా పరీక్షలు జరుగుతున్నాయి. త్వరలో ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చు.నివేదిక ప్రకారం.. ప్రతి కోచ్‌లో టిక్కెట్ల సంఖ్య పరిమితం చేయనుంది రైల్వే. అంటే 150 టిక్కెట్ల తర్వాత అదనపు టిక్కెట్లు అందుబాటులో ఉండవు. ఇది కాకుండా రైలులో రద్దీని తగ్గించడానికి వేచి ఉండటానికి కోచ్‌లలో మొత్తం సీట్లలో 60 శాతం, స్లీపర్ కోచ్‌లలో అందుబాటులో ఉన్న మొత్తం సీట్లలో 30 శాతం ఉంచాలని రైల్వేలు గతంలో నిర్ణయించాయి. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి, స్టేషన్‌లో రద్దీని తగ్గించడానికి కూడా ఈ వ్యవస్థను ప్రారంభిస్తున్నారు. ప్రస్తుతం ఇది పరీక్ష దశలోనే ఉంది. ఈ నిర్ణయం వెనుక ఫిబ్రవరి 2025లో నిర్వహించిన ఒక సర్వే కూడా ఉంది. దీనిలో ప్రయాణికులు స్టేషన్‌లో రద్, అసౌకర్యం గురించి ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, రైల్వేలు ఈ కొత్త నియమాన్ని రూపొందించాయి. స్టేషన్‌లో ఈ వ్యవస్థను అమలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. టికెట్ కౌంటర్ల వద్ద రద్దీని నియంత్రించడానికి అదనపు సిబ్బందిని నియమించడం జరుగుతుంది. అలాగే నోటీసు బోర్డులు, ప్రయాణికులకు అవగాహన కల్పించడానికి ప్రకటనలు ఉపయోగించబడతాయి. తద్వారా ఈ నియమాన్ని సరిగ్గా అమలు చేయవచ్చు.

**ప్రయాణికులకు సౌకర్యాలు:** ఈ నియమం అన్ని కోచ్‌లకు ఖచ్చితంగా వర్తిస్తుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. టిక్కెట్ల సంఖ్య పరిమితంగా ఉంటుంది కాబట్టి, ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఈ ఏర్పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను అందించడమే కాకుండా స్టేషన్‌లో గందరగోళాన్ని కూడా తగ్గిస్తుంది. ఇది ప్రయాణాన్ని మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మారుస్తుందని రైల్వేలు విశ్వసిస్తున్నాయి.

## 2 నెలల పాటు రీఛార్జ్ చేయాల్సిన అవసరం లేదు.. ఉత్తమ ప్లాన్స్!













బీఎస్ఎన్ఎల్ తక్కువ ధరల్లో రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకువస్తోంది. ప్రైవేట్ టెలికాం కంపెనీల రీఛార్జ్ ధరలు పెరిగిన తర్వాత లక్షలాది మంది వినియోగదారులు బీఎస్ఎన్ఎల్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఎలాంటి ధరలను పెంచకుండా 4జీ, 5జీ సేవలను అందుబాటులోకి తీసుకువస్తోంది..

ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ రీఛార్జ్ ప్లాన్‌లను ఖరీదైనవిగా మార్చినప్పటి నుండి ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం కంపెనీ మిలియన్ల మంది వినియోగదారులకు ఇష్టమైన టెలికాం కంపెనీగా మారింది. ప్రభుత్వ టెలికాం కంపెనీలు ఎల్లప్పుడూ తమ బడ్జెట్-స్నేహపూర్వక ప్లాన్‌లకు ప్రజాదరణ పొందాయి.

ఇప్పుడు తన కస్టమర్ల కోసం రెండు గొప్ప వార్షిక ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. ఇవి డేటా, అపరిమిత కాలింగ్, రోజువారీ సదుపాయాలతో చాలా తక్కువ ధరకు అందిస్తున్నాయి. ఈ ప్లాన్‌ల ధర రూ.1,515, రూ. 1,499. ఇందులో మీ సగటు నెలవారీ ఛార్జీ కేవలం రూ. 127.

రూ.1,515 ప్లాన్: ఈ ప్లాన్‌లో మీరు ఒక సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. అంటే పూర్తి 365 రోజులు. అలాగే ఈ ప్లాన్‌లో వినియోగదారులు రోజుకు 2% హై-స్పీడ్ డేటాను పొందుతారు. ఇది మాత్రమే కాకుండా, ఈ ప్లాన్ అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యం, రోజుకు 100 లను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో ఎలాంటి %ఙు% సబ్‌స్క్రిప్షన్ లేనప్పటికీ, వినియోగదారులు ఏడాది పొడవునా మొత్తం 720% డేటాను పొందుతారు.

ఈ రూ.1,515 ప్లాన్‌ను 12 నెలలుగా విభజిస్తే నెలవారీ ఖర్చు కేవలం రూ.126.25 అవుతుంది. అంటే దాదాపు రూ.127 చెల్లించడం ద్వారా మీరు ఒక సంవత్సరం పాటు రీఛార్జ్ ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చు. మీరు ప్రతి నెలా రీఛార్జ్ చేయడం కష్టంగా భావిస్తే, నిరంతర కాలింగ్, ఇంటర్నెట్ ప్రయోజనాలను కోరుకుంటే ఇది మీకు ఉత్తమ రీఛార్జ్ ప్లాన్ కావచ్చు. రూ.1,499 ప్లాన్: ఈ ప్లాన్‌లో మీరు 336 రోజులు చెల్లుబాటు పొందుతారు. అంటే ఒక సంవత్సరం కన్నా కొంచెం తక్కువ. అలాగే ఈ ప్లాన్ మొత్తం 24% డేటాను అందిస్తోంది. కానీ ఇది మొత్తం చెల్లుబాటు వరకు ఉంటుంది. అంటే, మీరు ప్రతిరోజూ కాకుండా మొత్తం మీద 24జీబీల డేటా మాత్రమే పొందుతారు. దీనితో పాటు ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్‌ను కూడా అందిస్తోంది. అలాగే రోజుకు 100 సౌకర్యాన్ని కూడా పొందుతార




## అనంత అంబానీ వద్ద ఎలాంటి లగ్జరీ కార్లు ఉన్నాయి..? ద ధర ఎంతో తెలిస్తే బిత్తరపోతారు



సంపన్న అంబానీ సంతానంలో అతి పిన్న వయస్కుడైన అనంత్ అంబానీ తన విలాసవంతమైన వాహనాల సేకరణ అంతా ఇంతా కాదు. భారతదేశపు అత్యంత సంపన్న వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీకి చిన్న కుమారుడు అనంత అంబానీ. ఇతని వద్ద లగ్జరీ కార్లు ఉన్నాయి. వాటి ధర తెలిస్తే ఎవరైనా బిత్తర పోవాల్సిందే.. ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ రాధిక మర్చంట్ వివాహం చాలా సంచలనం సృష్టించింది. అంబానీ కుటుంబ కుమారుడికి చాలా ఖరీదైన కార్ల సేకరణ ఉంది. అతని కార్ల సేకరణలో చాలా లగ్జరీ కార్లు ఉన్నాయి. ఈ కార్ల పేర్లు ఏమిటో తెలుసుకుందాం.

**రోల్స్ రాయిస్ కుల్లినన్:** అనంత్ అంబానీ వద్ద రోల్స్-రాయల్ కల్లినన్ బ్లాక్ బ్యాడ్జ్ ఉంది. దీని ధర రూ. 6.95 కోట్లు. ఈ లగ్జరీ కారును అవసరాలకు తగినట్లుగా మార్చుకోవచ్చు ఇది ఈ కారు ధరను మరింత పెంచుతుంది.

**మెర్సిడెస్-బెంజ్ ఎస్ క్లాస్:** మెర్సిడెస్-బెంజ్ ఎస్ క్లాస్ ఒక గొప్ప విలాసవంతమైన కారు. ఈ కారులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఈ కారు లోపలి భాగంలో అనేక అధునాతన లక్షణాలు ఉన్నాయి. ఈ కారు ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.77 కోట్ల నుండి ప్రారంభమై రూ. 1.86 కోట్ల వరకు ఉంటుంది.

**రేంజ్ రోవర్ వోగ్:** రేంజ్ రోవర్ వోగ్ 2996 6-సిలిండర్ ఇన్‌లైన్, 4-వాల్వ్, ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది 5,500 వద్ద 394 శక్తిని, 2,000 వద్ద 550 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు ధర రూ. 2.26 కోట్లు.

**మెర్సిడెస్-బెంజ్ 63 :** మెర్సిడెస్-బెంజ్ 6 దాని శక్తివంతమైన పనితీరుకు ప్రసిద్ధి చెందింది. ఈ మెర్సిడెస్-బెంజ్ కారు 3982 సిసి ఇంజిన్‌ను కలిగి ఉంది. ఈ కారులో ఐదుగురు కూర్చునే సామర్థ్యం ఉంది. ఈ కారు ధర రూ. 2.45 కోట్ల నుండి ప్రారంభమై రూ. 3.30 కోట్ల వరకు ఉంటుంది.

**బీఎండబ్ల్యూ ఐ8:** 8 అనేది ఆటోమోటివ్ ఆవిష్కరణలపై ఆధారపడిన కారు. ఈ కారు డిజైన్ చాలా అద్భుతంగా ఉంది. అలాగే, ఈ కారులో హైబ్రిడ్ టెక్నాలజీని ఉపయోగించారు. ఈ కారు ధర రూ. 2.14 కోట్లు.

**రోల్స్ రాయిస్ ఫాంటమ్ డ్రాప్‌హెడ్:** రోల్స్ రాయిస్ ఫాంటమ్ డ్రాప్‌హెడ్ కూపేలో 6749 సిసి ఇంజిన్ ఉంది. ఈ ఇంజిన్ 460 బిహెచ్‌పి పవర్, 720 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ కారు 15 కలర్ వేరియంట్లలో వస్తుంది. ఈ రోల్స్ రాయిస్ కారు ధర రూ. 6.83 కోట్లు.

## మీకు ఎస్‌బీఐ, కోటాక్ బ్యాంక్‌లో అకౌంట్ ఉందా? ఈ రోజుల్లో బ్యాంకింగ్ సేవలు బంద్!




యూపీఐ లైట్ అనేది చిన్న లావాదేవీలను (రూ. 500 కంటే తక్కువ) త్వరగా, సులభంగా ప్రాసెస్ చేయడానికి రూపొందించబడిన చెల్లింపు వ్యవస్థ. లైట్‌ను ఎలా యాక్టివేట్ చేయాలో తెలుసుకోండి. మీరు ని ఉపయోగిస్తారని అనుకుందాం, ముందుగా.. మీకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా కోటక్ మహీంద్రా బ్యాంక్‌లో ఖాతా ఉంటే ఈ వార్త మీకోసమే. నిర్వహణ కారణంగా రెండు బ్యాంకులు తమ డిజిటల్ బ్యాంకింగ్ సేవలను తాత్కాలికంగా మూసివేయనున్నాయి. దీని కారణంగా మీరు కొంతకాలం ఈ సేవలను ఉపయోగించలేరు.

ప్రభావిత సేవలలో (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్), ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన్ , రిటైల్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ , రియల్-టైమ్ (గ్రాస్ సెటిల్‌మెంట్), నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ వంటి డిజిటల్ సేవలు ఉన్నాయి. ఈ డిజిటల్ సేవలన్నీ జూలై 16, 2025న తెల్లవారుజామున 1:05 నుండి 2:10 గంటల మధ్య తాత్కాలికంగా అందుబాటులో ఉండవు.


అయితే ఈ కాలంలో వినియోగదారులు యూపీఐ లైట్‌ను ఉపయోగించాలని సూచించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన అధికారిక ఖాతా నుండి ఒక పోస్ట్‌ను షేర్ చేసింది. ఈ సేవలు మధ్యాహ్నం 2:10 గంటలకు తిరిగి ఉపయోగించడానికి అందుబాటులో ఉంటాయని పేర్కొంది.

లైట్ అనేది చిన్న లావాదేవీలను (రూ. 500 కంటే తక్కువ) త్వరగా, సులభంగా ప్రాసెస్ చేయడానికి రూపొందించబడిన చెల్లింపు వ్యవస్థ. లైట్‌ను ఎలా యాక్టివేట్ చేయాలో తెలుసుకోండి. మీరు ని ఉపయోగిస్తారని అనుకుందాం, ముందుగా మీరు యాప్‌ను తెరవాలి. యాప్‌ను తెరిచిన తర్వాత మీరు యాక్టివేట్ లైట్ ఎంపికను చూస్తారు. ఈ ఎంపికపై క్లిక్ చేసి అవసరమైన సమాచారాన్ని పూరించడం ద్వారా మీరు లైట్‌ను యాక్టివేట్ చేయవచ్చు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ సేవలు ఎప్పుడు మూసి ఉంటాయి?

ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, మీకు కోటక్ బ్యాంక్‌లో బ్యాంక్ ఖాతా ఉంటే జూలై 17, 18 తేదీలలో మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా ద్వారా లావాదేవీలు ఉదయం 12 నుండి ఉదయం 2 గంటల వరకు పనిచేయవు. జూలై 20, 21 తేదీలలో నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ఉదయం 12 నుండి ఉదయం 2 గంటల వరకు పనిచేయవు. అలాగే జూలై 20,21 తేదీలలో చెల్లింపు గేట్‌వే సేవ ఉదయం 12 నుండి ఉదయం 3 గంటల వరకు పనిచేయదు. మీకు ఏదైనా ముఖ్యమైన లావాదేవీ ఉంటే ముందుగానే చేయండి.

## వేలానికి ట్విట్టర్ పాత లోగో.. భారీ ధర పలికిన బ్లూ పిట్ట



ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విటర్ (ప్రస్తుతం ఎక్స్)కు చెందిన ఐకానిక్ లోగో బ్లూకలర్‌లో ఉండే బుల్లి పిట్ట గుర్తుందా..? ఒకప్పుడు ట్విట్టర్ పేరు వినగానే అందరికీ ముందుగా ఈ పిట్ట బొమ్మే గుర్తొచ్చేది. నీలిరంగులో ఉండే ఆ పిట్ట బొమ్మ ప్రపంచవ్యాప్తంగా నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు సదరు పాత ట్విట్టర్ లోగో బ్లూ బర్డ్‌ను వేలం వేశారు. ఈ వేలంలో ట్విట్టర్ పిట్ట భారీ ధర పలికింది. ఆర్ఆర్ ఆక్షన్ అనే సంస్థ నిర్వహించిన తాజా వేలంపాటలో పిట్ట లోగో 35 వేల డాలర్లకు అమ్ముడైంది. అంటే భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.30 లక్షలన్నమాట. వేలంలో దీనిని దక్కించుకున్న వ్యక్తి వివరాలను ఆక్షన్ సంస్థ వెల్లడించలేదు. అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని ట్విట్టర్ హెడ్‌క్వార్టర్ బిల్డింగ్ గోడపై ఇంతకాలం దర్శనమిచ్చిన బ్లూ బర్డ్ లోగో పన్నెండు అడుగుల పొడవు, తొమ్మిది అడుగుల వెడల్పు, 254 కిలోల బరువు ఉండేది. 2022 అక్టోబర్‌లో ట్విటర్‌ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అందుకోసం ఆయన ఒక్కో స్టాక్‌కు 54.20 డాలర్ల చొప్పున 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. ఈ మైక్రోబ్లాగింగ్ సైట్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత మస్క్ అనేక మార్పులు చేపట్టారు. సంస్థ పేరును ట్విటర్ నుంచి 'ఎక్స్'గా మార్చారు. అదేవిధంగా ట్విట్టర్ పిట్ట స్థానంలోకి '%శ%'ను చేర్చారు. దాదాపు 75 శాతం మంది ఉద్యోగులను తొలగించారు. కంటెంట్ విషయంలోనూ అనేక మార్పులు తీసుకొచ్చారు. ఇప్పుడు.. ఒకప్పటి ట్విట్టర్ విలువైన పాత జ్ఞాపకమైన ఐకానిక్ బ్లూబర్డ్ లోగోను అమ్మేశారు. 2006లో ఏర్పాటైన ట్విట్టర్ లోగోగా పక్షుల కిలకిలరావాలకు గుర్తుగా 'బర్డ్' లోగో ఏర్పాటు చేశారు. వెబ్ సైట్ క్రియేటివ్ బ్లాగ్ కథనం ప్రకారం లైట్ బ్లూ బర్డ్ సింబల్ కోసం అప్పట్లో 15 డాలర్లు చెల్లించి లోగో తయారు చేయించారు.

## 77 వేల పాయింట్ల పైకి సెన్సెక్స్

భారీగా లాభపడ్డ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదోరోజు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ సూచీలు కదంతొక్కడంతోపాటు విదేశీ మదుపరుల నిధులు కుమ్మరించడం సూచీలు ఒక్క శాతానికి పైగా ఎగబాకాయి. ఈ ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను రెండు సార్లు తగ్గించే అవకాశాలుండటంతో మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఫలితంగా కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ఇంట్రాడేలో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ మళ్లీ 77 వేల పాయింట్ల పైస్థాయిని అధిగమించింది. చివరకు వారాంతం మార్కెట్ ముగిసే సమయానికి సూచీ 557.45 పాయింట్లు లాభంతో 76,905.51 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 159.75 పాయింట్లు అందుకొని 23,350.40 వద్ద ముగిసింది. మొత్తంమీద ఈ వారం లాభాలవారంగా నిలిచింది. గత ఐదు సెషన్లలో సెన్సెక్స్ 3,076.60 పాయింట్లు, నిఫ్టీ 953.20 పాయింట్లు లాభపడ్డాయి.

**ఐదు రోజుల్లో 22 లక్షల కోట్లు**

స్టాక్ మార్కెట్లు భారీగా లాభపడుతుండటంతో మదుపరుల లక్షల కోట్ల సంపదను పోగేశారు. గడిచిన ఐదు రోజుల్లో రూ.22 లక్షల కోట్లకు పైగా వీరి సంపద పెరిగింది. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల విలువ రూ.22,12,191.12 కోట్లు పెరిగి రూ.4,13,30,624.05 కోట్లకు(4.79 ట్రిలియన్ డాలర్ల)కు చేరుకున్నది. గతంలో భారీ స్థాయిలో నిధులను వెనక్కితీసుకున్న ఎఫ్ఐలు ప్రస్తుతం భారీగా కుమ్మరిస్తుండటం సూచీలు పుంజుకోవడానికి ప్రధాన కారణమని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

## అంతా బాగుంది కానీ అదొక్కటే సమస్య భారత్‌తో సత్సంబంధాలపై ట్రంప్

అధిక టారిఫ్‌లొక్కటే సమస్య

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



'భారత్‌తో అమెరికాకు మంచి సంబంధాలే ఉన్నాయి. కానీ ఆ దేశంతో నాకున్న ఒక్కటే సమస్య. అధి ప్రపంచంలో అత్యధికంగా టారిఫ్‌లు విధిస్తున్న దేశాల్లో ఒకటి అవడమే' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. వచ్చే నెల ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలుంటాయని ట్రంప్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా వస్తూత్పత్తులపై ఎంత సుంకాలు వేస్తున్నారో.. అంతే సుంకాలు ఆయా దేశాల వస్తూత్పత్తులపై వేస్తామంటున్నారు ట్రంప్. ఈ నేపథ్యంలో స్థానిక బ్రిట్‌బర్ట్ న్యూస్‌కు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో భారత్‌తో అమెరికాకున్న సంబంధాలపై ట్రంప్ మాట్లాడారు. ఈ క్రమంలోనే గత నెల ప్రధాని నరేంద్ర మోదీతో వైట్‌హౌజ్‌లో జరిగిన సమావేశం గురించి అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. ఇక ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడర్ (ఐఎంఈసీ)పై మాట్లాడుతూ.. 'అదో అద్భుతమైన దేశాల కూటమి. వాణిజ్యంలో మనకు హాని కలిగిస్తున్న దేశాలకు ధీటైన జవాబివ్వాలని అవి కలిసి పనిచేస్తున్నాయి. మాకూ వాణిజ్యంలో శక్తివంతమైన భాగస్వామ్య దేశాలున్నాయి' అన్నారు. కానీ ఇకపై అమెరికాకు ఏ భాగస్వాములూ చెడు చేయనివ్వమన్నారు. ఇందులోభాగంగానే భారత్, ఐరోపా దేశాలు అమెరికా నుంచి తమ దేశాల్లోకి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తులపై అధికంగా టారిఫ్‌లు వేస్తున్నాయని దుయ్యబట్టారు. గతంలోనూ 'ఇండియా టారిఫ్ కింగ్' అని ట్రంప్ మండిపడ్డ విషయం తెలిసిందే. ప్రధాని మోదీతో కూడా అధిక టారిఫ్‌లపై నేరుగానే ట్రంప్ అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి విదితమే.

## డయాబెటిస్, ఊబకాయానికి ఔషధం

మౌంజారో పేరిట మార్కెట్‌లోకి తెచ్చిన ఎలీ లిల్లీ

2.5 ఎంజీ వయల్ ధర రూ.3,500




అమెరికాకు చెందిన ఔషధ రంగ దిగ్గజం ఎలీ లిల్లీ.. భారతీయ మార్కెట్‌లోకి డయాబెటిస్, బరువు తగ్గే ఔషధాన్ని తీసుకొచ్చింది. దేశీయ డ్రగ్ రెగ్యులేటర్ నుంచి అనుమతులు లభించడంతో 'మౌంజారో' పేరిట ఈ డయాబెటిస్, వెయిట్-లాస్ డ్రగ్‌ను పరిచయం చేసింది. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం 5 ఎంజీ వయల్ ధర రూ.4,375గా, 2.5 ఎంజీ వయల్ ధర రూ.3,500గా ఉంటుంది. కాగా, లిల్లీ తయారు చేస్తున్న ఈ ఔషధానికి ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తునే డిమాండ్ ఉన్నది. ఇక మౌంజారో రసాయనిక నామం టిర్జెపటైడ్. అమెరికా, బ్రిటన్, ఐరోపా దేశాల్లో ఇప్పటికే దీన్ని అమ్ముతున్నారు. బ్రిటన్, ఐరోపా దేశాల్లో మౌంజారో పేరుతోనే విక్రయిస్తుండగా, అమెరికాలో మాత్రం జెప్‌బౌండ్ పేరిట మార్కెటింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్‌కూ దీన్ని తేవాలని లిల్లీ ఎప్పట్నుంచో ప్రయత్నిస్తున్నది. ఇప్పుడు మార్గం సుగమమైంది. కాగా, భారత్‌లో 10 కోట్లకుపైగా జనాభా టైప్ 2 డయాబెటిస్, ఊబకాయం సమస్యలతో బాధపడుతున్నారు. వీరందరికీ మౌంజారో గొప్ప ఊరట కాగలదన్న ఆశాభావాన్ని లిల్లీ ఇండియా అధ్యక్షుడు, జనరల్ మేనేజర్ విన్‌స్లో టక్కర్ వ్యక్తం చేశారు. మరోవైపు 2030 నాటికి ఈ ఔషధం అమ్మకాలు 150 బిలియన్ డాలర్లకు చేరవచ్చన్న అంచనాలు మార్కెట్ విశ్లేషకుల నుంచి వినిపిస్తుండటం గమనార్హం.

# పోస్టాఫీసు పథకాలతో రాబడి

# గ్యారెంటీ ఆ పథకంలో ఏకంగా 8.2 శాతం వడ్డీ




భారతదేశంలో చాలా ఏళ్లుగా పోస్టాఫీసు పథకాలు ప్రజాదరణ పొందుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలను పొదుపు మార్గం వైపు తీసుకెళ్లడానికి ఈ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. నెలవారీ చందాలతో నడిచే ఈ పథకాలు గరిష్ఠ రాబడిని అందిస్తున్నాయి. పౌరుల వయస్సు ఆధారంగా అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో పోస్టాఫీసు పథకాల్లో ఏయే పథకంలో ఎంత వడ్డీ వస్తుందో? తెలుసుకుందాం. పోస్టాఫీస్ సాధారణ, సీనియర్ సిటిజన్లందరికీ అనేక పొదుపు పథకాలను అందిస్తుంది. సురక్షితమైన పెట్టుబడి ఎంపికలతో పాటు హామీ ఇచ్చే రాబడి కోసం చూస్తున్న పెట్టుబడిదారులు పోస్టాఫీస్ పథకాలను ఎంచుకోవచ్చు. కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ), సుకన్య సమృద్ధి ఖాతా (ఎస్ఎస్ఏ), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) వంటి పథకాలు ప్రత్యేక రాబడిని అందిస్తున్నాయి. ఈ పథకాలకు వేర్వేరు పెట్టుబడి ప్రమాణాలు ఉన్నాయి. కనీస పెట్టుబడి అవసరం, వయస్సు, వ్యవధి వంటి పథకానికి అనుగుణంగా మారుతూ ఉంటాయి.

**మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్**

పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ అనేది మీరు ఒకేసారి పెట్టుబడి పెట్టాల్సిన పొదుపు పథకం. ఈ పథకంలో సంవత్సరానికి 7.40 శాతం వడ్డీ రేటును పొందవచ్చు. మీరు కేవలం రూ. 100తో మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఖాతాను తెరవచ్చు. ఒక ఖాతాలో గరిష్ఠంగా రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

**కిసాన్ వికాస్ పత్ర**

కిసాన్ వికాస్ పత్ర సంవత్సరానికి 7.5 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 1,000గా ఉంది. అలాగే ఈ స్కీమ్‌కు గరిష్ట పరిమితి లేదు.

**సుకన్య సమృద్ధి యోజన**

సుకన్య సమృద్ధి యోజన అనేది బాలికల ప్రత్యేక పథకం. ఈ పథకం కింద, ఒక బాలిక తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు సంవత్సరానికి గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ఈ పథకంలో 8.2 శాతం వడ్డీ రేటును పొందవచ్చు.

**సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్**

సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ పథకంలో కూడా 8.2 శాతం వడ్డీ రేటును అందిస్తున్నారు. ఈ ఖాతాలో కూడా ఒకే డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈ ఖాతాలో డిపాజిట్ చేయడానికి గరిష్ట పరిమితి రూ. 30 లక్షలు.

**నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్**

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సీ) వార్షికంగా చక్రవడ్డీతో కలిపి 7.7 శాతం వడ్డీని అందిస్తుంది. అయితే ఈ స్కీమ్‌లో కనీసం రూ. 1,000 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అయితే పెట్టుబడిపై గరిష్ట పరిమితి లేదు.

**రికరింగ్ డిపాజిట్**

పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ కింద మీరు సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని పొందవచ్చు. కనీసం రూ. 100 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఈ స్కీమ్‌లో గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు.

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)**

ఈ పథకంలో ఓ ఆర్థిక సంవత్సరంలో కనీస డిపాజిట్ రూ. 500 నుంచి రూ. 1.5 లక్షల వరకు చేయాల్సి ఉంటుంది. ఈ పథకంలో సంవత్సరానికి 7.1 శాతం వడ్డీ రేటును పొందవచ్చు. అలాగే పీపీఎఫ్‌పై సంపాదించే వడ్డీకి పన్ను ఉండదు. అయితే ఈ స్కీమ్ లాక్-ఇన్ వ్యవధి 15 సంవత్సరాలుగా ఉంది.

**పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ ఖాతా**

పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతా వ్యక్తిగత/ఉమ్మడి ఖాతాలపై సంవత్సరానికి 4 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఈ ఖాతాను ప్రారంభించడానికి అవసరమైన కనీస మొత్తం రూ. 500గా ఉంటుంది.

# ఎస్ఐపీ చిన్నది లాభాలు పెద్దవి

# వారిని ఆకర్షించేందుకు కోటక్ భారీ ప్లాన్




భారతదేశంలో యువ పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ వంటి పథకాల్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. గతంలో దీర్ఘకాలికంగా ఆదాయాన్ని స్థిర ఆదాయ పథకాలుగా ఉండే చిన్న మొత్తాల పొదుపుల్లో పెట్టుబడికి ప్రజలు ఆసక్తి చూపే వారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెరగడంతో తక్కువ రిస్క్ ఉండే మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడికి ముందుకు వస్తున్నారు. ఇలాంటి వారి కోసం ప్రముఖ కంపెనీ కోటక్ మ్యూచువల్ ఫండ్ చోటా సిప్ పేరుతో ఓ కొత్త ఎస్ఐపీని ప్రారంభించింది. కోటక్ మ్యూచువల్ ఫండ్ ఇటీవల "చోటీ సిప్" సౌకర్యాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. కోటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్‌కు సంబంధించిన అన్ని అర్హత కలిగిన పథకాలకు చోటీ సిప్ అందుబాటులో ఉంటుంది. సెబీ, ఏఎంఎఫ్ఐ ఇటీవల చోటీ సిప్ (స్మాల్ టికెట్ సిప్) ను ప్రవేశపెట్టాయి. సంపద సృష్టి ప్రయాణంలోకి ఎక్కువ మంది భారతీయులను తీసుకురావడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశమని నిపుణులు చెబుతున్నారు. భారతదేశ జనాభాలో దాదాపు 5.4 కోట్ల మంది ప్రత్యేక పెట్టుబడిదారులు మాత్రమే మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కొత్త పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు వారికి మ్యూచువల్ ఫండ్స్‌లో ఆసక్తి కలిగించడానికి ఎస్ఐపీలు ఒక అద్భుతమైన మార్గమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కోటక్ ప్రవేశపెట్టిన చోటా ఎస్ఐపీతో కేవలం రూ. 250తో వారి సంపద సృష్టి ప్రయాణాన్ని ప్రారంభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. కోటక్ మ్యూచువల్ ఫండ్స్ చోటీ ఎస్ఐపీ అధిక రాబడినిచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా చిన్న సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా ఎక్కువ మంది ప్రజలను మ్యూచువల్ ఫండ్స్ వైపు ఆసక్తి చూపించే ఈ మార్కెట్‌పై అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. అయితే కోటక్ చోటీ ఎసిప్‌లో పెట్టుబడి పెట్టాలంటే పెట్టుబడిదారుడు గతంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టి ఉండకూడదు. అలాగే పెట్టుబడిదారుడు గ్రోత్ ఆప్షన్‌లో పెట్టుబడి పెట్టడంతో పాటు కనీసం 60 వాయిదాలు చెల్లించడానికి సిద్ధంగా ఉండాలి. వాయిదా చెల్లింపు ఎన్ఏసీహెచ్ లేదా యూపీఐ ఆటో-పే ద్వారా మాత్రమే చేయాలి. ఈ ప్లాన్ తమకు అనుకూలంగా ఉందో? లేదో? అనే సందేహం ఉంటే పెట్టుబడిదారులు తమ ఆర్థిక నిపుణులు, పన్ను సలహాదారులను సంప్రదించడం ఉత్తమం. కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ. కోటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్‌కు అసెట్ మేనేజర్. కేఎంఏఎంసీ డిసెంబర్ 1998లో తన కార్యకలాపాలను ప్రారంభించింది. అలాగే డిసెంబర్ 31, 2024 నాటికి, వివిధ పథకాలలో 70.43 లక్షలకు పైగా ప్రత్యేకమైన ఫోలియోలను కలిగి ఉంది. కేఎంఎఫ్ వివిధ రకాల రిస్క్ %-% రిటర్న్ ప్రొఫైల్‌లతో పెట్టుబడిదారులకు సేవలు అందించే పథకాలను అందిస్తుంది. అలాగే ప్రభుత్వ సెక్యూరిటీలలో మాత్రమే పెట్టుబడి పెట్టే ప్రత్యేక గిల్ట్ పథకాన్ని ప్రారంభించిన దేశంలో మొట్టమొదటి ఫండ్ హౌస్‌గా నిలిచింది. ఈ కంపెనీ 96 నగరాల్లో 104 శాఖలతో విస్తరించి ఉంది.

## వ్యాపారంలో ఆ నియమం పాటిస్తే లాభాల పంట ఆ లక్షణాలు ఉంటే సక్సెస్ సాధ్యం



ఇటీవల కాలంలో యువత లోచనా విధానం మారుతుంది. గతంలో కష్టపడి చదివి మంచి ఉద్యోగంతో స్థిరపడాలని కోరుకునే వారు. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా ఒకరి కింద పని చేయడం కంటే మంచి వ్యాపారం పెట్టుకుని సక్సెస్ అవుదామనుకునే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో వ్యాపారంలో ఓ నియమాన్ని పాటిస్తే సక్సెస్ అవుతారని నిపుణులు చెబుతున్నారు. 85 శాతం నియమంగా చెప్పుకునే ఆ టిప్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇటీవల కాలంలో వ్యాపారంలో యువ వ్యాపారవేత్తలు అధికమయ్యారు. వ్యాపారంలో విజయం సాధించాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అయితే కష్టపడి అనే సూత్రం వ్యాపారంలో కొంత మంది నిపుణులు చెబుతున్నారు. వ్యాపారం కోసం ప్రతిరోజూ 100% ప్రయత్నం చేయడం వల్ల దీర్ఘకాలిక విజయం కంటే రాబడికి బదులుగా ప్రమాదం ఉందని వాదిస్తున్నారు. ఇటీవల ఓ ప్రముఖ వ్యాపారవేత్త 85 శాతం నియమంగా పిలిచే కొత్త నియమాన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. వ్యాపారస్తులు అధిక శ్రమను నివారించి, ఉత్పాదకత, స్థిరమైన ప్రయత్నంపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. సంవత్సరాలుగా నిరంతరం పని చేస్తున్నప్పుడు 100 శాతం ఫలితం కోసం ప్రయత్నించడం వాస్తవానికి ఎదురుదెబ్బ తగలవచ్చని గ్రహించానని, బదులుగా ప్రత్యేక దృష్టితో పాటు ఉత్పాదకత ప్రాధాన్యతను నేర్చుకునేలా 85 శాతం నియమం పాటించాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా ఈ నియమం పాటించే సమయంలో అలిక్క గురించి ఆలోచిస్తే ఖరీదై ఉండటం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అక్కడ్లు కఠినంగా శిక్షణ పొందుతారు. కానీ ఎప్పుడు విశ్రాంతి తీసుకోవాలో? తెలుసుకుని విశ్రాంతి తీసుకోవడంతో సంపూర్ణ ఉత్తమ ప్రదర్శన ఇస్తారని చెబుతున్నారు. వ్యాపారాన్ని నడపడం కూడా ఓ గేమ్ లాంటిదని, కానీ ముందుగా విజయాన్ని చేరుకునే కంటే స్థిరత్వంతో విజయాన్ని చేరుకుంటే ఎక్కువ లాభాలను పొందవచ్చని చెబుతున్నారు. స్ట్రైక్‌ను నిర్మించడం ఒక సుదీర్ఘ ప్రయాణమని, ఇది త్వరిత స్ప్రింట్ కాదని చెబుతున్నారు. ప్రతిరోజూ పూర్తి శక్తితో పనిచేయడానికి ప్రయత్నించడం స్థిరమైనది కాదని, ప్రతిరోజూ 80 నుంచి 85 శాతం కృషిని లక్ష్యంగా చేసుకోవడం ద్వారా మనం నిజంగా ముఖ్యమైన విషయాలపై దృష్టి పెట్టవచ్చని వివరిస్తున్నారు. 8 5శాతం నియమం అనేక మంది వ్యాపారస్తులకు నచ్చింది. ఈ మేరకు ఆమె పోస్ట్‌కు రిప్లయ్ ఇస్తున్నారు. అయితే ఈ నియమం ఎక్కువ గంటలు, నిరంతర కృషిని కీర్తించే ప్రబలంగా ఉన్న 'హస్టిల్ సంస్కృతి'ని సవాలు చేస్తుంది. అయితే కంపెనీలు ఈ విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా సమతుల్యత, ఉత్పాదకత దృష్టి, ఉద్యోగులకు సకాలంలో విశ్రాంతి దొరుకుతాయని నిపుణులు వివరిస్తున్నారు.

## అద్దె ఇల్లు సొంత ఇల్లు ఈ రెండింటిలో ఏది బెస్ట్ నిపుణుల సూచనలు ఏంటంటే




భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలకు సొంత ఇల్లు కొనుగోలు చేయడం అనేది ఓ ఎమోషన్. ఐయిత అంతా కష్టపడి సొంత ఇంట్లో సేద తీరాలని ప్రతి ఉద్యోగి అనుకుంటారు. అందువల్ల రూపాయిరూపాయి కూడబెట్టి మరీ సొంత ఇల్లు కొనుగోలు చేస్తారు. అయితే కొంత మంది మాత్రం లోన్ తీసుకుని నెలనెలా కట్టే అద్దెను ఈఎంఐ రూపంలో కట్టవచ్చనే ఉద్దేశంతో ఇల్లు కొనుగోలు చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఏళ్లుగా ఇల్లు కొనుగోలు చేయడం ఉత్తమమా? అద్దెకు తీసుకోవడం ఉత్తమమా? అనే అనుమానం అందరికీ ఉంటుంది. 2025లో ఇల్లు అద్దెకు తీసుకోవడం, కొనడం మధ్య చర్చ మరింత తీవ్రంగా సాగుతుంది. పెరుగుతున్న ఆస్తి ధరలు, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక పరిస్థితుల ప్రభావంతో ఈ చర్చ తీవ్రమైంది. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా చాలా మంది నిర్ణయం తీసుకోవడానికి జంకుతున్నారు. ఉన్న సొమ్మంతా కలిపి ఇల్లు కొనుగోలు చేస్తే కొన్నేళ్లకు ఇంటి విలువ కంటే ఆ సొమ్ము డిపాజిట్ చేస్తే వచ్చే రాబడే ఎక్కువగా ఉంటుందని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. అయితే ఇంటి విలువ పెరుగుదల అనేది మనం కొనుగోలు చేసిన ప్రాంతాన్ని బట్టి ఉంటుందని మరికొంత మంది నిపుణులు చెబుతున్నారు. ఎవరికైనా సొంత ప్రాంతంలో ఇంటిని కొనుగోలు చేయాలని ఉంటుంది. అలా దీర్ఘకాలిక ఆలోచనలు ఉన్న వారు ఇల్లు కొనుగోలు చేసే నిర్వహణ, పన్ను ఖర్చులు ఉన్నప్పటికీ ఆస్తిని కొనుగోలు చేయడం అర్థవంతంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అద్దె బదులు ఈఎంఐ చెల్లించవచ్చని కొనుగోలు ఉత్తమ నిర్ణయం కాదని చెబుతున్నారు. ముఖ్యంగా ఇంటి కొనుగోలుకు అయ్యే డౌన్ పేమెంట్ ఖర్చును కూడా పరిగణనలోకి తీసుకోవాలి. అదే సొమ్మును మ్యూచువల్ ఫండ్స్, ప్రభుత్వ సెక్యూరిటీల వంటి ప్రత్యామ్నాయాల ద్వారా 7 శాతం నుంచి 9 శాతం వరకు వడ్డీని సంపాదించవచ్చు. కానీ భారీ ముందస్తు పెట్టుబడి, కొనసాగుతున్న నిర్వహణ ఖర్చులతో పాటు దీర్ఘకాలిక తనఖా నిబద్ధత అవసరం. ఈఎంఐలు అద్దె కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ అవి కాలక్రమేణా ఈక్విటీని నిర్మిస్తాయి. ఆర్థిక భద్రతతో పాటు దీర్ఘకాలిక గృహ ప్రణాళికలు ఉన్నవారికి ఇల్లు కొనుగోలు చేయడమే ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. అయితే మెట్రో నగరాల్లో కొనుగోలు చేయాలనుకునే వారు కాస్త జాగ్రత్తగా ఆలోచించి పెట్టుబడి పెట్టాలని పేర్కొంటున్నారు. అద్దె ధరలు ఏటా పెరుగుతున్నప్పటికీ అద్దెకు తీసుకోవడం వల్ల హెచ్చుతగ్గుల రియల్ ఎస్టేట్ విలువలు, మార్కెట్ తిరోగమనాల ప్రమాదాలు నివారిస్తుంది. ఇంటి కొనుగోలు నిర్ణయం అనేది వ్యక్తిగత ఆర్థిక లక్ష్యాలు, స్థిరత్వం, మార్కెట్ డైనమిక్స్‌పై ఆధారపడి తీసుకోవాల్సి ఉంటుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethetelugudaily@gmail.com